[illegible] బడినదని భుజించుచుండు పల్కుచున్నగాని నా ప్రాణమెంతశ్రేష్ఠమైనదియున్న [illegible] తిరుగి నేనతని తో ప్రశ్నసముగాచెప్పుచున్నాను.

సర్వసంశయంబులను ఛేదించెట్టి యో మహానుభావా! ప్రాణమెం తయును గాసెమిరో [illegible] యథార్థంబుగాఁ జెప్పుమని యడుగఁగా నతఁడిట్లనియె. ఓ మునీశ్వర! ప్రాణసమాధానమును జెప్పెద వినుము.

ఓ భగవంత! [illegible] యీ దేహము [illegible] గేహముగలదో దానిమధ్యనున్న హృ త్పద్మమందు ప్రసిద్ధమైనట్టియు [illegible] ప్రాణాపానంబులనే రెండువాయువులున్నవిగదా! వానిగతి నెల్లప్పుడు నేననుసరించి యున్నాను.

ఆప్రాణాపానవాయువులు క్రమంబుగా నిత్యము ఉష్ణమైనట్టియు శీతలమైనట్టియు స్వరూ పంబులుగలవియు నిత్యము నాకాశమందు సంచరించుచున్నవియు కళేబరమనెడి మహాయంత్రమును నడిపిం చుచున్నవియు [illegible] సూర్యచంద్రులయినవియు నగ్నిసోమస్వరూ పంబులయినవియు నూర్ధ్వాధోగమనంబులు గల్గినవియు జాగ్రత్స్వప్నసుషుప్తులయందెల్లప్పుడు [illegible] సుండెడివియు [illegible] నటిట్టిప్రాణాపానవాయువులగతిన [illegible] నుస్న [illegible] వాసనలుండవు.

[illegible] సమస్త భాగంబులు [illegible] తంతువు [illegible] లేశంబుకన్నను ఆప్రాణాపానవాయువులగతి [illegible] గానున్నదిగావున [illegible] మైనది. అందు ప్రాణవాయువెల్లప్పుడును చలనశక్తిగల్గి యూర్ధ్వగమనముగలదగుచు శరీ రముయొక్క బాహ్యాభ్యంతరముల [illegible] పర్యంతమున్ను ప్రసరించుచున్నది. అపానవాయువు నిట్లుగానె ప్రసరించుచున్నదిగాని అధోగమన [illegible] గలది [illegible] ప్రాణాయామము.

ప్రాణాయామక్రమము.

[illegible] ప్రాణాయామమునకెక్కిన [illegible] ప్రాజ్ఞునికి జాగ్రతయందున్నను నిద్రించుచు న్ననునిరంతరమున్ను ప్రవర్తించుచున్న [illegible] ప్రాణాయామక్రమము [illegible] చెప్పెద వినుము. శరీరమునకు [illegible] ద్వాదశాంగుళపరిమితంబగు బాహ్యప్రదేశ [illegible] నాక్రమించిన ప్రాణవృత్తియొక్క [illegible] మయిన యే పరస్పరసంశ్లేషము [illegible] అది బాహ్యకుంభకమనబడుచున్నది.

[illegible] శరీరాపేక్ష [illegible] మైనట్టియు ద్వాదశాంగుళపరిమితమైన ప్రదేశముయొక్క ప్రా [illegible] బాహ్యపూరకమని [illegible]. అపానవాయువు బాహ్యప్రదేశమునుండి శరీరములోప

చికి ప్రవేశించినదగుచుండఁగా నప్రయత్నసిద్ధమయిన శరీరపూరణంబేదిగలదో అదిన్ని పూరకమనఁబడుచున్నది.

అనఁగా శరీరములోపల పూరించుటవలన నంతఃపూరకమని తాత్పర్యము. అపానవాయువు హృదయమందు స్తమించఁగా ప్రాణవాయువింకనుద్గమము నుదయించకుండనున్నదో అంతవరకునున్న వాయువుయొక్క నిశ్చలమయినగతి యేదిగలదో అది కుంభకావస్థ యనఁబడుచున్నది. అనఁగా నేకుంభకావస్థ యోగులచేననుభవింపఁబడుచున్నదో ఆయాకుంభకావస్థ శరీరములోపల వాయువు కుంభింపఁబడుటవలన నంతఃకుంభకమనఁబడుచున్నదని తాత్పర్యము. ప్రాణంబులు నిర్గమించిన ప్రయత్నంబులుగలవైయుండఁగా స్వభావంబుచే హృదయాకాశంబువలన నా ప్రాణంబులయొక్క బాహ్యోన్ముఖత్వమేదిగలదో యాబహిర్ముఖత్వమునే శరీరాభ్యంతరమందు రేచనమువలన నంతస్థమైన రేచకముగాఁ జెప్పుదురు.

బాహ్యోన్ముఖంబైన ప్రాణవాయువుయొక్క నాశికాగ్రపర్యంతంబైన యేగతిగలదో అది యోగవేత్తలాద్యబాహ్యపూరకంబని చెప్పుదురు. ఆనాసికాగ్రమునుండి బయలుదేరి ద్వాదశాంగుళాంతంబువఱకు నేవాయుగతిగలదో ఆగతివిశేషంబును రెండవబాహ్యపూరకంబని చెప్పుదురు. ప్రాణవాయువు బాహ్యప్రదేశంబునను స్తంగతమగుచుండఁగా నంతవఱకు నంతఃప్రదేశంబునకాకర్షించే స్వభావంబుగల యపానవాయువుదయించకుండనుండునో అంతవఱకు పూర్ణకుంభకముతో సమానమయినయవస్థావిశేషంబును పనివాయువు కుంభింపఁబడినందున బహిఃకుంభకమని చెప్పుదురు. అపానవాయువుయొక్క ఉదయరూపంబైన యేయాంతర్ముఖత్వంబుగలదో అది బహిఃకుంభితమైన వాయువు నంతర్ముఖంబుగా రేచించుటవలన బాహ్యరేచకమని తెలియఁదగినది. ఇట్టిబాహ్యాభ్యంతరములయిన కుంభకాదులకు ప్రాణాపానస్వభావంబులను నిరంతరము తెలిసికొన్నచో తిరుగజన్మంబు నొందరు.

ఈవిధంబుగా నాచే నిరంతరమును నహోరాత్రంబులు స్మరింపఁబడుచున్నట్టియు స్వాభావికంబులునయినట్టియు ముక్తిప్రదంబులయినట్టి యీ బాహ్యంబులగు పూరక కుంభక రేచకంబులు మూఁడును ఆంతరంబులగు పూరకాదులుమూఁడును వీనికతిరిక్తంబులగు బాహ్యపూరకంబులు రెండును ఇటుల నెనిమిది విధంబులుగానున్నవి. ఇందు ప్రాణాపానంబుల స్థూలగతి నాశ్రయించి రెండు భేదంబులును సూక్ష్మగతినాశ్రయించి యాఱు భేదంబులు నిట్లునిరూపింపఁబడినవి. వీనినాశ్రయించినవరుండు పునర్జన్మంబునొందఁడు. నిలుచున్నను నడుచుచున్నను మేలుకొన్నను నిద్రించుచున్నను నిత్యము నీవ్యాపారమందు స్థిరముగానుండి బాహ్యంబును విడిచిన మనంబు ప్రత్యాహరణంబులతో నద్వితీయపరమపదంబు నొందుచున్నది.

దీనినభ్యసించుచున్న పురుషుని మనంబు శుష్కచర్మపుతిత్తియందు ప్రాహ్యంబుండునట్లు బాహ్యవిషయ వృత్తులయందు రతినిబొందదు. ఎవరీదృష్టినవలంబించి స్థిరబుద్ధిగల వారలై యున్నారో వారలకే పొందఁదగినదంతయును బొందఁబడుచున్నది. వారలే ముక్తిశిఖరమునెక్కియున్నారు. ఓప్రా

హృత్పద్మ హృదయమందున్న పద్మయంత్రమువలన ప్రాణవాయువు పుట్టుచున్నది. ఆప్రాణము పైకెగసి పండ్రెండంగుళములయంతమందు తిరిగి తటాలున లయమునొందుచున్నది.

అపానవాయువుపైని ద్వాదశాంగుళాంతమందుదయించి తనువునకు [illegible] మధ్యంబున శరీరమందే లయమునొందుచున్నది. అపానవాయువు చంద్రస్వరూపముగుటవలన దేహముపైని పండ్రెండంగుళముల పరిమితమైన స్థలమందు స్థితినివదలి దేహమంతయు శీఘ్రముగా ప్రవేశించి శక్తిపోషణమును ప్రతినిమిషమున్ను చేయుచున్నది. ప్రాణవాయువు సూర్యస్వరూపంబైనందున శరీరంబును పక్వముచేయుచున్నది అనియిట్లు ప్రాణాపానంబులగతి ననుసంధానముసేయవలసినదని సూచించింది. ఈసూత్రంబుగా నాత్మానుసంధానము చేయుకొరకు ప్రతిపాదింపబడలేదు భూసుందుండవు మత్రివసిష్ఠునిచో.

ఆత్మానుసంధానప్రకారము.

ఓ మహేశ్వర! అపానవాయురూపమైన చంద్రునియొక్క శక్తిగాంభీర్యమైన కళయనఁగా నాసాగ్రప్రదేశము ప్రాణవాయువనే సూర్యునిచేతను ప్రాణవాయువనే సూర్యునియొక్క కళయు నపానవాయువనే చంద్రునిచేతను ఏయాత్మతత్త్వమందు ఏయాత్మతత్త్వప్రయుక్తములే గ్రసింపబడుచున్నవో ఆయాత్మతత్త్వము ననుసంధానముచేసిన నరుండు తిరుగదుఃఖమునొందడు. అనఁగా ప్రాణాపానంబుల పరస్పరావరోధంబే యాత్మయొక్క తత్త్వప్రయత్నవశంబున నగుచున్నదో ఆ యాత్మతత్త్వము ననుసంధానము చేసినవాఁడు ముక్తుఁడగుచున్నాఁడని తాత్పర్యము.

ఇట్లపానవాయువు ప్రాణవాయుభక్షణమందును ప్రాణవాయువపానవాయుభక్షణమునందు నున్ముఖంబులగుచుండఁగానే తత్త్వము ప్రాణాపానములమధ్యను సాక్షిగానున్నదో ఆ యాత్మతత్త్వంబును బొందినవాఁడు తిరుగజన్మించడు. చిద్రూపమైన యే యాత్మ ద్వాదశాంగుళాంతమందు ప్రాణక్షయంబగుచుండఁగా తాను క్షయమునొందక సాక్షిగా తత్సమీపమునన్నదో అట్లపానవాయువుయొక్క యుదయమందున్న తానుదయించక సాక్షిగా తత్సమీపమునందున్నదో అపానప్రాణములయొక్క మధ్యను సాక్షిగానున్న చిదాత్మను ఉపాసనచేయుచున్నాను.

అపానవాయువెచ్చటన స్తమించుచున్నదో ప్రాణవాయువునరనిముస ముదయించకుండ నున్నదో అట్టి పవిత్రమైనట్టియు అవిద్యాసంబంధరహితమైన యాత్మనుమదినెల్లప్పుడు తలంతును. ఏ చిత్తత్త్వమువలన ప్రాణంబస్తమించునో అపానముదయించకుండనుండునో నాసాగ్రమందు ద్వాదశాంగుళాంతరూపమైన యే యాకాశముగలదో అచ్చట ప్రాణాపానములను ప్రవర్తింపఁజేయునది యగుటచే గమనాగమనములను చేయునట్టి చిత్తత్త్వంబు నుపాసనను చేయుచున్నాను.

ఏపదము పరమాత్మరూపమగుటచే సకలకళలయొక్క కళంకముతో రహితమైనట్టియు

శివస్వరూపముగుటవలన సవిద్యావ్యూహంబుచేసి నిఖిలవ్యాప్తమైనట్టియు నాక్కస్వామిభావమే బ్రహ్మాణ్యముగాఁ గల్గినట్టియు సకలసురలచేతను నమస్కరింపఁబడుచున్నట్టియు నత్యుత్కృష్టమైన తత్పదంబును బొందుచున్నానని భుసుండుండు పల్కి మఱియు నిట్లనియె.

ఓ మునీశ్వరా! యీపూర్వోక్త ప్రకారంబుగా చిద్రూపంబును నిర్మలంబును నగు నీపర మాత్మస్థానము ప్రాణసమాధిచే క్రమముగా విశ్రాంతి నాచే స్వయముగాఁ బొందఁబడినది.

భూతమును భవిష్యత్తును యించుకంతైన నాలోచింపక వర్తమానదృష్టిమాత్రమే యవలంబించి స్వరూపముచేతనే సుఖంబుగానున్నాను అని పల్కి, చిరజీవత్వహేతువగు తనచిత్తవృత్తి ప్రకారంబును విస్తరింపఁదలంచి మరలనిట్లనియె.

చిరజీవిత్వహేతువు.

ఓమునీశ్వర! యిది యిప్పుడు నాచేఁ బొందఁబడినది సుందరమయిన దీనినింక వేగంబుగాఁ బొందగలను అని యుత్కంఠింత నాకెంతమాత్రము లేనందున సుఖంబుగా చిరజీవినైయున్నాను. ఒకప్పుడైన నాకభోగ్యంబైన నాకహానియైన నన్నైన నితరులైనను నిందించను స్తుతిచేయ్యను గావున సుఖంబుగా చిరజీవినైయున్నాను. నామనస్సు దైవాత్తు ప్రాప్తమైన శుభములయందు సంతోషించకను నశుభములయందు ఖేదమొందకను నిత్యమునంతటా సమత్వంబుఁబొందియున్నందున సుఖంబుగ చిరజీవినైయున్నాను.

ఉత్కృష్టమైన వైరాగ్యమునన్నెల్లప్పుడు నతియత్నముచే నవలంబించి జీవితాదులయందిచ్ఛలేక యున్నందున సుఖంబుగా చిరజీవినైయున్నాను. వీఁడు నాబంధువుఁడు వీఁడన్యుఁడు ఈ వస్తువు నాది యిది పరునిదియని యిట్టిభేదము నామదియందు లేనందున సుఖంబుగా చిరజీవినైయున్నాను. నామనస్సు చాపలము లేక వర్తమానమందైన యిష్టవస్తుదర్శనమందుండి వేడుకయు నష్టవస్తు విషయమయిన శోకమును రాగలవస్తు విషయమయిన వాంఛయును లేకుండ శాంతమయి యున్నందున చిరజీవినైయున్నాను.

మఱియు సదాసమాధియందున్న చిత్తముగలవాఁడనై యెందువల్ల నాశాపాశముచే వివశమైయున్న చిత్తవృత్తియొక్క సంపర్కమునంతఃకరణయందుఁ బొందనిద్యైనందున చిరజీవినైయున్నాను. సకలజనులును సుఖముగల్గియున్నప్పుడు దుఃఖముగల్గియున్నప్పుడు వారితోఁగూడ సుఖదుఃఖములనొందుచు ప్రియమిత్రుఁడనైయున్నందున చిరజీవినైయున్నాను. ఆపదవచ్చినప్పుడచలమువలె ధీరుఁడనయి సంపదగల్గినప్పుడందఱకు నుపకారము చేయుటవలన సర్వజగంబులకు మిత్రుఁడనయి నీవిభావంబులని యివి అభావంబులని పదార్థగతభేదంబును పదార్థగతభేదంబు నుదలంచకుండనున్నందున చిరజీవినయి యున్నాను.

జ్ఞానపారగుఁడవైన యో బ్రహ్మస్వరూపా! నీ యాజ్ఞామాత్రముచే సిద్ధమైనదిట్టితనముచే నేనెందువల్ల చిరజీవినైతినో యీవృత్తాంతమును, జెప్పితినని భుసుండుండు పలుకఁగానే

పిట్లిటకని. ఓ విహంగేంద్రా! నీవృత్తాంతము బహువిచిత్రంబును శ్రోత్రాలంకారంబును మిక్కిలి యాశ్చర్యకరంబునైయున్నది గావున నేనుమిక్కిలి సంతోషించితిని. నీకు శుభము. ఇప్పుడు మధ్యాహ్నసమయమయినది గావున వేగముగా నేను స్వర్గంబునకేగవలయును. నీవు శుభమైన నీగుహానుప్రవేశించుము నాతోకూడరావలదవు ప్రయాసపడందకుమనిపల్కుచు నేనుకూర్చున్నయాస్తరణనుండి ఖగేంద్రమువలె నాకాశమార్గమున బయలుదేరి చనుచుండగా నాభుసుండుండు నాతోకూడ యోజనమువఱకురాగా సత్సంగత్యము విడువ శక్యముగాదు గావున బహుకష్టము చేమరలింపబడినవాడాయెను.

ఓ శ్రీరామచంద్రా! ముందుకృతయుగాదియందు యున్నావేండ్లు వెళ్ళినతరువాత మేరుశిఖరమందున్న కల్పవృక్షమున భుసుండునితో కలిసికొంటిని. ఇప్పుడు కృతయుగముగడచి త్రేతాయుగము నడుచుచున్నది. ఓ శత్రుసూదన! ఈ త్రేతాయుగమునగమయిన పిమ్మట నీవుజన్మించితివి. నీవుజన్మించినయెనిమిదవ సంవత్సరమందాభుసుండుని యచ్చటనేగాంచితిని మునుపటివలెనే ముదిమిలేకుండనే యున్నాడు కావున చిత్రమయిన యీభుసుండునివృత్తాంతము నీకు జెప్పబడెదీనిలోను పూర్వవృత్తాంతములోను ఏది యుక్తమని తోచుచున్నదో ఆప్రకారంబుగా నాచరింపుము.

గద్య॥ ఇది శ్రీ దూర్వాసాన్వయసారమిత్ర శ్రీ వేంకటనారాయణశాస్త్రి పుత్రి
తత్సద్పుత్ర శ్రీ సుందరరామ శాస్త్రిచ్ఛాత్ర సూర్యనారాయణసోమ
యాజి నామధేయవిరచితంబగు సంసారతరణి వితరణమను
వాల్మీకీయ వాసిష్ఠరామాయణ వచన కావ్యంబున
నిర్వాణ ప్రకరణంబున భుసుండోపాఖ్యా
నంబను నిరువదితొమ్మిదవసర్గము.
సంపూర్ణము.

శ్రీరస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

వచనకావ్యము.

దేవపూజోపాఖ్యానము.

మున్ను ప్రాణవ్యత్యయ సంధానంబుచే చిత్తవిశ్రాంతి వలన నిర్వాణంబు చెప్పబడినది. ఇప్పుడిట్లుగానే దేవపూజచేతను చిత్తవిశ్రాంతివలన నిర్వాణమగుచున్నదని చెప్పనుద్యోగించి యందు దేహాభిమానము మోక్షప్రతిబంధక మగుటచేతన్నివృత్తి కొఱకు కించిత్తు హితము నుపదేశింపంగలవాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె.

దేహాభిమాననివృత్తి.

ఓ రామచంద్రా! యీ శరీరము వాస్తవముగా ప్రతీతిమాత్రమైనను బాగుగ విచారించిన వృథము ఇదినాదియని యిది నేనని తనకన్న భేదంబుగాను నభేదంబుగా నభిమానంబున కాస్పదంబై యంతఃకరణమందు ప్రకాశించుచున్నది. విచారింపఁబడఁగాఁ గల్పితమగుటచే మిథ్యాస్వరూపమై యగుచున్నది.

కావున మాంసాస్థిమయమయిన నిర్మాణముగల యీ దేహము నేనన్న యభిమానమును విడువుము. అనఁగా సంకల్పముచేఁ గల్పింపఁబడిన యుట్టి దేహంబులు వేలతరబడిగాఁ గలవు కావున నిది నేనన్న యభిమానమును విడువుమని తాత్పర్యము.

ఓ శ్రీరామచంద్రా! సుఖంబుగా శయ్యయందు పరుండియుండియు స్వప్నశరీరంబులచే సకలదిగ్భాగంబులను సంచరించెదవో యా శరీరంబు లెచ్చటనున్నవో చెప్పుమా? అనఁగా సకల వ్యాపారంబులకు కారణమైన స్వప్నదేహంబు లసత్యంబులని నీచేతను ననుభవింపఁబడుచున్న వనని తాత్పర్యము. మఱియు జాగ్రద్దశయందును మనోరాజ్యమందు ఏ శరీరంబులచే స్వర్గాదిలోకంబులను మేరుగిరిమొదలగువానిని తిరుగుచున్నవో యా శరీరంబు లెచ్చటనున్నవో చెప్పుమా. అనఁగా నామరూపాత్మక శరీరంబులను మిథ్యాస్వరూపంబులేయని తెలిసికొనుటయని తాత్పర్యము.

ఓ శ్రీరామచంద్రా! అట్లుగా వ్రత నిశ్చలసావధానంబును దీర్ఘ స్వప్నమనుగానైనను దీర్ఘ

మరియు విచిత్రచిత్రాంబరిగానయినను దీర్ఘమయిన మనోరథంబుగానయినను గుర్తెరుంగుము. మఱియు నీజగత్త్రయము నశించుచుండియుండుట వలన సత్తుగాను ప్రతీతిమాత్రస్వరూపము గలదై స్ఫురించుచున్నందున నసత్తుగాదు కావున నాభాసమాత్రమేగాని వాస్తవముగానందున దీనికొఱకు సమ విడుచుటయే నిజమయిన రూపమని గుర్తెరుంగుము. పుట్టుకగల్గిన జంతువులకెల్లను మరణమవశ్యము కాగలదగుటవలన దేనిని అట్లుగువారలమేయన్న నిశ్చయముగల్గియుండియు మరణసమయము ప్రాప్తమగునప్పుడు వ్యర్థముగా నెందుకు దుఃఖింపవలెను. భూమియందుబుట్టిన మానవుడు తప్పకుండ కించిత్తువైభవాదికమును బొందగలడన్న నిశ్చయముగల్గియుండియు అట్టిలాభము నొందినప్పుడు సుఖము నెందుకు బొందవలెను.

సకలపదార్థస్వరూపంబైన ప్రపంచంబునందు భేదబుద్ధిని పరిత్యజించి యీ ప్రపంచమంతయు నాభాసమాత్రమనగా సర్వానుగతమైన సత్తయు సచ్చిత్స్వరూపమయిన పరతత్త్వమాత్రమేయని తలంచుము. అనగా సత్యజ్ఞానస్వరూపమయిన పరమాత్మమాత్రమేయని తలంచుమని తాత్పర్యము.

మఱియు నో శ్రీరామచంద్రా! యెందువల్ల నాభాసమాత్రమయినప్పటికి చిత్తసంబంధమంచే కీయబడినదో అందువల్ల నాభాసమాత్రంబునకు నిదియిట్టి నిరాభాసుడవనగా నిర్వికల్పుడవుగమ్ము అనగా పరమాత్మస్వరూపమయినప్పటికి మనస్సంబంధ ముండుటచే నిర్వికల్పుడవుగమ్మని తాత్పర్యము.

రాగద్వేషంబులనెడి సర్పంబులెవనిమనస్సనే బిలమందుండక పోవుచున్నవో అట్టి రాగద్వేషరహితుండయిన పురుషుండు సకలపురుషార్థములను సాధించువాడగుటవల్ల కల్పతరుస్వరూపుడుగాన పురుషునివలననే శ్రేయస్సుపొందబడదు? అనగా సకలశ్రేయస్సులును బొందబడుచున్నవని తాత్పర్యము

ఓ శ్రీరామచంద్రా! యేపురుషుండు శాస్త్రప్రౌఢిమగలవాడై వ్యవహారమునందు నిపుణతగలవాడైనప్పటికి ప్రజ్ఞావంతుడనని దురహంకారము గలవాడగుచు రాగద్వేషంబులచే బలిసియున్నాడో వాడు దూరముగా భారము మోయుటచే విశేషవిలువగల గర్దభంబులవంటి వారలే గావున వాడు ప్రశంసింపదగినవాడు కాడు.

చక్రాకారముగా తిరుగునదికావున జననమరణ ప్రవాహమే చక్రమనబడుచున్నది. అట్టి సంసారమనే చక్రమునకు సంకల్పాత్మకమయిన చిత్తమే సంసారచక్రమును ప్రవర్తింపజేయునదగుట వలన దానికి నాభి యనగా తొట్టపయినదబడుచున్నది. కావున నట్టి నాభిరైన చిత్తము నిరోధింపబడినట్లాయెనా యీసంసారచక్రము నిరోధింపబడుచున్నది.

ఇట్లుగాక మనస్సనే నాభి తిరుగుచున్నట్లైతే యీ సంసారచక్రము ఎంత ప్రయత్నము చేసి తిరుగకుండ నిరోధింపబడినప్పటికి తిరుగక మానదు. అనగా మనస్సు క్షోభించకమునుగా తిరిగినట్లాయెనా సంసారము ప్రవర్తించుచున్నదేగాని యితరమయిన యేప్రయత్నముచేతను నిరోధింప శక్యముగాదని తాత్పర్యము. అట్లుగావున పరమమైన పౌరుషము బలమును ప్రజ్ఞను ఆశ్రయించి సంసారచక్రమునకు నాభియైన చిత్తమును యుక్తిచే నిరోధింపవలయును.

ప్రజ్ఞయనే స్వప్రతిభతోడను సౌజన్యమనే సమాధిసంపత్తితోడను శాస్త్రమనేయ వ్యాత్మ విద్యతోడనుగూడినపౌరుష ప్రయత్నముచే నేదిబోధంపఁబడుచున్నదో అది ఎంతమాత్ర బోధింపఁబడదు.

ఓ శ్రీరామచంద్రా! భయప్రదమయినట్టియునమంగళమయినట్టియు దైన్యమనే సర్పభూషణంబును నపహరింపు మనస్సనెడి పిశాచమును బాలుఁడోలి యేరూపముగల వాఁడవగుచున్నావో యాస్వరూపుఁడవైయుండుమా.

అనఁగా మనోవికారము విడువఁబడినదగుచుండఁగా స్వరూపముతో మిగిలియున్నదని తాత్పర్యము. చిత్తమనెడి పిశాచంబుచే దృఢంబుగా నాక్రమింపఁబడినవాని రక్షించుటకు శాస్త్రంబులును బంధువులును గురువులును సమర్థులుగారు. అనఁగా మనస్సనే పిశాచముచే పరవశుఁడైయున్నవాఁడు ఎవరిచేతను రక్షింప శక్యుఁడుకాఁడని తాత్పర్యము.

శాంతించిన చిత్తముచేఁ భేతాళుఁడు గలవానిని గురువులును శాస్త్రార్థములును బంధువులును స్వల్పమైనపంకమువలన మృగమునువలెనుద్ధరింప సమర్థులగుచున్నారు. నిస్సారమయిన భోగంబులనువిడిచిపెట్టి జీవన్ముక్తిపదంబు ననుసరించి పరమార్థమును విచారించియేకమయిన స్వాత్మనాశ్రయించి నివసింపుమా? మహార్యత్వ నపారమందు స్వాత్మకేమహేశ్వరత్వమును విచారించి అనఁగా తనస్వరూపమునే మహేశ్వరస్వరూపముగాభావించి ఆయాత్మనే ఆశ్రయింపుము.

దేవపూజోపాఖ్యానము.

ఓ శ్రీరామచంద్రా! యీవిషయంబున మహామోహంబును పోగొట్టునటువంటిదియు కైలాసవాసియయిన యీశ్వరునిచే నాకుపదేశింపఁబడినట్టియు నన్యమయిన తత్త్వజ్ఞసనఁగా మతియొక జ్ఞానోపాయమును జెప్పెద వినుమా. చంద్రకిరణంబులవంటి సుధాధారలచే తెల్ల చంద్రకిరణసమూహమువలె ప్రకాశించుచున్నట్టియు స్వర్గంబుకన్ననుత్కృష్టమయినట్టియు గౌరీవల్లభునకు స్థానమయిన కైలాసమనే శైలమొకటికలదుగదా.

అచ్చటనున్న చంద్రకళాధరుండును భగవంతుఁడును పరమేశ్వరుఁడును హరుఁడనునట్టి నమ్మహాదేవుని పూజించుటకై యొకప్పుడు నేనాగిరివరంబునకుఁబోయి యచ్చట గంగాతీరంబున నాశ్రమంబును గల్పించుకొని తపస్సుకొఱకు చిరకాలమునుండి సిద్ధసంఘంబులచేఁ బరివేష్టింపఁబడి శాస్త్రార్థసంగ్రహంబుసేయుచు పుష్పంబులకొఱకు రచియింపఁబడిన పూలసజ్జ గలవాఁడనై శాస్త్రవిషయంబులైన పుస్తకసంగ్రహంబుగలవాఁడనై యిట్లు కైలాసంబునందున్న నగకుంజంబునందు నివసించుచుండఁగా చిరకాలమతిక్రమించెను.

పిమ్మట నొకకాలంబున శ్రావణబహుళాష్టమిదినంబున రాత్రిపూర్వభాగ మతిక్రమింపఁగ

వచన కావ్యము.

ఇప్పుడు ఖడ్గంబుచే ఛేదింపఁదగిన యంధకారముచే గహనకుంజంబులు వ్యాపకంబులైయుండఁగా దిక్కులుశాంతరూపకంబులై కాష్ఠమౌనస్థితినిగలసి నట్లుండఁగా నంతటనేనొక్కరుండను సమాధినిరతుత్వంబునొందించి బహిర్దృష్టిగలవాఁడనైయుండి యంతలో నావనంబున నుదయింపనట్టియు తెల్లనిశరత్కాలమేఘశతసంఘంబులవలెనున్నట్టియు మిక్కిలిప్రకాశమానులగు శరత్కాలచంద్రుల రాశితో సమానమైనకాంతిగల్గినట్టియు స్వకీయ ప్రభావిశేషంబుచే దేదీప్యమానంబులగు సకల దిక్కులుగల తేజఃపుంజంబునుజూచి అత్యాశ్చర్యంబుచే హృదయంబునఁబరికాంచుచున్న జ్ఞానదృష్టిచే నాతటము వైపు దృఢంబుగా నేనుచూచుచుండఁగా నంతలో నందికేశ్వరుఁడు మండనుడుచుచు మేఘములను తొలఁగించుచుండఁగా గౌరీదేవిహస్తంబునందు తనహస్తంబునుంచుకొనుచుండుకొని మహేశ్వరుఁడు ప్రత్యక్షంబుగా నాకేఁజూడఁబడిరి.

అంతలోనే నచ్చటి శిష్యులను సమాధినుండి లేపి భక్తిపేనర్ఘ్యంబును గ్రహించిజాగ్రతగానున్న మనస్సుగలవాఁడనై యాశ్వరదృష్టి పరిసారణమువలన పవిత్రమయిన పురోభాగంబును పొంది పుష్పాంజలిసమర్పించి త్రినేత్రుఁడైన యా మహాదేవునకు వేదోక్తప్రకారంబుగా సహస్రాదిపూజసల్పిసాష్టాంగదండప్రణామంబులాచరించఁగా పిమ్మట చంద్రప్రభకు సత్యము నిచ్చునట్టియు నత్యంతశీలంబయినట్టియు భక్తులసకలార్తులను తొలఁగించుటయందు సమర్థమయినట్టియు గుణాంతమయిన ఆయన దృష్టికి చిట్టచివరకు పాత్రుండనుగాఁ జేయఁబడితిని.

పిమ్మట పుష్పంబులచే వ్యాప్తమయిన యొకచోటియందు పుష్పాస్తరణమైఁ గూర్చున్నట్టియు నిఖిలలోకమనోహరుఁడైనట్టియు సకలలోకసాక్షియైన ఆ యీశ్వరునికొరకు నాచేతర్ఘ్యంబులు నర్ఘ్యపాద్యంబులు సమర్పింపఁబడియె. మందారకుసుమాంజలులు మాటి మాటికి బహువారముగా సమర్పింపఁబడియె. పిమ్మట సాష్టాంగపంచాంగాది నానావిధ నమస్కారంబులచేతను లౌకికవైదికాది వివిధస్తోత్రంబులచేతను ఆయీశ్వరుని నర్చించిభగవంతురాలైన గౌరిదేవిని నవికర్తిర్యలలోఁగూడ నట్లుగాఁ బూజించి ప్రమథగణంబును నట్లనే పూజించితిని. అట్లు పలును బూజించి యున్నటువంటి నన్నుఁజూచి పూర్ణచంద్రకిరణంబువలె శీతలమయినవాక్కులచే చంద్రకళాధరుండిట్లనియె. ఓబ్రహ్మపుత్ర! శాంతిచేనొప్పుచున్నట్టియు మిక్కిలిశుభకరంబునైనట్టియు ప్రశస్తమందుకు బ్రహ్మంబునందు విశ్రాంతినొందుచున్న నీసంపత్తులనఁగా సాక్షిత్వసంబంధమయిన బ్రహ్మకారాంతరవృత్తులు యోగముచే విఘ్నంబునొందకుండనున్న విగదా.

నీతపస్సులను విఘ్నంబులకొందకుండ శుభప్రదంబులై యున్నవిగదా. పొందఁదగిన వస్తువు నీచేఁబొందఁబడినదిగదా. భీతులెల్లశాంతించినవిగదా. ఓ శ్రీరామచంద్రా! దేవాదిదేవుఁడయినట్టియు సర్వేశ్వరుఁడైనట్టియు సకలలోకకారణుండయిన యీశ్వరుండిట్లు పలుకఁగా వియంబుచే నొప్పుచున్న వాక్కుచే నేనిట్లు విన్నవించితిని.

ఓ మహేశ్వరా నిరంతరము మీయొక్క స్మరణమనెడి మంగళముగలవారలకు యింపుకొంతైనను పొందఁబడనిదిలేదు. ఏ నయంబులునుండవు. మీస్మరణచేఁ బుట్టిన యానందము

చే బరిపూర్ణమయిన చిత్తముగల మీభక్తులయొక్కటు యేరు నమస్కరించరో వారలు ఈజగత్తో కోశంబుగారేరు. నిరంతరమును మీయొక్క యనుస్మరణమే ముఖ్యముగాఁగల మనస్సుగలవారలే ఎచ్చటనున్నారో యదియే దేశంబులు నదియే జనపదంబులు నదియే దిక్కులు గొండలు అనఁగా నదియే శ్లాఘ్యంబులైనవని తాత్పర్యము.

మీయొక్క స్మరణయేదిగలదో యది పూర్వజన్మంబులయందైన పుణ్యంబులకు ఫలంబును, వర్తమానజన్మమందైన పుణ్యంబులకు వృద్ధికరంబును, ముందుజన్మపుణ్యంబునకు బీజంబునగుచున్నది. అనఁగా పూర్వజన్మకృత పుణ్యబలిమినినకు మీస్మరణయందిచ్ఛ గలుగదనియు నీజన్మమందు జేయు పుణ్యమును మీస్మరణ కోటిగుణితంబుగా వృద్ధి బొందించునదియనియు, ఇప్పుడు మీస్మరణము కలిగినందున ముందుజన్మంబునందు పుణ్యకార్యంబులయందే బుద్ధి గలుగుచున్నదనియు తాత్పర్యము.

మీస్మరణధ్యానమనెడి యమృతరంబునకు కలశయు దైర్యమనెడు గాన్నిలకు పూర్ణచంద్రుండును మోక్షంబునకు పురద్వారంబు నగుచున్నది. ఓ రఘూత్తమా! మీయనుస్మరణమనెడి చింతామణిగల నాచే సకలాపదలయొక్క శిరస్సుయందును పాదంబునుంచఁబడినది.

ఓ శ్రీరామచంద్రా! యిట్లుపలికి మిక్కిలి సుప్రసన్నులైనట్టియు భగవంతులైన యామహర్షిసత్తములకు నమస్కరించి యిట్లుపల్కితిని. ఓ భగవంతా! మీప్రసాదంబువలన సకలదిక్కులు జ్ఞానదృష్టిచే పూర్ణములైయున్నవిగాని యొకసంశయమున్నది. దానిని విన్నవించుచున్నాను దయచే నచ్చట నిశ్చయంబునానతియ్యవలయును. ఆసంశయంబేదనిన. ఓ జగదీశ్వర! సకలపాపంబులను నశింపఁజేసెడునట్టియు సమస్తమంగళములను వృద్ధిబొందించెడునట్టియు దేవతార్చనవిధానంబెట్టిదో యానతియ్యవలెనని వేఁడఁగా నాయోగీశ్వరుండిట్లనియె.

దేవపూజావిధానము.

బ్రాహ్మణోత్తములలో శ్రేష్ఠుండవైన యోమునీశ్వరా! సర్వోత్కృష్టమయిన దేవతార్చనవిధానమును జెప్పెద వినుము. అందుముందు దేవస్వరూపంబు వివరించెద నాకర్ణింపుము. పుండరీకాక్షుండైనవిష్ణువు దేవుండుగాఁడు. త్రిలోచనుండైన శివుండును దేవుండుగాఁడు. ఎందువల్లనంటే ఏకారవంతమైన వస్తువు పరిచ్ఛిన్నమనఁగా పరిమితమగుటవల్లను అంతవల్లనే నశించెడుగుటవల్లను దేహాకారరూపముగల దేవుండును చిత్తమయరూపముగల దేవుండును దేవుండుగాఁడు. మఱియే దేవుండనిన అకృత్రిమమనఁగా నుపాధిరహితమైనట్టియు నాద్యంతములేని దేవమనఁగా చిన్మాత్రము అట్టిజ్ఞానమే దేవుండనఁబడుచున్నది.

ఆకారాదులచే పరిచ్ఛిన్నమైనట్టియు మితమైనవస్తువు దేవునిఁగా భావింపఁబడినట్లయితే

యున్నట్టి సత్యత్వము నాద్యంతరహితత్వము నెట్లు సంభవించుచున్నది. కావునట్టి యక్షరమూర్తిమంతంబులుగల వేదనమే చిదూపుఁడైన శివునిగా సూచింపఁబడుచున్నారు. అట్టి వేదనమే వేదశాస్త్రములచేఁ జెప్పఁబడుచున్నది. కావున దానినే పూజింపవలయును. తెలియఁబడని శివ తత్త్వముగలవారలకు అనఁగా నిట్టి చిదూపుఁడే శివుఁడని తెలియనివారలకు ప్రతిమాదిరూపములైన యాకారాదుల నర్చించుటయు క్రమని చెప్పఁబడుచున్నది.

మోహసంబువలనఁకు నటువంటివారలని వానికి యోగ్యతామాత్రమును కల్పింపఁబడినట్లుగానే చిత్స్వరూపమెఱుఁగని వానికి యాకారాద్యర్చనము కల్పింపఁబడినదని తాత్పర్యము. పూర్వోత్తరపుహస్తములులేనట్టియు దృశ్యరహితమైన యే వస్తువు కల్పాంతమునందు మిగిలియున్నదో అట్టి చిదాకాశమే గదా అన్నిటియందు వ్యాపించియున్నది. బోధయనఁగా నాత్మస్వరూపజ్ఞానమున్ను సామ్యమనఁగా నాజ్ఞానస్వరూపము సమముగా నంతటను పరిపూర్ణమైయున్నదన్న దృష్టియు శమమనఁగా నిశ్చలమైనచిత్తముగల్గుటయు నివి చిన్మాత్రస్వరూపమైన యాశివునిపూజించుటకు శ్రేష్ఠమైన పుష్పంబులు. ఈ పుష్పంబులచే నిర్మలంబులైనట్టియు మంగళస్వరూపమైన యా చిన్మాత్రంబే పూజింపఁదగినదని పూజావిధిజ్ఞులు చెప్పుదురు.

ఈ బోధ సామ్య శమంబులనే పుష్పంబులచేఁ బరమాత్మయనే దేవుని పూజించుట యేదిగలదో అదియే శివతార్చనగాని యాకారంబును బూజించుట పూజగాదని యెఱుంగుము. ఇట్టి దేవపూజవలన సత్యస్వరూపమైనట్టియు నాద్యంతరహితమైనట్టియు నద్వితీయంబైనట్టియు నఖండమైనట్టియు బాహ్యసాధనంబులచే సాధ్యముగానట్టియు ననఁగా పొందనశక్యముగానట్టియు కైవల్యస్వరూపుఁడైన పరమాత్ముఁడనే దేవుఁడు సుఖంబుగాఁ బొందుచున్నాఁడు.

బాహ్యాభ్యంతరపూజాభేదము.

ఈ దేవపూజ బాహ్యపూజయని యభ్యంతరపూజయని రెండువిధములుగాఁ జెప్పఁబడుచున్నది. అందుబాహ్యపూజను జెప్పుటకు తదుపయోగమైన దేవతను జెప్పెదవినుము. నివృత్తియు ప్రతిష్ఠయు విద్యయు శాంతియు నతీతశాంతియు ననెడి పంచకళల నతిక్రమించినట్టియు ననఁగా భూమియందు నివృత్తియు జలమందు ప్రతిష్ఠయు నగ్నియందు విద్యయు వాయువునందు శాంతియు నాకాశమునందు నతీతశాంతియు ననెడి యేకకళలు తత్త్వమునందు కలితమైయున్నవో అట్టి పంచకళలకు స్థానమైన యే పంచభూతంబులుగలవో అట్టి పంచభూతాత్మప్రపంచమున నతిక్రమించినదని తాత్పర్యము.

అటువంటి సదసత్తులనెడి కార్యకారణంబులకును భావాభావంబులకును మధ్యంబైనట్టియు సత్తామాత్రస్వరూపమైనట్టియు బాహ్యాభ్యంతరములయందంతటను పరిపూర్ణమైయున్నట్టియు

నందువలననే మహాసత్తాశబ్దవాచ్యంబైన యీసంవిత్తుగలదో అదే దేవశబ్దముచేఁ జెప్పఁబడుచున్నది. అట్టి సంవిత్తేవికల్పంబులతోఁగూడి జడత్వంబును భావించుచు క్రమంబుగాంచి.

సంవిత్తుదృశ్యభావంబునొందుట.

స్వరూపంబును విడినిచదగుచు జడభావంబును బొందెను. ఓ ద్విజసత్తమా! సంవిత్తుదృశ్యభావంబునొందుటను వివరించెదనాకర్ణింపుము. దేశకాలాదిశక్తులయొక్క యుత్పత్తివిలాసంబులచే నుల్లసితంబగుచు నా సంవిత్తుక్రమంబుగా జీవభావంబునొంది పిమ్మట నేబుద్ధిస్వరూపమై పిదప నహంకారంబై యనంతరంబు సంకల్పవికల్పాత్మకంబైన మనంబైనది. అట్టిమనంబైన సంవిత్తు బ్రాహ్మణుండు తనకునన్నుచే చండాలుండనైతినని తలంచి చండాలత్వంబునొందినట్టుల తనసంకల్పంబుచే సంసారంబు నవలంబించుచున్నది. కావున సంసారము మనోమూలంబైనదని తాత్పర్యము.

బ్రాహ్మణుండు చండాలత్వమునెట్లుపొందెననిన నాకానాక బ్రాహ్మణుండు బాల్యంబుననే దేశాంతరము దీసికొనిపోఁబడిన తాను బ్రాహ్మణుఁడనని తెలియక చండాలురతోఁగూడి చిరకాలముండుటచే నాచండాలురయన్నపానాదులచే దూషింపఁబడినబ్రాహ్మణ్యము కలవాఁడై పిమ్మట తాను బ్రాహ్మణుఁడనని తెలిసినప్పటికి బాలుండౌటచేఁ జండాలుండనేయని సంతతము నా చండాలుర సంబంధాదులను దలంచుచు చండాలత్వమునే యవలంబించుచున్నాఁడు. అట్లుగానే సంవిత్తు తనసంకల్పము వలన సంసారంబు నవలంబించుచున్నదని తాత్పర్యము.

అట్లు మనోరూపముచే సంసారంబు నవలంబించిన సంవిత్తు ఈశరీరము నేనైతినన్న పరిచ్ఛిన్నభావంబుచే దేహమందాస్థగలదై యా దేహాభిమానంబుచే దేహసంబంధమైన దుఃఖంబులు గలదై దుఃఖమునుండి తిరిగి దుఃఖమునే పొందుచున్నది. కావుననే కారణంబువలన నీసంసారదుఃఖము సంకల్పమాత్రంబువలననే వచ్చినదియు నందువలననే వృద్ధిఁబొందింపఁబడినదియు నగుచున్నదో ఆకారణంబువలన నట్టిసంకల్పము లేనంతమాత్రంబుచేతనే దుఃఖము క్షీణించుచున్నందున నీసంసారంబునందు దుఃఖమెట్లుగా నున్నది.

మనస్సేమాత్రమైనను సంకల్పించినట్టాయెనా దుఃఖమందు మునిఁగిపోవుచున్నది. ఏంత మాత్రము సంకల్పించకుండనున్నట్టాయెనా అక్షయమైన సుఖంబునొందుచున్నది. కావున నో మునీశ్వరా! స్వవివేకమనెడి వాయువుచే సంకల్పమనెడి మేఘపటలంబును క్షీణింపఁజేసి శరత్కాలమందైన యంతరిక్షమువలె మిక్కిలి నిర్మలత్వమును బొందుమా! నీయొక్క స్వసంకల్పమనెడికలుషంబును నివేపోఁగొట్టుకొని నైర్మల్యంబునొంది పరమానందముగలవాఁడవుగమ్ము.

ఆత్మ సర్వశక్తిమయంబైనది గావున శక్తిమండలములయొక్క తాండవంబుచే సంసారంబును దానినివృత్తిని సర్వంబును బొందుచున్నది. ఓ మునీశ్వర! అంతట సమంబుగా వ్యాపించి

యున్నట్టియు జీవాత్మత్రయంబయినట్టియు సకలస్వరూపమైనట్టియు నాకారరహితమైన పరమాత్మ యొక్క శక్తులను జెప్పెద నాకర్ణింపుము. ఇచ్ఛాశక్తియు వ్యాపకశక్తియు కాలశక్తియు నియతశక్తియు మహాశక్తియు జ్ఞానశక్తియు క్రియాశక్తియు కర్తృతాశక్తియు నకర్తృతాశక్తియు ననునివి మొదలయిన పరమాత్మశక్తులకంతము లేదు.

ఇందులో నిచ్ఛ మొదలయిన నొముశక్తులను సత్తయే హేతువగుటవలన నభేదంబుచే నిచ్ఛాశక్తియు నీమొదలగునవి చెప్పఁబడియె. ఇందు మహాసత్తయనునది యన్నిటియందును నిండియుండి ప్రత్యయమనఁగా వ్యావహారిక జ్ఞానమునకు హేతువైన మాత్మకు స్వరూపసత్తయని అందురు. ఒకానొక వస్తువునకిచ్ఛచేతనే సత్తసంపాదింపఁబడుచున్నది. ఎట్లంటే సుఖాదిసత్త యిచ్ఛచేతను శబ్దాదిసత్త వ్యాపకముచేతను ఘటాదుల యొక్క సత్త కాలముచేతను సంపాదింపఁబడుచున్నవి. జ్ఞానహేతువగుశక్తి జ్ఞానశక్తియనఁబడుచున్నది. ఇట్లుగానే క్రియాశక్త్యాదులూహింపఁదగినవి. ఉల్లాసశక్తిచే సంసారమంతట విజృంభించుచున్నది. నిరోధశక్తిచే నీసంసారము నిశ్శేషంబుగా నశించుచున్నది.

ఇట్టి సకలశక్తులుగల పరమాత్మయే యుత్కృష్టమైన దేవుఁడు గావున సత్పురుషులకెల్ల సదా యితఁడే పూజింపఁదగినవాఁడు. ఈ పరమాత్మ జ్ఞానంబును ధ్యానించుటయే పూజించుట గాని యీయనను పూజించుటకు ఇతరమైన పుష్పాదులేమియు నక్కరలేదు. అట్లుగావున ముల్లోకంబులకు నాధారమైనట్టియు సకలమయిన సూర్యచంద్రాదులను ప్రకాశింపఁజేయునట్టియు లక్ష సూర్యులతో సమానమైన ప్రభగలిగినట్టియు జ్ఞానస్వరూపుఁడయిన యీ పరమాత్మదేవుని నిత్యము ధ్యానము చేతనే పూజింపవలయును.

మఱియు శరీరములోపల స్ఫురించుచున్న చిత్ప్రకాశమనఁగా సకల వ్యవహారములకు హేతుభూతమయిన యేజ్ఞానముకలదో అట్టి జ్ఞానస్వరూపమయినట్టియు సకల జీవులకు స్వరూపమయినట్టియు హృదయమందున్న యహంకారముయొక్క సాక్షియైనట్టియు ననఁగా నేననెడి యహంకారమునందు జీవాంశయు జడాంశయు నున్నందువలన నందు సకలమును తెలిసికొనే చైతన్యాంశమే సాక్షియయినదిగావున నట్టిచైతన్యస్వరూపుఁడని తాత్పర్యము. అట్టి పరమాత్మను ధ్యానంబుచేతనే పూజింపవలయును. అపారమయినట్టియు సూక్ష్మంబుగానున్న పరమాకాశముయొక్క విస్తారప్రదేశము కంఠంబుగాఁగలిగినట్టియు ననంతంబైనట్టియు క్రిందుగానున్న యీ చిదాకాశముయొక్క విస్తారప్రదేశము పాదపద్మంబులుగాఁగలిగినట్టియు నపరిమితంబయిన దిక్కులయొక్క విస్తారప్రదేశమునను న్న చిదాకాశముచే భుజమంపలంబుగా నలంకరింపఁబడినట్టియు భూలోకము మొదలయిన నానావిధ మహాలోకంబుల నాయుధంబులుగా గ్రహించినట్టియు హృత్పద్మమందు విశ్రమించుచున్న ముంగు సృజింపఁగల బ్రహ్మాండమండలపరంపరలు గలిగినట్టియు భాసమానంబగు పరమాకాశముయొక్క పాదముపర్యంతమునను న్నట్టియు స్వయముగా నపారమయిన విగ్రహంబు గలిగినట్టియు క్రిందను మీఁదను దిక్కులయందును విదిక్కులయందు నంతట నవకాశము లేనట్లుగా నిండియున్నట్టియు బ్రహ్మేంద్రహరిరుద్రాది ప్రముఖామరులచే నలంకరింపఁబడిన యీ భూత

సారంపరలు రోమావళిగాఁగల్గినట్టియు నానారంభములను సల్పుచు పరాధీన వ్యాపారంబులఁగల్గి లోకత్రయంబను యంత్రమునకు ప్రవృత్తిహేతువులగుటచే రజ్జువులయిన పూర్వోక్తంబులగు నిద్రాదిశక్తులతని శరీరమందున్నట్లుగా ధ్యానింపఁదగినట్టియు సదాగా నాశశక్తులాయన శరీరమందు స్పష్టముగా ధ్యానింపఁదగినవని తాత్పర్యము. ఇటువంటి దివ్యాస్త్రంబును అనుభూతిస్వరూపంబును సర్వగతంబును సర్వంబునకు నాశ్రయంబునై యుండునది యే సత్పురుషులచే సదా ధ్యానంబుచేఁ బూజింపఁదగిన దేవుండని యెఱుఁగుము.

అంతములేనట్టియు పరమాత్మయొక్క శక్తిస్వరూపుఁడగుట వలన నా పరమాత్మయే యాధారంబుగాఁగలిగినట్టియు సత్తాస్వరూపమయిన చిన్మయ శరీరము గల్గినట్టియు నానావిధంబులుగా వర్తింపఁజేయఁబడిన జగజ్జాలంబుగల్గినట్టియు సదాగా కొన్ని జగంబులను లోపలనుండి పైకి ప్రసరింపఁజేయుచు కొన్నింటిని పైనుండి లోపలకు బ్రవేశింపఁజేయుచుఁ గొన్నింటి నచ్చటనే యుంచుచు నున్నాఁడని తాత్పర్యము. అట్టి ప్రసిద్ధమయిన కాలుండే దేవునకు ద్వారపాలకుండై యుండెను.

అట్లుగా నీశ్వరేచ్ఛానుసారంబుగాఁ గాలుండు జగంబులను ప్రవర్తింపఁజేయుటవలననతఁడా దేవునికి ద్వారపాలకుండని తాత్పర్యము. అంతటను నేత్రంబులుగలవాఁడును అంతటను ముఖంబులుగలవాఁడును నీమొదలయిన శ్రుత్యుక్తప్రకారంబుగా నన్ని దిక్కులయందు నీక్షణశక్తియుక్తుండును అంతటను ఘ్రాణశక్తియుక్తుండును సర్వత్ర స్పర్శమయుండును సర్వత్ర జిహ్వాయుతుండును సర్వత్ర శ్రోత్రయుక్తుండును అంతటను మనోవ్యాపారయుక్తుఁడును. అంతటను మనోవ్యాపారమునకగమ్యుఁడును పరమశివస్వరూపుండునగు దేవేశ్వరుని యీపూర్వోక్తప్రకారంబుగా ధ్యానించి విధిగాఁ బూజింపవలయును. ఎట్లనఁ, జ్ఞానమయంబైన దేహమునుగల యీ దేవుండు పైనున్న పూజాద్రవ్యంబులచేఁ బూజింపఁబడఁడు. అనాయాసంబుగా లభ్యమయ్యేటట్టియు శీతలమనఁగాఁ జింతాసంతాపములు లేనట్టియు సౌఖ్యమునకు నాకరమయినట్టియు బోధమను నమృతముచేతనే పూజింపఁబడుచున్నాఁడు.

ఈబోధామృతము పూజాద్రవ్యముమాత్రమే గాదు. ఇదియే పూజాద్రవ్యము ఎట్లనిన. ఒక నిమిషమయినను విడువకుండ సంతతస్థమయినట్టియు శుద్ధమయిన చిన్మాత్రమే స్వరూపముగాఁగల దేవునియొక్క వేదనమనఁగా స్మరించుట యేదిగలదో యదే ధ్యానమనియు నిదియే యుత్కృష్టమయిన పూజయనియుఁ జెప్పఁబడుచున్నది.

నిరంతరానుసంధానప్రకారము.

ఓ మునివరా! సదా యనుసంధానము చేయుట ప్రకారము చెప్పెద. వినుము. చూ

చుచు వినుచు స్పృశింపుచు నాఘ్రాణించుచు భుజింపుచు నడుచుచు నిద్రించుచు నూపిరిపుచ్చు చు మాటలాడుచు మాత్రాదులను విడుచుచు పదార్థములను గ్రహించుచు నిట్లుసకలేంద్రియ వ్యాపారములను జేయుచు నిర్మలజ్ఞానస్వరూపుండవుగమ్మా! అనఁగా సూర్యుండుతనసన్నిధిమాత్రం బుచే సకలలోకంబులను బ్రవర్తింపఁజేయుచున్నట్టుగా మనస్సు చక్షుస్సు మొదలయిన పంచేంద్రియవ్యాపారంబులను బ్రవర్తింపఁజేయుచు నే పరమాత్మ సర్వసాక్షియై యుండెనో శుద్ధజ్ఞానమాత్రస్వరూపుఁడైన యాపరమాత్మయే నేనని సదాఅనుసంధానము చేయుచుండవలయునని తాత్పర్యము.

మఱియు నీ పరమాత్మకు ధ్యానమే పూజాద్రవ్యము. ఈ ధ్యానమే మహార్చనయు కావున నా ధ్యానమువినాగా నితరసాధనముచే నా పరమాత్మపొందఁబడదు. ఓ మునివర్య! పరమాత్మస్వరూపుఁడైన యీశ్వరునిట్టిధ్యానముచే నూర్ధుఁడైనను పదుమూఁడు నిముసములవఱకున్న బూజించినట్టాయెనా గోదానముచేసినఫలమునుబొందుచున్నాఁడు. నూఱునిమిసములవఱకున్న బూజించినట్టాయెనా అశ్వమేధయాగముసచేసిన ఫలముఁబొందుచున్నాఁడు. అరగడియపూజించెనేనిసహస్రాశ్వమేధంబుల ఫలమునుబొందుచున్నాఁడు. స్వహృదయమైన పరమాత్మనుతానుగా ధ్యానించుట యనే పూజాద్రవ్యంబులచే నొక్కగడియపూజించెనేని రాజసూయ యాగముచేసిన ఫలంబు నొందుచున్నాఁడు. మధ్యాహ్నమనఁగా రెండు జాములవఱకును బూజించినట్టాయెనా లక్ష రాజసూయ యాగంబులను జేసినఫలంబునొందుచున్నాఁడు. ఒక్కదినమనఁగా నాలుగుజాములవఱకును బూజించినట్టాయెనా పరమపదముఁదు నివసించుచున్నాఁడు. కావుననిదియే పరమయోగము ఇదియే పరమక్రియ అనఁగా పరమతేపస్సు. ఓమునివర్యా! యీవిధంబుగా నుత్తమమైనబాహ్యపూజను చెప్పితిని, ఇంకనాభ్యంతర పూజను జెప్పెదవినుము.

అభ్యంతరపూజావిధి.

స్వశరీరమందున్నట్టియు సర్వేశ్వరుఁడైన పరమశివుని నిరంతరము స్థిరిముగా ధ్యానముచేం బూజించుటయే అభ్యంతరపూజయనఁబడుచున్నది. అనఁగా దేహము నెడి దేవాలయమందున్న జీవుఁడనెడి సదాశివస్వరూపుఁడైన దేవునివలెఁడే నేనని నిరంతరము భావించుటయే యాభ్యంతరపూజయని తాత్పర్యము. ఎట్లంటె, నిత్యము స్వశరీరమందుండి దేహామే తానన్నయభిమానంబు గలిగి శయనించుచు శయ్యనుండిలేచుచు నడుచుచు గూర్చుండుచు స్పృశింపఁదగిన వానిని స్పృశించుచు విడువఁదగినవానిని విడుచుచు నిట్లుజాగ్రత్స్వప్నసుషుప్తులయందు బహుప్రకారంబులుగా వ్యవహరించుచున్న యీ జీవుని పరమశివునిఁగా ధ్యానించుమా! బహిర్ముఖమైన చిత్తవృత్తిప్రవాహమునకు గోచరమయినరేఖుటఘటాది వస్తుజాలముగలదో దానియందు ప్రతిఫలింపదమనఁగా ఘటాద్యాకారమయిన చిత్తవృత్తియందు ప్రతిబింబించినది అనఁగా వానిని తెలిసెడావాఁడనని తాత్పర్యము.

అట్లు ఘటాదులయం దంతటను వ్యాపించియున్న స్వచ్ఛపరిపూర్ణమయిన స్వరూపచైతన్యముయొక్క బోధయనఁగా నట్టిచైతన్యమే తానని తెలిసికొనెడు బుద్ధిగలవాఁ డదియే సకలపాపముల పోఁగొట్టుటవంటి పరిశుద్ధికరమయిన స్నానముగా గుర్తెఱుఁగుము. అనఁగా ఘటాద్యాకారమునఁగా పరిణమించిన మృత్తికవృత్తియందు ప్రతిబింబించినదనఁగా నట్టిమృత్తికయందు వ్యాపించినట్టియు సకలవ్యవహారంబులఁ జేయుచున్న యాత్మజ్ఞానమే తానని తెలిసికొనెడు బుద్ధిగలవాఁ డదియే సకలపాపములఁ బోఁగొట్టు శుద్ధికరమయిన స్నానముగాని యితరమయిన గంగాస్నానఫల స్నానము స్నానము గాదని తాత్పర్యము.

అట్టిస్నానముచే శుద్ధిగలవాఁడవై జ్ఞానరూపమయిన లింగమును నిరంతరము అజ్ఞానమే నేనని తెలిసికోవడముచే ప్రాణశ్వేఁబూజించుము. మనస్సుయొక్క మననశక్తియనఁగా సంకల్పము ను బ్రవర్తింపఁజేయునట్టియు పరస్పరము గ్రహింపఁదలఁచిన ప్రాణాపానములను సమముగాఁ బ్రవర్తింపఁజేయుచు వానిమధ్యమున్నట్టియు హృత్పద్మమందును కంఠమధ్యమున తాలుమధ్యమందు నున్నట్టియు భ్రూమధ్యనాసికాగ్రంబులచే వీరమందు పాసనఁజేయఁబడుచున్నట్టియు నిట్టిబోధరూపమయిన లింగమును తానుగాఁ దెలిసికొనుటయను పూజచే నిరంతరమును బూజింపుము. హస్తపాదాదులుగల్గినట్టియు కేశదంత నఖాదులుగల్గినట్టియు స్వకీయమయిన శరీరమునంతటను వ్యాపించియున్న చిదాభాసుఁడనఁగా నహంకారమునందు ప్రతిబింబించినట్టియు చైతన్యస్వరూపమయినట్టియు నేననిస్ఫురించుచున్న యే జీవుఁడుగలఁడో బింబప్రతిబింబంబులకు భేదంబు లేదు గాన నా జీవుఁడే దేవుఁడని భావించవలయును.

మనస్సు బాహ్యార్థములను గ్రహించుటకు సాధనంబులగుట వలన నా మనస్సునకు దృష్టులైనవనియు లేక మనస్సువినాగా స్వస్వవ్యాపారంబులయందు సంచరింపఁజాలనివగుటవలన నా మనస్సే దృష్టిగాఁగల చక్షురాదీంద్రియములయొక్క యేశక్తులుగలవో విచిత్రంబులైనట్టియు వేఱువేఱుగా వ్యవహారంబులుగల్గినట్టియు రూపశబ్దాదులను గ్రహింపఁజాలనట్టియు బహువిధంబులైన యా శక్తులు సర్వేంద్రియంబులను జీవింపఁజేయు జీవాత్మరూపుఁడగు దేవుండనైన నన్ను సతులు తమవల్లభునివలె ననిశము సేవించుచున్నారు. ఇట్టిదేవుండనైన నాకు సకలవృత్తాంతంబులను దెలియఁజేసెడి మనస్సు ద్వారపాలకుఁడు. బాహ్యార్థంబుల విషయమయిన యా చింతయే నివసింపఁదగిన యంతఃపురద్వారమందున్న ద్వారపాలకురాలు. ప్రకాశించుచున్న వివిధవస్తువిషయంబులైన జ్ఞానంబులు నా యవయవంబులయందున్న యలంకారంబులు. వాక్పాణిపాదపాయూపస్థలచే కర్మేంద్రియంబులు త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులచే జ్ఞానేంద్రియంబులు బాహ్యవ్యవహారంబునకు హేతువులగుట వలన నా ద్వారంబులు ఈ జ్ఞానేంద్రియంబులే బహురూపంబులగుట వలనను శివోపాసకులగుటవలనను ప్రమథగణంబులనఁబడుచున్నవి.

నేనని ప్రత్యక్షంబుగాఁ దోఁచఁబడుచున్న పరమశివుండనైన యీ జీవపరిపూర్ణమయిన యాత్మస్వరూపుఁడగుటవలన సకలవస్తువులయందును తెంపులేనివాఁడనై సద్ఘనపరిపూర్ణమును

గలవాఁడనై సర్వప్రపంచముయొక్క యుత్పత్తి స్థితిలయములను జేయుచు పరిపూర్ణుఁడనైయున్నాఁడనని నిరంతరము భావింపుము. పరిపూర్ణుఁడగుటవలన సర్వసముఁడను సమరసాచారుఁడనఁగా రాగద్వేషాది రహితుఁడగుటవలనన నేత్ర శ్రోత్రాదులయిన వ్యవహారముగలవాఁడను సర్వసాక్షినిఁ నిత్యుండను సాక్షిచేతనుండై రూపంబుగాఁ ప్రకాశించుటవలన సమానుండను సర్వసాక్షి ప్రకాశుండగుటవలన సమానాకారుండు నగుచు నద్వయుండగు నాత్మస్వరూపుఁడయిన తన్ను పురుషోత్తమునిగాఁ దెలిసికొనుటయే పూజఁ జేయుట యని జీవన్ముక్తి నొందుచున్నాఁడు.

మఱియు పురుషోత్తముఁడయిన దేవస్వరూపము నెఱింగిన పురుషుఁడు రాగద్వేషాది రహితమయిన సమబుద్ధిచే సమాధియై వ్యాపారమువలన ప్రాప్తమయిన సకలవస్తువులచేతను చిన్మాత్రస్వరూపమయిన జీవుఁడనే పరమాత్మని పూజింపవలయును. ఈ జీవాత్మయొక్క పూజనిమిత్తమయి [illegible] యిన వస్తువులకొఱకు కొంచెమయినను ప్రయత్నము సేయఁదగదు. కలిగినవస్తువులలో నిష్టమయిన వస్తువులను నివేదనచేయుటచే చేతనస్వరూపుఁడయిన దేవుని పూజింప వలయును. మధురమయిన భక్ష్య భోజ్య లేహ్య చోష్య పానాదులచేతను వైభవానుసారంబుగా నానావిధములయినట్టియు శైత్యాప్రాప్తమయినట్టియు [illegible] వస్త్రాభరణములచేతను జీవరూపమయిన పరమాత్ముని పూజింపవలయును. మనోహరమయిన అన్నపానాదులచేతను సంభోగసుఖకరములైన స్త్రీపురుష చందనవనితాదులచేతను ఇతరములయిన సుఖసాధనములచేతను నొప్పుచున్న సర్వప్రకారంబులగు సుఖసాధనములచేతను జీవాత్మను ప్రత్యక్షంబుగా పరమాత్మునిగా గురుతెఱిఁగి పూజింపవలయును.

అధివ్యాధులచే వ్యాప్తమయినట్టియు మోహసంబంధముచే నొప్పుచున్నట్టియు దైవాత్ప్రాప్తమయిన సకలోపద్రవములవలననైన దుఃఖములచేతను ఎప్పుడెప్పుడేదేది ప్రాప్తమగుచున్నదో అప్పుడా సకలముచేతను జీవాత్మని పూజింపవలయును. అనఁగా దుఃఖము పాపరూపమయిన కలుషంబును పోఁగొట్టునది యగుటవలన నలుగుపిండి మొదలయినవివలె నాత్మోపయోగంబగుటవలనఁ బూజాసాధనంబుగాఁ జెప్పఁబడినదని తాత్పర్యము. వాసనాప్రవాహవశంబున ప్రాప్తమయినట్టియు విచిత్రమయిన చేష్టలయొక్క వృద్ధికిహేతువైన దరిద్రముచేతనైనను రాజ్యభోగాదులచేతనైనను ప్రోలాహపత్రమయిన విచిత్రమయిన చేష్టారూపమయిన ప్రపంచముచేత దేహనిర్వాహకమయిన జీవాత్మను పూజింపవలయును. నిషిద్ధముగాని వానిని గ్రహింపవలయునన్న యిచ్ఛయు నిషిద్ధమయి వానిని విడిచిపెట్టవలయునన్న యిచ్ఛయును లేకుండ భోగసముదాయమునే సాధనముగ బూజింపవలయును.

నిషిద్ధముగాని వానియందు రాగముచేతను నిషిద్ధములగువానియందు త్యాగముచేతను పూజింపవలయునని ప్రకారాంతరము. నష్టమందును లాభమందును భేదమెఱుఁగనివాఁడగుటవలన నేదేది నష్టమగునో దానిని శోధించుటయు నేదేది ప్రాప్తమగునో దానిని గ్రహించుటయు నాత్మయొక్క పరమార్చనమని గ్రహింపుము. నిత్యమును నాత్మార్చన పరుఁడైన నరుఁడు ఆపాతమధురములనఁగా బాహ్యోత్తరములాలోచింపకుండ మొట్టమొదటచూడఁగానే [illegible] సుఖములయిన [illegible] లతో అట్టిగానేమ

దృష్టముచే సుస్పష్టమయినదిగాఁ జేయఁబడుచున్న సుఖమునయినను దర్శనమునయినను తెగలతో యీ యుభయంబును అద్వైతమయముగాఁ జేయవలయును. అట్టి యాత్మార్పణ తన్మయంబుగా భావించుటయే ఆత్మార్పణమని తాత్పర్యము.

సదా నానారూపంబులుగను తోఁచుచున్న త్రిపుటీదృశ్యములయందును ఏవస్తువున్నదో అట్టి సకలవస్తుజాలము బ్రహ్మమే యని నిశ్చయించి సర్వము నాత్మార్పణముగ సల్పవలయును. అనఁగా సకలదృశ్యజాలంబు బ్రహ్మస్వరూపభావనయే ఆత్మార్పణమని తాత్పర్యము. అప్రాప్తమయినదానిని గోరనట్టియు ప్రాప్తమయినదానిని విడువనట్టియు జ్ఞానిచే దైవవశమున వానియంతటనవి అప్రాప్తమయిన భోగంబులు సముద్రముచే నదులువలెననుభవింపఁదగినవి. మఱియు నానారూపంబులయిన పత్రకుసుమములు ప్రాప్తాప్రాప్తంబులగునప్పుడు ఆకాశముచే వికృతిఁ బొందఁబడినట్లుగా శూన్యాశూన్యరూపంబులయిన పదార్థములు ప్రాప్తాప్రాప్తంబులగునపుడు జ్ఞానిచే చిత్తవికారము పొందఁబడఁదగదు.

దేశకాలకర్మవశంబున తన్ను పొందిన శుభాశుభరూపమయిన వస్తుజాలమ్మెదిగలదో నిర్వికారమయిన చిత్తవృత్తిచే గ్రహింపఁబడిన యావస్తువులచే నాత్మనర్చింపవలయును. చిత్తనిర్వికారతారూపమే శమముగావున నీయాత్మార్చనావిధానమందు శుభాశుభరూపమయిన యేవస్తుసంపదలుగలవో అవి బహుభేదంబులయిన కటుతిక్తామ్లలవణాదిరసంబులచే వ్యాప్తంబులయినప్పటికి నొక్క శమరసంబుచే భావింపఁబడినవగుచునట్టి కట్వామ్లాదిరసంబులను విడిచిపెట్టి కేవలము మధురరసమే యగుచున్నది. సమత మాధుర్యంబువలె రమ్యమయినందున రసనీయంబగు రసశక్తి భాసిల్లుచున్నది. కావున నాసమతచే భావింపఁబడిన దృశ్యజాతము తత్క్షణమే యమృతమగుచున్నది.

జగంబున సమతారూపమయిన యమృతముచే నేదేది భావింపఁబడుచున్నదో అదియంతయు చంద్రునివలన జారిన యమృతమువలె మిక్కిలి మాధుర్యముఁ బొందుచున్నది. జ్ఞానిశమముచే నేకరూపమయిన చిత్తవృత్తిగలవాఁడయి పూర్ణచంద్రునివలెఁ బరిపూర్ణుఁడై నిర్మలుఁడయి బ్రహ్మంబుతో నేకీభూతుఁడై పాషాణంబునవలె నిర్వికారస్వరూపుఁడై ప్రకాశించుచుండవలయును. ఓ మునివర్యా! దేశకాలపురుషవ్యాపారంబులయొక్క పరిపాటిచేఁ బుట్టినట్టియు సకలవస్తువులయొక్క సుఖదుఃఖరూపములైన విలాసంబులచే నిత్యము పూజింపఁబడిన శరీరనాయకుండగు జీవాత్మగలవాఁడవగుచు శాంతమయిన సకలేచ్ఛలుగల బుద్ధిలోఁ గూర్చియుండుమని యీ యీశ్వరుండానతిచ్చె. ఆత్మార్పణమందాత్మజ్ఞానమపేక్షింపఁబడనందున నట్టిజ్ఞాన సిద్ధికొఱకు అవిద్యాపటలముయొక్క క్షాళనమునందుపాయమును చెప్పుచున్నారు.

ఎట్లనిన ప్రాజ్ఞుఁడైన పురుషుఁడు శుద్ధసత్త్వప్రధానమగుటచే శ్రేష్ఠమయినట్టియు విపులనానారూపమయిన యవిద్యాభాగంబును ఉపాయజ్ఞుఁడైన రజకుండు వస్త్రములయొక్క మాలిన్యమును మలముచే నెట్లఁగా చవిటిమట్టిచేఁ బోగొట్టినట్లుగాఁ బోఁగొట్టుచున్నాఁడు. వాస్తవంబుగా హేతువులు కాకపోయినప్పటికిని గురూపదేశము మొదలయిన శ్రేష్ఠమయిన యవిద్యాంశములు క్రమంబుగా నేదొకయుపాయమువలన నాత్మజ్ఞానసిద్ధికొఱకు కారణత్వమును బొందుచు

న్నది. శిష్యబోధనిమిత్తమయి గురూపదేశక్రమము ప్రవర్తించఁగానన్నిద్రశ్యమనఁగా గురుప్రతిశబ్ద ప్రవృత్తిఁ బ్రతిపాదించుటకశక్యమయినప్పటికి శిష్యునిచిత్తవృత్తిచే దృశ్యమనఁగా సాహిత్య రీతిఁ జేసికొనుట్లశక్యమయినప్పటికి నాత్మస్వయముగానే ప్రసన్నమగుచున్నది.

ఆ శాస్త్రముచేతను గురువాక్యముచేతను ఇదేఆత్మయని తెలియఁబడదు. ఎట్లు తెలియఁబడుచున్న దనిన వినుము. తనయొక్క బోధవశమువలన స్వరూపానుసంధానమహిమచే స్వయముగానే తెలియఁబడుచున్నది. అట్లాత్మతనంతటనే తెలియబడినట్లైతే గురుశాస్త్రంబులచే నేమి ప్రయోజనమంటివేని గురుశాస్త్రంబులయుపయోగ ప్రకారము తెలిపెదను వినుము. గురూపదేశ శాస్త్రార్థములులేనిచో నాత్మ తెలియఁబడదు. ఈగురుశాస్త్రార్థములు శిష్యులయొక్క సన్నిధ సత్తను స్వాత్మజ్ఞానమును ప్రకాశింపఁజేయుచున్నది. సూర్యసన్నిధియందు లోకవ్యవహారము వలెనే గురుశాస్త్రార్థశిష్యులయొక్క చిరకాలసంయోగ సత్తచే నాత్మజ్ఞానము ప్రవర్తించుచున్నది. కావున గురూపదేశముచేతను శాస్త్రార్థావలోకనముచేతను స్వాత్మయనెడి దేవుని చక్కఁగఁ గనిపెట్టి యీ చెప్పఁబడిన ప్రకారముగాఁ బూజింపవలెను.

ఓమునినాయకా! ఇట్లు దేవతార్చన నిత్యము నెవఁడు చేయుచున్నాఁడో వాఁడు నేను విష్ణువు మొదలయినవారమెచ్చట భృత్యులవలె ప్రవర్తించెదమో అట్టిపరబ్రహ్మమును పొందుచున్నాఁడు. ఈ యాత్మార్చనమందు సర్వంబు బ్రహ్మంబేయని నిశ్చయించి నిత్యమునాత్మార్చనాక్రమము సేయవలయునని చెప్పఁబడినది. అందు జగంబు చిన్మయమగుటచే నీ జగంబునకు బ్రహ్మభావంబును ప్రతిపాదించుటకు చిద్వివర్తప్రక్రియను జెప్పెదనాకర్ణింపుము. ఓ మునీశ్వరా! ఈ జగత్తులేనిదైనప్పటికి చిద్వివర్తప్రక్రియయనఁగా చిత్తుజగత్తగుట దృష్టముగానున్నదిగాన నీజగత్త్రయంబును సంవిన్మాత్రమేగాని యితరముగాదు.

అపరోక్షముగాఁబ్రకాశించుచున్నట్టియు బ్రహ్మపరమాత్మ పరంజ్యోతి యిత్యాదిశబ్దములయర్థముచేఁ బ్రతిపాదింపఁబడినవస్తువేదిగలదో దానియొక్క శుద్ధసంవిత్తనెడి చిత్తత్వంబుగాఁగలుగు తెలియఁగుము. అచిత్తుసంవేద్యమనఁగా దృశ్యంబునొందునపుడు శబ్దాది వ్యవహారయోగ్యత నొందుచున్నది.

అచిత్తు క్షణమాత్రము భావింపఁబడినదృశ్యము గలుగుటవలన ననఁగా దృశ్యతాదాత్మ్యభావనవలన పురుషుఁడు తనభావనచే స్వప్నమునందు వనగజత్వంబునువలె నహంకారరూపత్వంబును బొందుచున్నది. అట్లహంకారరూపత్వంబునొందిన యీచిత్తునకు నానారూపంబులుగల యాశక్తులే దేశకాలాది రూపతనుబొందినవగుచు స్వయముగా నేసహాయత్వము నొందుచున్నవి.

పిమ్మట నాచిన్మయమయిన యాసత్తయు నాదేశకాలాది శక్తులతోఁగూడి జీవరూపమయియజ్ఞానపదమందు స్థితినిబొంది బుద్ధిరూపమునొందుచున్నవి. ఆజీవరూపమయిన చిచ్ఛక్తియు బుద్ధిరూపంబునొందినందున బుద్ధినిశ్చయాత్మకమగుటచే కేవలనిశ్చయంబుచే ప్రకాశించుచు శబ్దవ్యవహారంబునకు హేతువగుశబ్దశక్తియు జ్ఞానంబునకు వ్యవహారంబునకును హేతువగుజ్ఞానశక్తియు క్రియాశక్తియు వీనితోఁగూడుచున్నది. ఇట్టి పూర్వోక్తాహంకారాది సమూహంబు

శబ్దార్థజ్ఞానములతోఁ గూడి స్మరణశక్తిని కల్పించి సంకల్పంబను వృక్షంబునకు బీజమయినట్టియు స్వచ్ఛమయిన మనస్సగుచున్నది.

మా స్వాత్మయే పాతమందు మాయాకల్పితాకారమగు మనస్సగుచున్నది. ఆమనంబును ఆతివాహిక దేహమనియును పాత్రంబని బుధులందురు. అనఁగా మనస్సే ఆతివాహిక దేహంబని తాత్పర్యము. ఆమనస్సే సృష్టిప్రకరణంబునఁ జెప్పఁబడిన ప్రకారంబుగా వ్యోమాదిరూపత్వంబును నొందినానారూపమయినట్టియు సమష్టివ్యష్టిరూపంబుగా జగంబు ప్రకాశించుచున్నది. ఘటాకాశంబు కల్పింపఁబడుటవలన మాస్వస్వరూపమే గాని వాస్తవస్వరూపముఁ జెట్లుకాదో యాప్రకారంబుగానే చిత్తవాసనయే జగద్రూపమయి ప్రకాశించుచున్నది.

కావున నాచిత్తవాసనశాంతించగా నదియే జగచ్ఛాంతిరూపమయిన యాత్మయొక్క కైవల్యంబని యెఱుంగుము. అహంయంత్రయు ఈ జగంబునందున్న పృథగ్దృష్టిజాలంబనఁగా నెండమావులయందు వాస్తవమున్న బుద్ధిగల నీచునిగా భావింపవలయు. ఇట్టినరుండు బ్రహ్మోపదేశంబునకర్హుండుగాఁడు. కావున నీ జగంబునందున బ్రహ్మజ్ఞులు వివేకవంతులైన యథార్థయగు జీవునిబోధించెడు [illegible] ప్రతీతజ్ఞానముగలవానిని శిష్యులచే నిందింపఁబడిన వానిని లేనికిఁ బ్రసగలవానిని మూర్ఖుఁడని బోధించరు.

ఎందువల్లననిన ఏ గురుండిట్టియజ్ఞానిబోధించునో యా గురుండు సువస్త్రాభరణాలంకృతయగు తనతనయను స్వప్నదృష్టమయిన పురుషునకు భార్యగా నిచ్చువాఁడగుచున్నాఁడు. అనఁగా మూర్ఖునకుఁ జేసిన విద్యాదానము స్వప్నదృష్టపురుషునకు జేసినకన్యాదానమువలె వ్యర్థమగుచున్నదని తాత్పర్యము. అనియిట్లు సెలవిచ్చి వెండియు నా వెండికొండయందుండు ఖండేందుమండితశిరోభాగుండిట్లనియె. ఓ మునీశ్వరా! నీ విట్లడిగితివో అట్లు నాచేఁ జెప్పఁబడినది నీకు శుభమగుఁగాక ఇంక మేము వెడలెదమని పార్వతీదేవిని తెప్పించి యా నీలగళుండు నాచే సమర్పింపఁబడిన పుష్పాంజలిని గైకొని పరివారసహితంబుగా నంబరంబున కేగసిరి.

ఓ శ్రీరామచంద్రా! అదిమొదలుకొనియా యీశ్వరుండుపదేశించిన ప్రకారంబుగా నిస్తంద్రుండనై యథావిధిగా నాత్మార్చనము జేయుచుంటిని. ఈ పూజావిధానముచేత నే సంసారవాసనలు వ్యవహారపరంబులయినప్పటికి విక్షేపరహితంబుగా నాచేనదివిఁ బడుచున్నవి. దైవాత్తరానియంతటనవి ప్రాప్తమయిన క్రియానుష్ఠానంబులనెడి పుష్పంబులచేనగు నాత్మార్చనము లౌకికదృష్టిచే విచ్ఛిన్నమయినట్లు తోఁచఁబడుచున్నప్పటికి నిరంతరానుసంధానమువలన నహర్నిశంబులొకప్పుడు తెంపులేకుండనే యున్నవి. ఈ ప్రకారముగాఁ జేయఁబడు నాత్మార్చనము సకలజనులకును సులభంబేగదాయని యంటివేని ఇందుయోగులకుగల విశేషంబు వర్ణించెద నాకర్ణింపుము.

సకలజీవులకును గ్రాహ్యగ్రాహక సంబంధము సమానమయినప్పటికి పామరులు బహిర్ముఖులగుటచే తృష్ణాపిపాసాదులవలన పీడింపఁబడినవారలయి విచిత్రంబులయిన యన్నపానాదులనుభవించెదమని వ్యాకులతనొందుచున్నారు. యోగులంతర్ముఖులగుటవలన పూర్వోక్తప్రకారం

బాగా నాత్మయే దేవతయనియు వానియందతుసని పొరిస్తృతయిన వివిధవస్తుసంపదలాత్మాశ్రితంబులనియు సావధానులయియుండగలరు.

కావున నిరంతరాత్మానుసంధానమే పూర్వోక్తమయిన యాత్మార్పణమని తాత్పర్యము. ఓ శ్రీరామచంద్రా! యీ దృష్టిచే సంగరహితమయిన మనస్సుతోఁగూడి సంసారమునందు సంచరించెదవు పట్టాయెనా యజ్ఞానివలె ఖేదమొందవని మునివరుండు పల్కఁగా శ్రీరామచంద్రుం డిట్లనియె. ఓ మునీశ్వర! ఇప్పుడు సంశయము నివర్తించినది తెలియఁదగినదంతయు దెలియఁబడినది అకృత్రిమస్థితి యిప్పుడు ప్రాప్తమయినది నా మనస్సు యితరులచే ఖేదమయినట్టియు ఖేదింపఁబడిన యాశయచే దిగ్గజనుగల్గినట్టియు. సంసారమనే యుద్ధరంగమునందు మిక్కిలి ధీరత నొందినది.

నామనంబు వికల్పరహితంబై యుత్కృష్ట జ్ఞానసహితంబై జగత్త్రయంబునందును ప్రసన్నరూపంబై యంబరమునందు సంతుష్టిఁ జెందియున్నది.

గద్య॥ ఇది శ్రీ దూర్వాసాన్వయ సారమిత్ర శ్రీ వేంకటనారాయణశాస్త్రి పుత్త్రి
తత్సద్వృత్త శ్రీ సుందరరామ శాస్త్రిచ్ఛాత్ర సూర్యనారాయణసోమ
యాజినామధేయవిరచితంబగు సంసారతరణి వితరణమను
వాల్మీకీయ వాసిష్ఠరామాయణ వచన కావ్యంబున
నిర్వాణప్రకరణంబున దేవపూజోపాఖ్యా
నంబను ముప్పదియవ సర్గము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

వచనకావ్యము.

బిల్వఫలాఖ్యానము.

పూర్వాపూర్వమైన దేహార్చనావిధానంబుచేత చిత్తంబునకు నిర్ముఖత్వంబును, దానివలన నిర్వాణంబును, జెప్పంబడియె. ఇప్పుడద్వితీయంబగు బ్రహ్మంబంతర్భావిత సర్వార్థంబై వ్యాపించియుండు నట్టులను బిల్వఫలంబును నిదర్శనంబుగానెంచి మఱియొక యాఖ్యానంబు నారంభింపం గలవాఁడై యింతకు మున్ను సమాధిస్థాయిని ప్రకారాంతరంబుగా బోధింపఁదలఁచినవసిష్ఠుఁగాంచి శ్రీరామభద్రుండిట్లనియె. ఓమునివర్య! మీవాక్యామృతసేచనంబుచే నామదిపరితృప్తినొందదాయెను. కావున మరల తత్త్వమయంబైన వాక్యంబులనానతియ్యవలయునని వేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! కోరబడినవస్తువేదైననుబ్రాప్తంబైన క్షణమందెట్లుగా సంతుష్టికరంబగుచున్నదో అప్రాప్తమైన ప్రథమక్షణంబునకన్న నూర్ధ్వంబుగానున్న యుత్తరక్షణమందట్టి సంతుష్టికరముగాదని యెవ్వఁడెఱుంగఁడు (అనఁగా నీయర్థమందఱికినియనుభవమేయని తాత్పర్యము.) మఱియు గోరఁబడినవస్తువు వాంఛాకాలమందనఁగా నావస్తువును బొంది సుఖించెదమన్న మనోరథపరంపర గల్గియున్న కాలంబునందెట్టిసంతుష్టికొనఁగుచున్నదో కాలాంతరంబుననఁగాఁ దదుత్తరక్షణమందట్టి సంతుష్టికొనఁగదు. అనఁగా వాంఛగల్గిన క్షణికకాలమందైన సంతుష్టి యావస్తువుప్రాప్తించినపుడాయుత్తరక్షణమందుఁ గలుగదని తాత్పర్యము. అట్లు కావున నట్టిక్షణికసుఖంబునందుఁ దెలివియని బాలుఁడాసక్తినిబొందుచున్నాఁడు గాని తెలివిగలయతఁడుం డాసక్తినిబొందఁడు. మఱియు నాక్షణికసుఖంబైనను కల్పితంబుగాని వాస్తవంబుగాదు. ఎందువలననంటే వాంఛపుట్టిన క్షణమందెట్టి సంతుష్టిగల్గినదో దానికి వాంఛయే కారణంబగుచున్నది అనఁగా వాంఛగల్గిన సంతుష్టియుండుచున్నది. వాంఛయే లేనిచో సంతుష్టియుండదని తాత్పర్యము.

అట్టివాంఛాస్ఫూర్తిసంతుష్టియొక్క స్వభావమే యంతవఱకుఁగలది అనఁగా క్షణమాత్రంబులో క్షీణయగుచున్నదని తాత్పర్యము. కావున క్షణికమైనట్టియు వాంఛవలన బుట్టినయాసుఖమందువాంఛను విడుపుము. విషయంబులయందనాదరణచేయ్యవహరించుచున్న నీయాశ నిరాశత్వంబు నొందుగాక, అనఁగా రాఁగలవస్తువునందైన వాంఛవస్తుప్రాప్తిరహితయై ప్రయత్నరాహిత్యము నొందుఁగాకయని తాత్పర్యము. భావనయనఁగా విషయవాసనయు భావంబు నొందుగాక. మనస్సు నిర్వాసనమగుచున మనస్సు స్వరూపము నొందుగాక. అమనస్కమనఁగా సంకల్పరాహిత్యమని తాత్పర్యము. అందు

వలననీవు వాసనారహితంబులైనచక్షురాదీంద్రియంబులచే కార్యంబును జేయుచున్నప్పటికిని విక్షేప హేతువులైన వాతవర్షాదిశతంబులచేనాకాశమెట్లు వికారంబునొందదో అట్లుగా నీయంతఃకరణ యుండునవికారంబునొందవు.

చిత్తము యొక్క ఉన్మేషమనఁగానావిర్భవించుట యనఁగా చిత్తము కలిగియుండుట దేనిచే సంసారము కలిగియుండును. ఆచిత్తము యొక్క నిమేషమనగాఁ తిరోధానము యనఁగానాచిత్తము లీనమగుట చేసంసారముగూడలీనమగుచున్నది. కావున మనస్సును మున్ను చెప్పినట్లుగా వాసనానిరోధంబు వలననైనను వాయునిరోధంబువలననైనను లీనమగునట్లుగాఁజేయుము. ప్రాణవాయువు యొక్క చలనంబుచేతనునిరోధంబుచేతను సంసారముయొక్క ఉత్పత్తిలయంబులగుచున్నవి. అనఁగా ప్రాణవాయువుచలనంబువలన చిత్తచలనంబును గల్గుచున్నది. కావుననందువలన సంసారము గల్గుచున్నది. ఆప్రాణవాయువు యొక్క నిరోధంబువలన చిత్తమున్ను నిశ్చలత్వంబునొందుచున్నది కావుననందు వలన సంసారలయము నొందుచున్నదనియును తాత్పర్యము.

అట్లు కావునన్నా ప్రాణవాయువును వాయు నిరోధాభ్యాసమువలననైనను లేక ప్రకృష్టమైన యోగమనఁగా మనోనిరోధంబువలననైనను చలనరహితమైనదిగా జేయుము. అనఁగామనస్సు దేనిచే నిరోధింపబడుచున్నదో వాయువున్ను దానిచేతనే నిరోధింపబడుచున్నదని చెప్పబడినట్లుగా మనో నిరోధము ప్రాణనిరోధమునకు హేతువగుచున్నదని తాత్పర్యము. దౌర్ఘ్యమనఁగా నజ్ఞానముదాని యొక్కయున్మేషమనగా వృద్ధియు నిమేషమనఁగా క్షయము ఆయజ్ఞానము యొక్క వృద్ధి క్షయంబుల వల్లకర్మలయొక్క ఉత్పత్తిలయంబులగుచున్నవి. కావుననాదౌర్ఘ్యంబును గురూపదేశంబువలనను శాస్త్రార్థమననంబువలనను సత్సంగమమువలనను పురుషప్రయత్న బలంబువలనను లీనమైనదిగా చేయుము. అనఁగానజ్ఞానమువలన కర్మంబులున్ను అందువలన సంసారమున్ను వృద్ధిబొందుచున్నవి. ఏయజ్ఞానమనఁగా స్వస్వరూపము తెలియకపోవడమేదిగలదో అందువలన అన్యథాజ్ఞానమనఁగా తాను గాని దేహము తానన్న జ్ఞానము అందువలన రాగద్వేషంబులు వానివలనపుణ్యపాపరూపమైన ప్రవృత్తి యనఁగాకర్మము, అందువలన జన్మజరాది దుఃఖమయమయిన సంసారము గల్గుచున్నది.

కావున నాయజ్ఞానమును గురుశాస్త్రాదులచే నష్టమగునట్లు చేయుమని తాత్పర్యము. చిత్తము బహిర్ముఖస్ఫూర్తిలేనిసంవిన్మాత్రంబుచేతనైనను వాయునిరోధంబుచేతనైనను చిత్తరాహిత్య మనఁగా నిర్వికల్పత్వంబును బొందుచున్నది. అట్టిచిత్తరాహిత్యమే పరమపదము అనఁగా ఘట పటాది స్ఫూర్తిరహితమైన నిర్వికల్పకజ్ఞానము ముక్తియని తాత్పర్యము. ఇష్టమైన దృశ్యవస్తువులకు చక్షురాదీంద్రియములతో సంబంధము గలిగినప్పుడు పరమార్థస్వరూపుడైన తనయందు సంభూత మైన యేసుఖముగల్గుచున్నదో అట్టిసంబంధమును విడిచిపెట్టి కేవలపారమార్థిక సుఖస్వ రూపమునే నిరంతరము ననుసంధానము చేయుటయే బ్రహ్మదృష్టివలన మనోలయమగు చున్నది.

అట్టిచిత్తలయముచేతనే కైవల్య సుఖింపబడుచున్నది. ఏసుఖమందుచిత్తమనఁగా సంకల్ప వికల్పాదిచిత్తవృత్తులువిరమించునో అదిఅకృత్రిమమైన సుఖముఅనఁగా నిరతిశయానంద స్వరూపమై

నై[illegible]ఖంబని తాత్పర్యము. అట్టిసుఖము నిత్యమగుటచేతను నిరతిశయమనఁగా [illegible] మైనదివిశేషమగుటచేతను [illegible]యాస్తమయంబులను బొందదు.

ఓశ్రీరామచంద్రా! జ్ఞానికిచిత్తలయంబు గానట్లయితే జీవన్ముక్తి యెట్లగుచున్నదంటివేని వినుము. జ్ఞానియొక్కచిత్తము చిత్తమనఁబడదు. మఱియేమనఁగా సత్త్వమనఁబడుచున్నది. బ్రహ్మంబే యగునని తాత్పర్యము. ఎందువలననంటె నానావిధములయిన కామము సంకల్పము మొదలైన యర్థంబులచే బ్రహ్మంబుకన్న వేఱుగానుండదు గనుక చిత్తమనఁబడదు. అనఁగా నానాసంకల్ప[illegible] సర్గమును బొందిన యజ్ఞాని చిత్తమే చిత్తమనఁబడుచున్నది. జ్ఞానిచిత్తమైతే తామ్రము[illegible] వలనను సువర్ణమైనట్టుగా పరిపూర్ణబ్రహ్మజ్ఞానముకన్న భిన్నము గానిదగుచు బ్రహ్మమే యగుచున్నది. కావున నజ్ఞానిచిత్తము అనర్థంబుల నొందుచున్నదని జ్ఞానిచిత్తము సత్త్వరూపమగుచున్నదనియర్థము. చిత్తము జగత్స్థితియందు కొంచము కాలము విహరించి తరువాత నవస్థ[illegible] మనసాదిక్రమంబున సమాహితస్థితిమగుచుండఁగా చిత్త్వమనఁగా చిత్స్వరూపమును బొందుచున్నది.

పిమ్మట తుర్యాతీతస్థితియగుచున్నది. అనఁగా [illegible] సమాధియందు [illegible] యున్నప్పుడు [illegible] సమాధ్యవస్థ తుర్యమనఁబడుచున్నది. ఎల్లప్పుడు సమాధికి విరామముండఁగా [illegible] తుర్యసంజ్ఞ లేదని తాత్పర్యము.

సర్వాత్మకమైన బ్రహ్మమెుక్కటియే బహువిధంబులైన [illegible] ఘటపటాదిరూపములననేక ప్రకారంబులుగా [illegible] వ్యాపించియున్నది గాని యాబ్రహ్మంబుకన్న వేఱుగా చిత్తాదికంబులెంచు[illegible] లేవు. తోఁచుచున్న వ్యోమాదుల [illegible]ంబును లేదు.

ఇట్లు తోఁచుచున్న వస్తువులకు మిథ్యాత్వమెట్లంటివేని స్వప్నావస్థయందు చితమునఁ దోఁచు చున్న వస్తువులు వాస్తవంబులు గానట్లు [illegible] అట్లుగానే [illegible] మిథ్యయే యగుచున్నది. ఈవిషయంబున బోధగాంచుటకు మిక్కిలి యాశ్చర్యకరం[illegible] [illegible]రమ్యంబును అపూర్వంబునైన యొకకథను సంక్షేపంబుగాఁ జెప్పెదవినుము.

[illegible] వేలయోజనంబుల విస్తారముగలదై [illegible] బహువిధములగు [illegible] [illegible] (అనఁగా జరామరణంబులు లేనిదని తాత్పర్యము.) [illegible]ంచుచున్న [illegible] అనఁగా నంతర్గతమైన సర్వార్థంబులుగల బ్రహ్మంబు[illegible] [illegible] ఇదిచిరకాలమునుండియున్నదై [illegible] [illegible] మహాప్రళయ[illegible] [illegible] [illegible] యున్నదగుటచే [illegible] [illegible] కారణమగుటచే సకల [illegible] మూలమయినదయి యొప్పుచున్నది

అట్టిబిల్వఫలసమీపమందు ఎంతగొప్ప బ్రహ్మాండములైనను సర్వతమసమీపమందున్న సర్షపాలవలెనే యున్నవి. ఆబిల్వఫలము నిత్యముగుటవలన ఎప్పుడున్ను పరిపాకమును పొందంబులను బొందదు.

ఎంతపరిపక్వమయినను ముదిమినిఁ బొందదు. పరమపురుషార్థరూపమయిన మోక్షస్వరూపము కుట వలన సమస్తఫలంబులకు సారమయిన యీప్రకృతపు బిల్వఫలంబునకు [illegible] ఫలంబులోనున్న సారమయియున్నది. అనఁగా బ్రహ్మము జ్ఞానమే సారంబుగాఁగలదని తాత్పర్యము. అట్టిసద్రూపంబయినమహాబిల్వఫలంబున సారమయంబగు [illegible] చిదయంశము జ్ఞానరూపంబుగా నున్నట్టియు బహువిధవస్తురూపములచే పరిణమించినదిగా స్ఫురించుచున్న జ్ఞానశక్తిచే సమయయిన సద్రూపంబున నీ ప్రత్యక్షమాణ ప్రకారంబుగా సృజించుచున్న సృష్టి [illegible] చేయఁబడినది. ఇట్లు ఇదియనంతంబగు వ్యోమంబనియు నిదికాలసంబంధమయిన మహాకాశమనియు నిది జగత్తును తన యందుఁ నియమించుటయందు ఉద్యుక్తమయిన నియతియనియు నిదినానాస్వభావంబులు గల క్రియాశక్తియనియు నిది బ్రహ్మాండమంటపంబనియు నిదిదిక్కులనియు విభజనలనియు నానావిధంబుగా సృజించుచున్న దృష్టి పొడముచుండెనని యోజింగుమని పల్కుచున్న శ్రీవసిష్ఠుంగాంచి రఘుకులతిలకుండగు శ్రీరామచంద్రుండిట్లనియె.

ఓ భగవంతా! సర్వసారజ్ఞ! చిద్ఘనంబయిన మహాబిల్వఫలరూపంబుగా చెప్పఁబడినదని నాకుఁదోఁచుచున్నది. అహంకారప్రసక్తిరహితమయినట్టియు విస్తారమయినయీ నిఖిలజగంబును చిద్రూపమయిన మజ్జాస్వరూపమయినది. [illegible] సిద్ధస్థితిచే [illegible] మొదలయినవారియొక్క స్థితియెట్లుగా నీబ్రహ్మాండమునకు [illegible] మజ్జాస్వరూపమయినదో అట్లుగానే యీబ్రహ్మాండాదిజగత్తు [illegible] మజ్జాస్వరూపమయినది.

సర్వం. ఇది శ్రీదూర్వాసాన్వయపారావారసముద్ర శ్రీ [illegible] నారాయణశాస్త్రి పుత్ర
[illegible] శ్రీసుందరరామశాస్త్రి [illegible] సూర్యనారాయణనామ
ధేయవిరచితంబగు [illegible]
వాల్మీకి మహావసిష్ఠరామాయణ వచనకావ్యమున
నిర్వాణప్రకరణంబున బిల్వ [illegible]
[illegible]
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

వచన కావ్యము.

మహాశిలాఖ్యానము.

ముందు అంతరమందు భావింపఁబడిన [illegible] పదార్థంబులు గల్గినట్టియు, నద్వితీయంబైన చైతన్యంబు శిలాశకలంబుగాఁ జెప్పఁబడియె. ఇప్పుడు విచిత్రమైన జగంబు కెడి బహువిచిత్రముగా నున్న స్పష్టికి సత్యం[illegible] గల్గినట్టియు, [illegible]హితమైనట్టియు ఘనీభూతంబైన [illegible] శిలగా [illegible] నుపక్రమించి శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! ముఖజితపూర్ణచంద్రా! సద్గుణసాంద్రా! పూర్వమందు వినఁబడినట్టియు సంసారవలన నాశ్చర్యకరంబైనట్టియు నాచేఁ జెప్పఁబడుచున్నట్టియు రమ్యంబైన యీ యాఖ్యాయికను వినుము. మిక్కిలి రమ్యమైనట్టియు (అనఁగా మిక్కిలి ప్రేమాస్పదమైనదని తాత్పర్యము) స్పష్టమైనట్టియు, స్వయంప్రకాశమానమైన దనుట. [illegible] గల్గిన [illegible], [illegible] మిక్కిలి విస్తారమయినట్టియు, [illegible] [illegible]. [illegible]మయినట్టియు, [illegible] లేనట్టియు, [illegible] లేదనుట.

[illegible] అనుచున్నాఁడు. [illegible] తన స్వాతంత్ర్యమయిన మహిమయందే తానున్నదని తాత్పర్యము. అట్టి [illegible] [illegible] నట్టియు [illegible] బహు పద్మంబులు [illegible]. అనఁగా ముకుళీభావ వికాసములను బొందుటవలనను జీవులనేడు [illegible] [illegible] [illegible] ముల్లెభువనంబులని తాత్పర్యము.

ఆపద్మంబులలోఁ గొన్ని పరస్పర సంబంధము గలవియుఁ గొన్ని సంబంధము లేనివియు, గొన్ని యూర్ధ్వ [illegible]బులును (అనఁగా మహా [illegible] లోకంబులు [illegible] ముఖ [illegible] నాశ్రయించినవని తాత్పర్యము.) కొన్ని [illegible] లేనివియుననఁగా ([illegible] లోకాదులు నిత్యంబులని తాత్పర్యము) ఇతరంబులైన కొన్ని [illegible] ంబులు అనఁగా [illegible] ంచుచున్న [illegible] కొన్ని భువనంబులు నిలువక [illegible] వని తాత్పర్యము. ఇట్టి భువనంబులు [illegible] యుంచున్నవని తాత్పర్యము. మఱియు [illegible] [illegible] [illegible] [illegible] శంఖంబులును చక్రంబులునున్నవి.

[illegible] నక్షత్ర తారాగ్రహ [illegible] రూపంబులైన [illegible] దలంబులని తాత్పర్యము

సముద్రంబునకు నల్లనైన యంతరిక్షమందున్న శంఖసమూహంబులనక్షత్రంబులు కాంచుచున్నందున శంఖంబులని చెప్పఁబడెను. చక్రంబులనఁగా చక్రంబులయొక్క అంచులవలె ప్రకాశించుచున్న సముద్రంబులతోఁ గూడుకొన్నట్టియుఁ జక్రాకారంబులయినద్వీపంబులని తాత్పర్యము.

అనియిట్లు వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియె. ఓ మహాత్మ! నీవాక్యము సత్యమయినది నీచేఁ జెప్పఁబడిన యీ మహాశిల శ్రీహరికి స్థానమయిన సాలగ్రామ మహాశిలయని నాచేత నూహింపఁబడినదని పలుకఁగా శ్రీవసిష్ఠుఁ డిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! యిప్పుడు నాచేఁ జెప్పఁబడిన శిలసాలగ్రామ శిలగాదు. ఈయాశిలయందులోపల జగత్స్థితి గల్గుచున్నదో దట్టముగుటయు నేకస్వరూపమగుటయు మొదలగువాని యొక్క సామర్థ్యంబు వలన శిలతో సమానమగుటవలన నీచిత్తు శిలగాఁ జెప్పఁబడినది.

మఱియు రంధ్రములేక యాకారము గలదైనప్పటికి మిక్కిలిదట్టమయినప్పటికి యాచిత్తు లోపల నాకాశంబున విస్తారమయిన వాయువులున్నట్టుగా జగజ్జాలంబున్నది. అనఁగా నీజగద్వ్యాదము లాచిత్తుకన్న వేఱుగా లేనందున రంధ్రములేదనుటకు నెన్ని దట్టమగుటకు నెన్ని విరోధము లేదని తాత్పర్యము. భూమ్యాకాశ వాయువులును పర్వతంబులును నదులును దిక్కులును శిలయందున్నప్పటికి నాశిలచిప్పటనయిన నెంతమాత్రమయినను రంధ్రము గలదిగాదు. అనఁగా నంతరిక్షాదులాశిలకంటె భిన్నమయినవిగావని తాత్పర్యము.

శంఖపద్మాదులెన్ని లిఖించినప్పటికి యీపాషాణమెట్లు వేఱుగాదో అట్లుగానే భూతభవిష్యద్వర్తమాన రూపమయినట్టియు, బహువిచిత్రమయిన చిచ్ఛిలాస్వరూపమయిన లోకమ్ములు స్వకీయమయిన ప్రకృతికంటె భిన్నముగాదు. అనఁగా శిలాస్వరూపమయియున్నది గనుక ఆశిలామయత్వమును విడువదని తాత్పర్యము-

మఱియు నెట్లుగా లోపలనున్న శంఖపద్మాది శిలామయరేఖలన్ని వేఱుగ శిల నానారూపంబులుగా దోఁచుచున్నప్పటికి వాస్తవంబుగా నొక్కటియుండఁగానే యెట్లున్నదో అట్లుగానే చిత్తు అట్టి భేదంబులుగల జగంబుగల్పనముగలదయినప్పటికి యేకపిండత్వంబును విడువదు. శిలయందు మరదియింపఁబడినపద్మంబు శిలామయంబగుటవలన నెట్లుగా శిలకంటె భిన్నము గాదో అట్లుగానే చిత్తునందు కల్పింపఁబడిన సృష్టియు చిన్మయమేయగుటవలన చిత్తుకంటె భిన్నము గాదు. శిలయందు మరదియింపఁబడిన పద్మరేఖాదికమున్ను మిరపకాయలోనున్న కారము స్వాభావికమైనందున నెట్లుగా నుదయించదో స్వరూపమున్నంతవఱకు నశించనందున నెట్లుగాన నశించదో చిత్తునందు సృష్టియు నట్లుగానే యున్నది.

గర్భిణీస్త్రీగర్భమునందర్భకం డెట్లుండునో బీజసలంబులోగుంజెట్లుగానున్నదో అనంతమైన వికారములతోఁ గూడిన బ్రహ్మాండమండలంబునట్లుగానే చిత్తులోనున్నది. చక్రపద్మాదిరూపకమయిన రేఖలయొక్క యుదయంబున సుషుప్తివలె నిశ్చలమయిన యవస్థచే నెట్లున్నదో జగదావలియును ట్లుగానే సుషుప్తావస్థచే చిత్తులోపలనున్నది. సత్తాస్వరూపమయిన బ్రహ్మంబు ఏదేశంబున నేమి రూపము గలదయి యెట్లున్నదో అప్పటనావస్తువు చిత్రకారంబుగాఁ బొడఁగనుచున్నది.

అందువలన సర్వంబును బ్రహ్మంబయి సుషుప్త్యావస్థయందున్నట్లు నిర్వికారంబుగానున్నది అవఁగా బ్రహ్మంబు సర్వాత్మకంబగుటవలనను సత్యసంకల్పం బగుటవలనను సంకల్పానుసారంబుగా నానారూపంబుగా నుండుటయు క్తమేయని తాత్పర్యము. విస్తారమయిన జన్మాదిషడ్భావవికారంబులచే వ్యక్తమయినట్టియు విస్తారమయిన యేయీ జగద్భ్రమావ భ్రిమ గలదో అది శిలలోనున్న పద్మాదులువలె సుషుప్తమయిన బ్రహ్మంబేయని గుర్తెరుంగుము. ప్రశాంతమయినట్టియు సమంబైనట్టియు జ్ఞానసాంద్రంబయిన బ్రహ్మంబునందే ప్రకాశంబుగా దోఁచుచున్న జగద్విలాసము శిలలోపద్మంబువలె సుషుప్త్యావస్థనొంది యుండెడి బ్రహ్మంబేయగును. చూడఁబడుచున్న సర్గావస్థలు నిష్ప్రమాణంబులు గావున నొకప్పుడును వాస్తవస్వరూపంబు నొందవని గ్రహింపుము.

గద్య॥ ఇతి శ్రీమదార్వాసాన్వయ సారసమిత్ర శ్రీవేంకటనారాయణ శాస్త్రిపుత్త్ర
తత్సదృత్తు శ్రీసుందరరామ శాస్త్రిభ్రాతృ సూర్యనారాయణసోమ
యాజినామధేయ విరచితంబగు సంసారతరణి విర
ణమను వాల్మీకీయ వాసిష్ఠ రామాయణ
వచనకావ్యంబున నిర్వాణ ప్రకరణ
మందు మహశిలోపాఖ్యానంబను
ముప్పదిరెండవ సర్గము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

ఉపశమన ప్రకరణము.

అర్జునోపాఖ్యానము.

పూర్వము విచిత్రమయినట్టి సకలంబైన రసంబుగల చిత్రశిలగా రూపింపబడినది. ఇట్టి దృశ్యంబును బ్రహ్మాదులయినను వివేకవంతులకు యుద్ధాదులుగూడ చిత్తశాంతికి బాధకంబుగా నుండవనియుఁ దెలుపుటకై యర్జునోపాఖ్యానమును వర్ణింప నుద్యోగించిన శ్రీవసిష్ఠుండు శ్రీరాఘవునకుఁ జెప్పెను.

ఓ మహానుభావా! తెలియఁదగినవన్నియుఁ దెలియఁబడెను. చూడఁదగినవన్నియుఁ జూడఁబడెను. అట్లయినను తిరుగబోధాభివృద్ధికొఱకు లీల చేసెదను. ఎట్టి జగత్సామ్రాజ్యంబులు నిర్మించు మహిమగలిగినట్టియు, దర్పణంబువలె నిర్మలంబయిన పుర్యష్టకము యొక్క రూపు తెల్పెదను. దానిని దెలుపవలయునని విన్నవించఁగా విని శ్రీవసిష్ఠుండిట్లనియె.

పుర్యష్టకస్వరూపము.

ఓ శ్రీరామచంద్రా! ఆద్యంతరహితమయినట్టియు, జగంబులకు బీజంబైనట్టియు, నిరామయంబైన బ్రహ్మము చేతనయనఁగా నభిన్నతోఁ గూడి జీవనఁబడుచున్నది. కేవలమై యభిమానంబువలన నహంకారమనఁబడుచున్నది. సంకల్పరూపమయిన మననమువలన మనఁబడుచున్నది. బోధనిశ్చయ వ్యాపారంబువల్ల బుద్ధియనఁబడుచున్నది.

ఇంద్రియమనఁగా నాత్మ. ఆయింద్రియాంచేఁ జూడఁబడునట్టి నయాత్మ సంబంధమయిన దర్శనాది వ్యాపారంబులను చేయుటవల్లను ఇంద్రియమనఁబడుచున్నది. దేహరూపభావనచే దేహమనుచున్నది. ఘటరూపభావనచే ఘటమగుచున్నది. ఈ ప్రకారమైన స్వరూపముగల యీయాత్మ చేతత్త్వజ్ఞులచేఁ బుర్యష్టకంబని చెప్పఁబడుచున్నది.

ఓ శ్రీరామచంద్రా! ఆపుర్యష్టకము యొక్క లక్షణమును జెప్పెద నాకర్ణింపుము. అహంకారాంశంబునగు జ్ఞానకర్మేంద్రియంబులతోఁ గూడినట్టియు బుద్ధిబీజములతోఁ గూడినట్టియు నిట్లు వ్యాపించుచున్న శరీరంబునకెల్ల భూతంబులయొక్క స్పర్శనంబున నుండునది పుర్యష్టకంబన

బడుచున్నది అని యీ ప్రకారంబుగా బార్యంబునకు జెప్పెను. ఇప్పుడు మరియొక విధంబుగా జెప్పబడును.

నేను జ్ఞాతననియు, కర్తననియు, భోక్తననియు, సాక్షిననియు నీ మొదలగునటువంటి యభిమానంబు గలిగియున్న స్వరూపము ఆ తెలివిచే జీవుడనబడుచున్నది. అట్టి సంవిత్స్వరూపమే పురుషుని మనంబగుచున్నది. అనగా సంసారకారణమగు ప్రతిఫలించినట్టియు, కర్తృత్వ భోక్తృత్వాద్యభిమానములు గల తెలివియే జీవుడను పురుషుడని తాత్పర్యము.

మరియు పురుషులు [illegible] యసత్యమయిన స్వప్నము వలన మరియొక స్వప్నంబును పొందుచున్నట్లు [illegible] యీ జగంబును జూచుచున్నారు. ఓ శ్రీరామచంద్రా! ఇట్లు స్వప్నంబునకు [illegible] ప్రపంచము [illegible] మిథ్యాత్వంబును నిశ్చయించుకొని [illegible] అసంగంబు [illegible] యనిన [illegible] చెప్పు [illegible] శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ పుండరీకాక్షా! మహాబాహుండా! [illegible] జెప్పెదను [illegible] ఆకర్ణింపుము.

[illegible] యున యజ్ఞము [illegible] తన [illegible] భయంబు లేకుండ సుఖంబుగా [illegible] [illegible] చుమని వసిష్ఠమహామునిపలుకగా శ్రీరామభద్రుండిట్లనియె. ఓ బ్రహ్మస్వరూపా! [illegible] యజ్ఞము [illegible] పుట్టిగలదు అతని [illegible] కథ [illegible] యడుగగా శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! భగవంతుడగు [illegible] సదుపుచుండగా [illegible] [illegible] పాపముగల్గియున్న [illegible] పాపనివృత్తికొఱకు తపస్సును జేయుచున్నాడు. [illegible] సంవత్సరంబులు తపస్సును జేయుచున్నాడు. ఒకప్పుడు [illegible] సంవత్సరంబులును ఒకప్పుడు సంవత్సరంబులును మఱియొకప్పుడు [illegible] సంవత్సరంబులను యిట్లు బహుకాలము [illegible] ప్రకారంబులుగా [illegible] తపస్సు జేయుచున్నాడు. [illegible] నిష్ఠ [illegible] [illegible] యుండగా జగజ్జాలంబు [illegible].

[illegible]

వ్యాప్తమయి యుండగుచున్నట్టి భారంబుచే పీడింపఁబడియున్నదై యాభారమును హరింపుటకయి శ్రీహరి ని శరణముఁబొందగలదు. ఆహరియు రెండు శరీరములను ధరించి భూమియందవతరింపఁగలఁడు.

అందు వసుదేవపుత్రుఁడయిన వాసుదేవుఁడనెడి శరీర మొకటి. పాండుపుత్రుఁడయిన యర్జునుఁడను శరీరము రెండవది, యీశరీరములలోఁ గూడియున్నట్టి నాయర్జునుని సకలబంధువులు ధృతరాష్ట్రపుత్త్రులయిన దుర్యోధనాదులతోఁ గూడుకొని యత్యంత పాపులయిన యీదుష్ట్య ముతో నాయర్జునునితో యుద్ధము సేయుటకయి రాఁగలరు. అయర్జునుఁడు మరణమొందుచున్నట్టి లయినతన సకలబంధువులను చూచి విషాదంబు పొందఁగా వాసుదేవుఁడై యుద్ధప్రయత్నము మాన్ని చేయఁగా నప్పుడు పవిత్రమైన భూభారహరణ రూపమగు యుద్ధకార్యసిద్ధికొఱకు శ్రీహరి జ్ఞానవంతమయిన శ్రీకృష్ణ రూపమయిన దేహముచే నర్జున రూపమయిన దేహంబును యుక్తులచే బోధింపఁగలఁడు.

ఎట్లనఁగ శోకంబువల్ల గల్గిన క్లైబ్యంబును పోగొట్టుటకు ఓరాజసింహా యని పిలిచి యీయాత్మ వల్ల నీవజుండవును నిత్యుండవును నిరామయుండవు ననఁగా నాధివ్యాధులు లేని వాఁడవు నైతివో అందువల్ల నీస్వరూపమును దేహవ్యతిరిక్తంబు ననంతంబు నద్వితీయంబు నాదిమధ్యాంతరహితంబును జ్ఞానమయస్వరూపంబుచే వ్యాప్తంబును నిర్లేపంబు నగు నాత్మనుగా నాలోచింపుము. దేహవ్యతిరిక్తమైన యీయాత్మ దేహధర్మములయిన జననమరణాదులు లేనిదగుట నెప్పుడును జననమొందదు. ఒకప్పుడును మృతినిబొందదు. ఈయాత్మ భవనక్రియననుభవించి అనఁగా కలిగి తిరిగి భవన క్రియారహితముయినది కాదు అనఁగాఁ గలుగనిది కాదు.

మఱియు నీయాత్మ భవనరహితమైనదయి యనఁగా కలుగనిదయి తిరిగి అయ్యెది కాదు. అనఁగా కలుగునది కాదు అని యిట్లు రెండు విధంబులుగా యోచింపవలయును దీని భావమేమంటే ఎందువల్ల నీయాత్మయున్న గల్గినట్టియు ఘటాదులవలె కలుగఁబోవునది కాదో యాకారణంబువలన వృద్ధిబొందునది కాదు. మఱియు వికారణంబువలన ముసలి కలుగక తిరుగ కాలాంతరంబునఁ గ్షీణియు గాకుండునట్టి యాకారణంబులచే పుట్టుక లేనిది కాదు.

ఇట్లాత్మ జననరహితంబై నిత్యమై యనుకొనుచున్నదియు వృద్ధిరహితమై శరీరము నశించి నప్పటికి తాను నశించక ప్రకాశించుచున్నది. అనఁగా పుట్టుటయు నుండుటయు వృద్ధియు పరిణమించుటయు క్షీణించుటయు నశించుటయు నను షడ్భావవికారములును లేనిదని తాత్పర్యము. ఓధనంజయా నీవియుయాత్మ నవినాశియు నమ్ముకొని నీవే యోగశాస్త్రము సంగము నుండి యనఁగా నీశ్వరానుగ్రహంబు వలన నీఫలంబు నాకుకలుగుఁగాక యనుచు విడిచియని తాత్పర్యము.

ఈశ్వరారాధనగొఱకు కర్మంబులు గావింపుము. బ్రహ్మార్పణము చేయఁబడినట్టి కర్మములుగల నీబుద్ధియస్మింతకు సకలమైన సుఖాఖర్మంబులు

దెవ్వై రాగమయులకైన సర్వభూతములయందు నలంకరింపఁబడిన శాంతిముగల వాఁడనగుచు నెవ్వ డుండునో? సత్యస్వరూపమైన సర్వసంకల్పములుగల వాఁడవై సర్వసముఁడవై శాంతమనస్సుగలవాఁడవై మననస్వభావముగలవాఁడవై సర్వకర్మఫలత్యాగరూపమైన సన్న్యాసయోగముతోఁ గూడినట్టి అంతఃకరణముగలవాఁడవై సర్వకర్మములను చేయుచున్నప్పటికి ముక్తమైనమతిగలవాఁడవై యున్నాయు నిట్లు భగవంతుండగు శ్రీకృష్ణుఁడు అర్జునునకు గీతయందు చెప్పియుండిరి. శ్రీభగవంతుఁడు సంగత్యాగంబు నకును బ్రహ్మార్పణంబునకును ఈశ్వరార్పణంబునకును సన్న్యాసంబునకును జ్ఞానయోగం బునకును విభాగమెట్టిదో మహాబాహూ నివృత్తిలో అది తాని వానస్థియమే యుననిశ్చయంగా శ్రీభగవంతుండిట్లనెను.

సంగత్యాగ - బ్రహ్మార్పణ - ఈశ్వరార్పణ - సన్న్యాస జ్ఞానయోగంబుల విభాగము.

సర్వసంకల్పములయొక్క శాంతిగలుగుటవలన ఘనవాసనలయొక్క ప్రశాంతిగలిగినట్టియు ఫలమువల్ల చేయునట్టి యీ సనుభావింపఁదగినరూపము లేనట్టియు విశుద్ధమైన చిన్మాత్రంబేదిగలదో అది నేమేపగబ్రహ్మంబనుదురు. అట్టి బ్రహ్మప్రాప్తి యనుక్రమమున నదివ్యాసనాదిరూపమైన వేప్రయత్నముగలదో అజ్ఞానహేతువగుట వలనను సమాధిహేతువగుట వలననుదానినే బుధులు జ్ఞానమనియు యోగమనియుఁ జెప్పుదురు. ప్రతిదృశ్యమానమైన యీ సర్వజగంబు బ్రహ్మంబనియు నా బ్రహ్మంబే నేననియును తెలుసుకొనుట యేదిగలదో అదియే బ్రహ్మార్పణ మనఁబడును. నే గావునను సకలకర్మంబులయొక్క రాగల ఫలములను విడుచుటయే సన్న్యాసమనఁబడును. సంకల్పజాలముయొక్క త్యాగమే సంగమనఁబడును. సకలసంకల్పవికల్ప జాలములయొక్క శేషసంప్రాప్తి రహితముగా నీశ్వరునియొక్క యేకత్వ భావనమనఁగా నీశ్వరుఁడొక్కఁడే సర్వాంతర్యామియై అనూహ్యకారము గాఁ బ్రవర్తింపఁ జేయుచున్నందున నిసకలవ్యవహారము నా యీశ్వరవిలాసము యనియు తన్మయుఁడుగా భావించుచు సర్వవ్యవహారమును నాయీశ్వరునకు సమర్పించుటయే యీశ్వరార్పణ మనఁబడును.

కాలమునెల్లప్పుడును నాయందు మనస్సుగలవాఁడవగుచు నాయందు ప్రేమరూపభక్తి గలవాఁడవగుము మిక్కిలి యోగస్థుఁడవై సకలయజ్ఞంబులను నాకొఱకుఁ జేయుము నన్ను గురించి నిర్వికారము నమస్కరింపుము నిష్కామముగా నాయందు నిరంతరము మత్పరుండవై యుంటివేనిని నన్ను పొందుదువు. నాకు సామాన్యంబనియు చరమంబనియు రెండురూపంబులుగలవు. అందు కరచరణాద్యవయవంబులతోఁగూడి శంఖచక్రగదాపద్మంబులను ధరించియుండు రూపము గల రూపము సామాన్యంబనియు నాద్యంతములు లేనట్టియు ఏకమైనట్టియు అనామయమైన నా రూపంబు బ్రహ్మంబనియు పరమాత్మయనియు నీమొదలైన శబ్దములచే చెప్పఁబడుచున్నదో

అతినిరాకారమైన నాయొక్క పరమస్వరూపంబునియు గుర్తెఱుఁగుము. ఎంతవఱకును నీవు క్రమబద్ధుఁడవై యాత్మను గుర్తెఱుఁగఁజాలక యున్నావో అదివఱకును నాలుగుభుజంబులుగల్గి శంఖచక్రాదులను ధరించిన ఈసామాన్యాకృతియందు పూర్వోక్తప్రకారము దేవపూజాపరుండవు గమ్ము.

ఇట్టి సగుణోపాసనయొక్క బలముచే క్రమంబుగ చిత్తశుద్ధిద్వారా ప్రబుద్ధుఁడవై యేది కాలకిలోని తెలుఁగ జన్మాబన్నాండవో అట్టి ఆద్యంత రహితమైనట్టియు నుపాసన చేయుఁదగిన మాయొక్క తత్పదలక్ష్యమైన పరస్వరూపంబును బొందఁగలవు. అనఁగా మాయొక్క సాకారమైన రూపముయొక్క ఉపాసనచే క్రమంబుగా చిత్తశుద్ధిద్వారా పరబ్రహ్మస్వరూపముయొక్క ఉపాసనయున్న అందువలన నఁగా నద్వితీయరూపోపాసనవల్ల కైవల్యంబును సిద్ధించుచున్నదని తాత్పర్యము. మానమనఁగా శరీరాభిమానము అహంకారమనుట మోహమనఁగా తన్నిమిత్తంబైన యజ్ఞానము అట్టి యభిమానాజ్ఞానంబులు లేనట్టియు -జయింపఁబడిన సంగదోషముగల్గినట్టియు నాత్మానుసంధాననిరతులైనట్టియు నందువలన మళ్ళిపోయిన కామముగల్గినట్టియు, సుఖదుఃఖసంజ్ఞగల ద్వంద్వములచే విడువఁబడినట్టియు విద్వాంసులవ్యయమైన తత్పదంబును బొందుచున్నారు. ఎవనియొక్క సకలారంభములు కామముతోను సంకల్పములోను విడువఁబడుచున్నవో జ్ఞానాగ్నిచే దహింపఁబడిన కర్మములుగలవానిని పండితునిగా బుధులనుచున్నారు.

కావున సుఖదుఃఖాది ద్వంద్వరహితుఁడవై నిత్యము సత్వగుణనిష్ఠుఁడవై నిర్యోగక్షేముఁడవనఁగా నిష్టప్రాప్తియందు ననిష్టపరిహారంబునందును ఉపేక్షగలవాఁడవై సుప్రమత్తచిత్తుఁడవై నిరంతరాత్మానుసంధానపరుండవై నైవాత్త ప్రాప్తమైనదాని ననువర్తించుచు భూతలంబునకు భూషణుండవు గమ్ము. ఓ యర్జున! వింధ్యగిరిని విగిపడినను ప్రళయవాయువు సరినను ఎట్టియాపదయుండయినను గురూపదేశంబువలనను శాస్త్రికములవలనను ప్రాప్తమైన మార్గమును క్షీణింపుచుండుట విడువఁగూడదు. వాసనలు జ్ఞానంబువలననే మిక్కిలి సత్తనొంది ప్రబలుచున్నవి. అట్టివాసనలాత్మజ్ఞానంబువలన విలయంబునొందుచున్నవి. ఓ శ్రీరామచంద్రా! లోకనాయకుండైన శ్రీకృష్ణుండిట్లానతిచ్చి క్షణమాత్రము మూరకుండఁగా నప్పాండుపుత్రుండగు నర్జునుండా లోకభర్తనాలోకించి పద్మమధ్యమునను్న తుమ్మెదవలెఁ బల్కుచున్నాఁడు. ఓ బ్రహ్మస్వరూపా. సూర్యునివలన ప్పిన్నిననివలె భగవంతుండవైన నీవాక్యంబుచే బోధింపఁబడిన నామనస్సు పోయినశోకభారముగలదయి మిక్కిలి ప్రకాశితనొందెనని పల్కఁగలఁడు. అని వాల్మీకమహాముని భారద్వాజునితో పల్కెను.

గద్యః ఇతి శ్రీమదార్వాసాన్వయ సారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్ర
తత్పద్భుత శ్రీసుందరరామశాస్త్రిచ్ఛాత్ర సూర్యనారాయణసోమ
యాజినామధేయ విరచితంబగు సంసారతరణి విత
రణమను వాల్మీకీయ వాసిష్ఠ రామాయణ
వచనకావ్యంబున నిర్వాణ ప్రకరణ
మందుయజ్ఞసూపాఖ్యానంబను
నూటపదిమూడవసర్గము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

వచనకావ్యము.

శతరుద్రాఖ్యాయిక.

మనస్సు వివేకవంతులకు యుద్ధాదులు గూడ చిత్తవిశ్రాంతికి బాధకములు గావని చెప్పఁబడెను. ఇట్టి జన్మపరంపరయు తనసంకల్పరూపమైన భ్రాంతిపరంపర మాత్రముచేతనే సిద్ధించుచున్నదని యెఱుఁగజేయుటకు దృష్టాంతముగా శతరుద్రోపాఖ్యాయికను జెప్పనుద్యోగించి శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! స్వల్పముగా మున నీకుఁ జెప్పెద ఒక యతీశ్వరుని వృత్తాంత రూపమైన శ్రేష్ఠమైన యితిహాసమును జెప్పెదనాకర్ణింపుమా! ఎట్లంటేని, సమాధియొక్క యభ్యాసము [illegible] యొక భిక్షువు గలఁడు. అతఁడు నిత్యము సమాధ్యభ్యాసము చేతనే దినములు గడుపుచుండెను.

సమాధ్యభ్యాసముచే నిర్మలమైన ఆయతిసత్తముని చిత్తము ఏదేది భావించుచున్నదో యాభావంబు [illegible] జలము తరంగత్వమును వలెఁ బొందుచున్నది. ఆభిక్షువొకనాఁడు సమాధినుండి లేచి యేకరీతిగానున్న బుద్ధిగలవాఁడై సుఖాసనంబున గూర్చుండి యొకానొక వ్యవహారక్రమంబు నాలోచించెను. ఇట్లాలోచించుచున్న యతనికి లీలార్థమై సామాన్యుఁడైన పామరజనుని యొక్క వ్యాపారమును భావించెదనని ప్రతిభయనఁగా ప్రజ్ఞావిశేషము స్వయముగాఁ గల్గెను.

ఇట్లు చింతించిన యతని చిత్తము [illegible] వశమున చలింపఁజేయఁబడినదగుచు పూర్వస్థితిని విడిచి [illegible] దర్పణాదిరూపత్వమును బొందినట్లుగా నతని చిత్తము చింతచేఁ జలింపఁజేయఁబడినదై అంతవలన పూర్వప్రస్థితిని విడుచుటయనఁగా పూర్వవాసనాత్యాగము విడిచి [illegible] అంతమాత్రముచేతనే చింతానుసారంబుగా పురుషాంతరాకారమును బొందెను. అట్టి చింతాకల్పితపురుషుఁడే గాకతాళీయన్యాయంబున దైవవశంబున జీవుఁడనిపేరుగలవాఁడై [illegible] కారణము లేకుండనే స్వయముగా నామధేయము కల్పింపఁబడెను. అట్టి జీవటుండను స్వప్నపురుషుఁడు స్వప్ననిర్మితంబైన యొకానొక పురవీథులందు విహరించెను. అనఁగా జీవటుండు [illegible] కల్పింపఁబడిన భిక్షువుయొక్క రూపంబు [illegible] యు స్వప్నపరంపర [illegible] అజీవటుండా పట్టణంబున తుమ్మెద మకరందంబును వలె [illegible] మద్యపానము చేసి [illegible] స్వప్నంబునందు వేదపాఠము [illegible]

చేత్రను సంతుష్టిగల బ్రాహ్మణశరీరంబును చిత్తంబునందొక దేశంబునుండి దేశాంతరంబును వలెం బొందెను.

ఆబ్రాహ్మణసత్తముం డొకప్పుడు దివసవ్యాపారంబు వల్లనైన యలసత్వ సమ్మతిను ఏకరూపత్వంబునువలె గాఢనిద్రమునొంది స్వప్నంబునందంతఃకరణమునందు కరితురగరథాది యుక్తమైనసేనయున్నె మనుమాలికతోఁగూడిన మండలాధిపత్యమును గాంచెను. కొంతకాలమునకు నామండలేశ్వరుం డొకప్పుడుత్తమభోజనంబులగావించి నిద్రించునపుడు స్వప్నంబున సకల దిక్పాలనునుబాలించుటకు సమర్థమైన చక్రవర్తిత్వము నొందెను. ఆచక్రవర్తియు స్వసవిత్తుండై సూర్యాస్తమయమైన పిమ్మట నిద్రించి స్వప్నంబున నంతఃకరణముచే ననందితురాలగు సురస్త్రీయగుటను గాంచెను. ఆసురాంగనయు నొకప్పుడు రతిశ్రాంతచేనై నిద్రించి స్వప్నంబున నతిచంచలంబైన యాడులేడియగుటం గాంచెను. చంచలనేత్రములు గలయాలేడియు నొకప్పుడు నిద్రించి స్వప్నంబున వృక్షాధ్యాసంబువలన లతయగుటను జూచెను.

ఎంతువలన గనంబడెనట్టివనంబడినాభావంబులయొక్క అతిశయమైన స్మరణమునకు నొప్పి తనుహేతువగుచున్నదో ఆసంస్కారమువలన తిర్యగ్జంతువులు చిత్తప్రభావంబువలన స్వప్నంబును జూచుచున్నవని తాత్పర్యము. ఫలపుష్పప్రవాళములచే నుల్లసిల్లుచున్న యాలతయు వనదేవతలయొక్క వనవిహారంబునందు లతాగృహంబువలె విలసిల్లుచుండెను. అట్టిలతయు విజనంబులోనున్న యంకురంబులో సమమైనట్టియు గాఢమైన తేయవస్తువుచే నద్భుతపఁబడిన యంతఃసమైన సమువేహాగ్ర విలసిల్లుచుండఁగా లతాస్వరూపమైన తనకువృక్షములయందు వేలుచుండుటను గాంచెను. ఇట్లుకొంతకాలము జాగ్రదవస్థయందుండి సకలజంతువులు నిమిరించుతరిని ఏ తెలివిగల్గుచున్నదో అనఁగా సుఖంబుగానిద్రించుచున్న సుఖమును తెలిసికొనుటకై యేతెలివిగలదో అట్టితెలివిచే నిద్రారూపమైన జడత్వమును బొంది స్వప్నమునందున్న తుమ్మెదనుగా జూచెను.

ఆతుమ్మెద పద్మంబునందానక్తిగలదై యొకపద్మపు సీగయందు నివసించెను. అనఁగా జడమతిగల్గినట్టియు రసమునకు లైయుండిన క్రిమికీటాదుల చిత్తమైనను ఒకానొకస్త్రీవ్యక్తి యందు దానక్తాంయుమన్నదని తాత్పర్యము. పిమ్మటయొకానొక యేనుఁగుపిల్ల యాపద్మినిని పెల్లగించుటకువచ్చి యాపద్మినితోఁగూడ నాతుమ్మెదను చూర్ణము జేసెను. అప్పుడాతుమ్మెదయు నాగజమందు దృష్టిగల్గి గజరూపంబును భావించుచుండుటచే మదగజంబుగాఁ దన్నుఁగాంచెను. ఆగజము ఒక రాజచే గాతలోఁ బడద్రోచి పట్టిబంధింపఁబడి శిక్షితంబైయిక్కడి మనోహరమైనదైయుండి ఒక మహాయుద్ధంబునందు సంహరింపఁబడి గండస్థలమందైన వ్యాసగంధంబుకో ఆశ వచ్చియున్న తుమ్మెదను భావించుచు మృతిఁబొందినందున తిరుగ తుమ్మెదయైపుట్టి పద్మినియందుండి మత్తియొక్కగజంబుచేఁ బద్మినితోఁగూడ చూర్ణము చేయఁబడును పార్శ్వమందున్న హంసను భావించినందున హంసయై పుట్టెను.

ఆహంస జహాయెునలంయంకు బుట్టును ఈ... బ్రహ్మదేవునకు వాహనమై రాజహంసయై పుట్టెను. ఒకానొకప్పు డారాజహంసయు రుద్రలోకంబునకేగి యామృత్యుంజయు

చి నేనసుఁడనయ్యెదనని దృఢంబుగా భావించి రుద్రరూపంబును బొంది స్వేచ్ఛాగామకలలో
కంబులు దిరుగుచు రుద్రపురము నొంది యచ్చటప్రమథులచే వర్ణింపఁబడుచున్న సుప్రసిద్ధమైనశివ
మాహాత్మ్యవర్ణనాములను వినుచు యథేచ్ఛముగా విహరించుచు రుద్రుఁడైన యాహంసనరోత్తము
మైనజ్ఞానసంస్కారముగలబుద్ధిచే పూర్వజన్మసంభూతమైన తనవృత్తాంతమంతయుఁ జూచెను.
జన్మాంతరంబులచేత నైన ఆవరణరహితమైన విజ్ఞానమే స్వరూపంబుగాఁగల భగవంతుండైన
యారుద్రుండు తనయొక్క నానావిధంబులైన స్వప్నంబులచేత నాశ్చర్యమునొంది యేకాంత
స్థలమందుండి స్వయముగా నిట్లనియె. ఈమాయమిథ్యాస్వరూపమయినప్పటికి మరుమరీచిక వలె
దృఢమయిన రూపముగలదై యీవిశ్వంబు మోహింపఁజేయుచున్నది. ఎంతచిత్రము?

అతివిచిత్రంబులైనట్టియు అనేకములైనసంసారమనే యరణ్యభూములయందుఁ దిరుగుచు
న్న నేను స్వీయుఁడయినను మాయామాత్రముయొక్క కల్పనచేత నేకజన్మంబుల నొందితిని. ఒకసర్గమం
దు జీవటుఁడ నైనాఁడనైతిని. మఱియొకజన్మంబున బ్రాహ్మణశ్రేష్ఠుఁడ నైతిని. ఇంకొకసర్గంబున
దురాజునైతిని. మఱియొకప్పుడు పద్మవనంబున తుమ్మెద నైతిని. పిమ్మట వింధ్యప్రాంతమునందు గజం
బైతిని. పిమ్మట హంసనైతిని. ఇట్లు యోనిశతంబులను బొందుచు నిప్పుడు రుద్రుండ నైతిని. ఇచ్చట
ననేకవర్షసహస్రంబులు బహుకల్పచతుర్యుగంబులును అనంతంబులైన దినంబులు చరితంబులుగ
జరిగెను. ఇప్పుడీయీసంసారంబులం జూచి వానికి జ్ఞానంబునొసంగి నాతోఁగూడ నేకీభవింపఁ జే
సెదనని యాలోచించి యారుద్రుండు విహరించుచు భిక్షువుని గ్రిందుచు శవము వలెనుండె నా-
యాసర్గంబునొంది యాభిక్షువును లేపి చిత్తంబులోను చైతన్యంబులోఁ గూర్చి గానా భిక్షువులే
చిత్తనభూమిను జ్ఞాపకముచేసికొని తన్ను రుద్రునిగాను జీవటాదిరూపునిగాను నెఱింగి జ్ఞానముయం
దగుటవలన నాశ్చర్యంబు నొందఁదగిన వాఁడైనను మాయామయమున నాశ్చర్యంబునొందెను.

అంతటనాభిక్షురుద్రుపిద్దరును లేచి చిదాకాశముయొక్క యొక్క కోణమందున్న యాజీవటు
ని సంసారంబున కేగి యతనిని లేపి యతనిని చిత్తంబులోను చేతనంబులోను గూర్చి యేకరూపులైన జీవటు
రుద్రభిక్షువులుమువ్వురు విస్మయంబులేని వారలైనను విస్మయంబునొంది విప్రాదిసంసారంబుల కేగి వార
లలోఁగూడి రుద్రాంశులైన మూఁడు మందియు దివ్యజ్ఞానసంపన్నులై ప్రకాశించుచు భిక్షువునా
జన్మంబుల చేత ననుభవింపఁదగిన ప్రారబ్ధశేషమును గుర్తించి రుద్రునిచే జీవటాదులు సంపూర్ణ
తము స్థానంబులం జెంది కళత్రపుత్రాది సహితులైయుండి దేహాంతమునందందఱు రుద్రత్వంబు
నొందిరి. అనియిట్లానతిచ్చినకొని శ్రీరామభద్రుండిట్లనియె. ఓమహాత్మ! సంకల్పము వలనఁబుట్టిన
దియసత్యమే గదా. భిక్షువుయొక్క సంకల్పంబువలనఁబుట్టిన యాజీవటాదులు సత్యత్వంబునెట్లు
పొందిరని శ్రీరామమూర్తియడుగఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! లోకంబువలన సర్వవస్తునిధియగు చిత్స్వరూపంబున సమస్తవస్తు
జాలంబులున్నవి గావున సర్వాత్మకంబైన యీచిత్తు ఎప్పుడే ప్రకారంబుగా దేనిని జూచుచు
న్నదో అప్పుడా ప్రకారముగా నావస్తువును నిస్సంశయంబుగాఁ బొందుచున్నది. ఏవస్తువు స్వ
ప్నమున నెట్లు చూడఁబడుచున్నదో ఏదిసంకల్పంబుచే నెట్లాలోకింపఁబడుచున్నదో సర్వంబు

న్నసంవిద్విస్తారంబగుటవలన నావస్తువు అస్వప్న దేశంబునందును అసంకల్ప ప్రదేశమునందును అప్రకారంబుగానే తదాత్మకంబై సర్వకాలంబునున్నది. ఓయి అట్లున్నటయితే ఏయుక్తిపొందంబడదంటివేని వినుము. సంకల్పగతమైన వస్తువుస్వప్నగతమయినవస్తువు ప్రదశచే ప్రాప్తమగుచున్నదో అట్టిసద్దమైనసిద్ధిదశ వాయునిరోధాభ్యాసమువినాగానున్న చిత్తనిరోధాభ్యాసంబువినాగానున్న పొందంబడదు. అనంగా వాయునిరోధ చిత్తనిరోధంబులచేతబొందంబడుచున్నదని తాత్పర్యము.

ఎవరికి యోగవిజ్ఞానంబులనంగా సమాధివల్లనున్న అభ్యాసస్మశాస్త్రజ్ఞానమువల్లనున్న బుద్ధి సదృష్టులు ఫలించుచున్నవో అట్టిశంకరాదుల స్వసంకల్పానుసారముగా సకలవస్తువులను సకల ప్రదేశములయందును సర్వకాలంబులందును జూచుచుందురు. అభిమతమయిన సకలకార్యంబులును తదేకనిష్ఠగలవానికి సిద్ధించుచున్నవి. దత్తాదికన్యకనుచూచుచున్నవాండెవండైనను ఆ తీరదీక్కగొల్లు నొందుచున్నాండు. సంకల్పార్థము సంకల్పార్థపురుషునిచేతనే పొందంబడుచున్నది ఎక్కడనున్న వస్తువు దానియందాసక్తిగలవానిచేతనే పొందంబడుచున్నది. ఏమూఢుండు ఎక్కడనున్న వస్తువుబుద్ధియందున్నదగుచుండంగా సంకల్పితమయినయర్థమును బొందగోరుచున్నాండో అట్టియవివేకియొక్క తాత్పర్యమును తెలిసివాండగుటచే నెదుటనున్న దానిని సంకల్పితంబైనదానిని ఉభయంబును వర్జించుచున్నాండు.

అనంగా ప్రాప్తమయినదానిని బొందక అప్రాప్తమయినదానిని బొందగోరుచున్న వానికి రెంటను సిద్ధించనందున రెంటను నశించుచున్నవని తాత్పర్యము. నేనిదేశంబునందు నీకాలంబునందును విధ్యాధరుండనయ్యెదనని నైన నేనిచ్చటనుండి పైకిపోయ్యెదనని యైన యేకవస్తునిష్ఠయగుచుయున్న ధ్యానమెడిగలదో అదియేకార్యసిద్ధికి అను దృష్టాంతమగుచున్నది. కావున నీతాత్పర్యమనంగా సంకల్పితార్థంబునందేకనిష్ఠగలుటచేనితనురూపమయినశివునిచేరుద్రరూపత్వము పొందంబడియా రుద్రస్వరూపముచేతే సంకల్పితార్థమునకు సత్యత్వంబు పొందంబడినది. అక్కిత్తునకు రుద్రయొక్క సంకల్పమునసేదవు బనరూజేతులు రుద్రస్వరూపులగుటవలన సంకల్పములకు సాఫల్యంబు నొందినవారగుచున్నవారలైన నరమునను సత్యసంకల్పత్వంబువల్లను ప్రత్యేకంబుగా జగంబును కలుగింపనదిగాం జూచుచున్నారు.

ఇట్లు పూర్వక్రమమున భిక్షునకు ముంగలించంబడిన జీవటబ్రాహ్మణములు రుద్రునియొక్క విజ్ఞానమహిమచే స్వసంకల్పితంబులైన సాధనంబులనుబొందిరి.

గద్యం. ఇది శ్రీమూర్త్యాస్వయసారసమిత్ర శ్రీ వేంకటనారాయణశాస్త్రి పుత్ర

తత్సహకృత శ్రీసుందరరామ శాస్త్రిపౌత్ర సూర్యనారాయణనామ

ధేయాభిధానమున [illegible] సంసారతరణవిస్తరణమను

వాల్మీకీయ వాసిష్ఠరామాయణ వచనకావ్యంబున

నిర్వాణప్రకరణంబునందు శతరుద్రోపాఖ్యానంబను

యెనుమున్నది నాల్గవసర్గము

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

వచనకావ్యము.

భేతాళోపాఖ్యానము.

మున్ను జన్మపరంపరస్వకీయములయినసంకల్పరూపంబగు భ్రాంతిచేసినదియయినదని గనపలుచు ట్లు శతరుద్రోపాఖ్యానము చెప్పఁబడియె. ఇప్పుడు సుఖప్రమాణంబును సంపాదించెడి వివేకంబును జెప్పుటకు కర్కటీప్రశ్నసంఘంబునకె దుర్ఘటంబగు భేతాళప్రశ్నసంఘంబును నిరూపింపఁగలవాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె. సంకల్పాదిరూపమయిన చిత్తవిలాసంబును విడిచిపెట్టి వాసనారూపమాలిన్యములేనివాఁడవై ముందుఁ జెప్పఁబడెడి సుఖప్రమాణంబులతోఁ గూడుకొని బ్రహ్మభావంబునవలంబించియుండుమని పలుకఁగా శ్రీరామభద్రుండిట్లనియె.

ఓ మహాత్మా! జ్ఞానంబు నింద్రియజ్ఞానంబును కాష్ఠమౌనంబును వేఱొకటిగాను నాకనీవలననిప్పుడు చెప్పఁబడిన సుఖప్రమాణంబెట్టిదో దానివివరింపుమనవేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె. మునివరులచే మౌనములు రెండువిధంబులుగాఁ జెప్పఁబడుచున్నారు.

కాష్ఠమౌని లక్షణము.

అందుకాష్ఠమునియొక్కఁడును జీవన్ముక్తుఁడొకఁడును అందులో బ్రహ్మభావరహితము యునట్టియు నంబువలన తుచ్ఛమనఁగా నిరసమయిన శరీరాయాసనిరూపమయిన క్రియలను దృఢనిశ్చయంబుగలవాఁడగుచు హఠయోగంబువలన జయింపఁబడిన యింద్రియసమూహంబుగలవాఁడు కాష్ఠమౌనియనఁబడుచున్నాఁడు.

జీవన్ముక్తుని లక్షణము.

ఏ మునియీజగంబంతయు బ్రహ్మంబేయని వాస్తవంబుగా నిశ్చయించి తాను నాబ్రహ్మంబేయని నిశ్చయించుకొని నిరంతరంబు నాబ్రహ్మంబే తానైయుండుచు సకలవ్యవహార

బలచేతను లోకసామాన్యుఁడుగా నున్న వ్యక్తికి యంతఃకరణమందు తాను పరబ్రహ్మస్వరూపుఁడ నన్న భావన వలన స్రవించు బంధంబుగలట్టి అనుభవానుభవంబు వలనఁ దృప్తుఁడైయున్న మునిజీవన్ముక్తుఁడని చెప్పఁబడుచున్నాఁడు. ఈ యుభయుల యొక్క సామాన్యలక్షణమును జెప్పెదననుము.

నిర్వికారచిత్తుఁడై యీయుద్దమునినాంధులయొక్క చిత్తవిశ్వయరూపమనఁగా యోగముచే నైనను తత్త్వజ్ఞానముచేతనైనను తదేకనిష్ఠారూపమయిన చిత్తవిశ్వయముగల యభ్యాసంబుగల వారిది మోక్షారోహణంబనఁ జెప్పఁబడుచున్నది.

వాక్జ్ఞాన, అనుమాన, కావ్యమానంబుల లక్షణము.

ఇఁకనును ప్రమాణమును జెప్పుటకు నితరప్రమాణములను జెప్పెదననుము. వాక్కులవరికట్టుట వలననైనది వాక్జ్ఞానమనఁబడుచున్నది. హఠయోగబలంబువలన చతురాదీంద్రియముల నిగ్రహము అనుమానమనఁబడుచున్నది.

అట్లుగానే శరీరము యొక్కయు నవయవంబుల యొక్కయు బాహ్యపాగపరిత్యాగము కావ్యమానమనఁబడుచున్నది. ఈ ప్రమాణత్రయంబున్నవించుచున్న చిత్తరాసనతోఁ గూడియున్నది. కావున నీత్రివిధప్రమాణంబులును కావ్యప్రమాణయే అక్రియుఁడుగాని జీవన్ముక్తుఁడు అక్రియుండుగాఁడు ఇంక సుష్టుప్రమాణమును జెప్పెదననుము.

సుషుప్తమాన లక్షణము.

అంతర్ముఖుఁడనఁగా బ్రహ్మనిష్ఠమయిన మనస్సుగలవాఁడైనను బహిర్ముఖుఁడనఁగాఁ బ్రపంచ హృత్తింల మనస్సుగలవాఁడైనను మునియొక్క బ్రహ్మనిష్ఠయనఁగా జాగ్రత్స్వప్నసుషుప్త్యాదివిభాగంబులేనట్టియు జ్ఞానేంద్రియకర్మేంద్రియనిరోధంబువలననైన ఆగమాగములేనట్టియు ఆరంభము అంతములేనట్టి బ్రహ్మనిష్ఠగలవో అదియే సుషుప్తమానమనఁబడుచున్నది. అనఁగా మహాయోగము సుషుప్తతుల్యంబైన మానంబని తాత్పర్యము. రాజయోగంబనుట నానావిధంబుగా ప్రతిభాసింతమయిన యీజగంబులయు కొల్లగా సంభవించినవో యీవిధంబరితగా. నైతేగి బ్రహ్మంబునందారోపింపఁబడినందున బ్రహ్మస్వరూపంబైనవిగానే నిశ్చయించి బుగ నున్నివేకంబులగను బ్రహ్మస్వరూపుఁడైయుండుటయేదినిగలట్టి అదియే సుషుప్తిప్రమాణమనఁబడుచున్నది.

ఆ శ్లోకంబులను సంవిదూపస్వరూపంబైన స్వభావంబులుగల్గినదియు బాహ్యప్రపంచములకీతంబునైన బ్రహ్మంతెలయజాగ్రత్సంతంబైన బ్రహ్మనిష్ఠయేదిగలట్టి యదియే సుషుప్తప్రమాణమనఁ

బడుచున్నది. పత్రియు సర్వాధిష్ఠానము చిదాకాశముయొక్క వివర్త స్వరూపంబగుటచే నాకాశంబనియు మూర్తిమంతంబగుటచే నాకాశంబు గాదనియు [illegible] మాత్రంబుగా [illegible] వలనున్నదనియు కల్పితంబగుటచే లేదనియు [illegible] ఫలిత [illegible] యున్న [illegible] కన్నవ్యతిరేకంబుగా లేదని నిశ్చయించి యేతాకారంబుగని నిర్వికారంబుగనున్నదాన్ని [illegible] నదియే వస్తుత్వంబైన మహాసంబని యెఱుంగుము. ఓ శ్రీరామచంద్రా! సాంఖ్యయోగులచేతను యోగయోగులచేతను [illegible] నీ [illegible] భావింపబడుచున్నది.

సాంఖ్యుల లక్షణము.

([illegible] వివక్షితమైన తత్వజ్ఞానోదయంబున సిద్ధుండయియేక సమాధియనఁగా నద్వితీయ బ్రహ్మంబునందు చిత్తవిశ్రాంతిరియెడిగలదో దానితోఁగూడిన యేయోగులుగలరో వారలు సాంఖ్యయోగులనఁబడుచున్నారు. అనఁగా సాంఖ్యయనఁగా సమ్యగ్జ్ఞానంబు కలిగిన [illegible] సాంఖ్యయోగులనఁబడుచున్నారని తాత్పర్యము.

యోగయోగుల లక్షణము.

మఱియొక్క [illegible] గాన ష్టాంగయోగంబుచేతనైనను షడంగయోగముచేతనైనను ప్రాణాదివాయువులయొక్క శాంతిగల్గియుండఁగా ననామయంబు నాద్యంతరహితంబునైన పదంబును బొందుచున్నారో వారు యోగయోగులనఁబడుచున్నారు. అకృత్రిమంబును శాంతంబునగు [illegible] నద్వయోగులకు [illegible] వలన [illegible] సాంఖ్యులచేఁ బొందఁబడుచున్నదో [illegible] మఱియు [illegible] యోగాభ్యాసులచేతను బొందఁబడుచున్నది. అట్టి స్థానము [illegible].

[illegible] ప్రాణసంబులయొక్క వ్యాపారమును బొత్తిగాఁ బొందఁబడఁగా అతియోగ్యస్వరూపమే [illegible] పదంబగు [illegible] మెఱుంగుము. మనస్సునా [illegible] విచారము [illegible] స్వప్నముచున్నాను [illegible] శుద్ధముగాఁబుట్టినది. కావున విచారింపఁబడినదగుచు నశించుచున్నది. అనఁగా నదియేమియునని విచారింపఁబడకపోవుటచే [illegible] విచారంబుచేఁ [illegible] మయ్యెనని తాత్పర్యము.

మోక్షసాధన సంగ్రహము.

...తనకు ఖిన్నత్వంబు ...ట్టియు నేకమయిన తత్త్వము యొక్క నిరంతరానుసంధానంబును ప్రాణ
వాయునిరోధంబును మనోనిగ్రహంబును ఈ త్రయంబును మోక్షసాధనంబుల యొక్క సంగ్ర
హము. అనఁగా నింతమాత్రమే మోక్షసాధనంబని తాత్పర్యము. ఇట్టి యేకతత్త్వాభ్యాస ప్రాణని
రోధమనోలయంబులు మూడింటిలో నొకటి సిద్ధించిన తక్కినవియు సిద్ధించుచున్నవి. ఇంతియు
లయొక్క ప్రాణచిత్తంబులు అవినాభావంబులు. అనఁగా నొకదాని నొకటి విడిచియుండవు. కావున
పుష్పపరిమళంబులవలెను తిలతైలంబులవలెను నాధారాధేయంబులవలెను నొకదాని నొకటి విడు
వకుండ కలిసియే యున్నవి. కావున నందులో నొకటి లేనట్లయితే రెండును లేకపోవుచున్నవి.

అట్టి స్పందనంబనే కారణంబువలనే మోక్షంబునకు యత్నకార్యంబును జేయుచున్నారు.
కావున స్వకీయంబగు భావంబనఁగా చిత్తవృత్తి తిరోహితమయినలో స్వాభ్యాసంబనఁగాను తమోభా
సమున్న హేతువువలన సంతతమున్న అభావ్యత్వంబనఁగా భావింపఁబడని స్వరూపంబు గల్గుటను
బొందుచున్నదో అంతవఱకు తనచిత్తవృత్తి నిష్ప్రమాణికమయిన యేకతత్త్వంబునందే ప్రవర్తింపఁజేయ
వలయును. చిత్తంబు వస్తువునందేకాగ్రత గలదగుచున్నదో చిరాభ్యాసంబనఁగా చిరకాలానుసం
ధానవశంబున నివృత్తమయిన నిఖిలభేదంబులు గలదగుచు క్షణమాత్రంబులో నావస్తువేయగుచు
న్నది. అని యిట్లు పల్కి వెండియు శ్రీవసిష్ఠుండిట్లనెను.

ఓ శ్రీరామచంద్రా! సంసృతియనే స్వప్నవిభ్రాంతివిషయంబునందు బేతాళునిచే నడపింప
బడినట్టియు పరిసంగవశంబున జ్ఞాపకమువచ్చినట్టియు శుభమయిన యీ ప్రశ్నలను వినుము.
వింధ్యపర్వతప్రాంతమందున్న మహారణ్యంబున విపులాకృతిగల బేతాళుండుండెను. అతఁడు దైవవ
శంబున నాసమీపదేశమునకు వచ్చి భక్షింపవచ్చిన చేష్టలేదు. పూర్వమునందా బేతాళుఁడు నెల్ల
ఉన్న యొక స్థలంబుననుండి మహాజనసహితంబుగా బహువిధ బలిదానంబుచే పరితృప్తుఁడై సుఖంబుగా
నుండెను. విద్వాంసులు న్యాయప్రవర్తకులుగావున నా బేతాళుఁడు నాకలిగలవాఁడైనను తననా
మటనున్న ప్రతికి నిరపరాధులైన జనుల నిర్నిమిత్తంబుగా భక్షింపకుండెను. అనఁగా నతండు బ్రహ్మ
వేత్త గావున నన్యాయంబుగా సంహరింపకుండెనని తాత్పర్యము.

అట్టి బేతాళుండొకప్పుడు క్షుధాపీడితుండై న్యాయయుక్తిచే నరులను భక్షించుటకరణ్య
గృహంబునుండి వెడలి పురసమీపమునకు రాఁగా రాత్రిచర్యయనఁగా రాజులు రాత్రులయందొంటరిగా
సంచరించుచుందురు గావున నట్టిచర్యచే నా పట్టణపురాజు వచ్చి యచ్చోట సంచరించుచుండఁగా నా
రాజును నాబేతాళుఁడు గాంచి భయంకరమైన మృదుగంభీరధ్వనిచే నిట్లనియె. ఓ రాజా! భయంకరుం
డైన బేతాళుఁడనునాచే నీవిప్పుడు ప్రాప్తుఁడవైతివి. కావున నష్టుఁడవైతివి. ఇప్పుడిచ్చటనే నీవు
నాకాహారంబుగానున్నావని పల్కుచున్న బేతాళునితో రాజిట్లనియె.

ఓ నిశాచర! నీవిప్పుడన్యాయముగా నన్ను బలాత్కారంబుగా భక్షించితివేని నీశిరస్సు
...యగుచున్నది. సందేహము లేదని రాజుపల్కఁగా బేతాళుఁడునిన్న న్యాయ

ము నాభక్షించనుగాన న్యాయముగానే యడుగుచున్నాను వినుము. నీవు రాజవు గావున సర్వవిద్యా కళాసకలాశలను నీవుపూర్తిచేయవలయును. కావున నాప్రశ్నలను నీవు సవిలంబముగాఁ జేయుము. నేనడిగెడి యీ ప్రశ్నములను నీవు బాగుగా వ్యాఖ్యానము సేయవలయును. ఆప్రశ్నలేవనిన.

భేతాళ ప్రశ్నములు.

౧. బ్రహ్మాండంబులే సూర్యకిరణంబులకు సూక్ష్మరేణువులుగాఁ జేయఁబడగలవు. మహాకాశంబులనెవి రేణువు లేమహాకాయుని గుణంబు ప్రకాశించుచున్నవి.

౨. స్వప్నంబునందివిరేతసహస్రంబులకొలంది స్వప్నాంతరంబులకొనుచు వానినివిడుచుచుప్రకాశమానంబు స్వప్నంబునగు స్వరూపంబు బాయక యెల్లప్పుడునాకరీతిగా నేదియో చెప్పుచుండును.

3. అరటిస్తంభము ఎంతవిప్పినను పత్రమాత్రమయ్యే యెట్లుండునో అట్లుగానే సకలలోకంబులయుండినను ఎటుచూచినను తానేదై యేదిప్రకాశించుచున్నది.

౪. బ్రహ్మాండంబులును గగనంబును భూతసంఘంబులును సూర్యచంద్రమండలాదులును మేరువు మొదలైనవన్నియు నణుత్వంబును బాయకుండనున్న యేయణువునకంటె పరమాణువులుగా నున్నవి.

౫. అవయవంబులు లేని యే పరమాణువనే మహాగిరికి నీజగత్త్రయంబు లీలలోపల మిక్కిలి దట్టమై యేకాంతరూపముగానున్న మజ్జయనఁగా సారమైయున్నది.

అనియిట్లు భేతాళుండు కల్పించినసమస్తులకు విభునవ్యవసాయవంతకాఁటివిచే భవళీతవస్త్రంబులు గలరాజు యిట్లనియె. ఓ భేతాళ! నీచేఁ బల్కఁబడిన ప్రశ్నశ్లోకపంచకంబునకు త్తరంబు చెప్పెదవినుము.

అందు ప్రథమశ్లోకంబునందున్న యేమహాపురుషుని కిరణంబులకు బ్రహ్మాండంబులు సూక్ష్మరేణువులుగాఁ జేయఁబడినవన్న ప్రశ్నమునకు రెండు శ్లోకములచే నుత్తరంబు చెప్పెదవినుము. చిత్తనేసూర్యుండే నీచేతనంగ్యంతరంబుగా నిట్లుపుగఁబడెను. ఆ చిత్సూర్యుండే యీ సర్వజగంబుల నుప్రకాశింపఁజేయుచున్నాఁడు. ఆ విజ్ఞానస్వరూపుఁడే జీవరూపంబుచే సకలాంతఃకరణంబులను ప్రవర్తింపఁ జేయుచున్నాఁడు. భాస్కరాగుణంబు కూడ నీచిత్సూర్యుని తేజోలేశ స్వరూపులగుట్టనేలనను ఇతఁడే పరమభాస్కరుండు అనఁగా ప్రసిద్ధమైనసూర్యునికంటె సూక్ష్మమైనవాఁడని తాత్పర్యము. ఈ భువనవిస్తారంబులా విజ్ఞాన స్వరూపుఁడైన పరమాత్మునియొక్క త్రసరేణుతుల్యంబులైన యంశంబులు. ఆవిజ్ఞానపరమాత్ముని ప్రకాశముచే మధ్యముంచుచున్నవియు విసుగుచున్నవియు.

ఇంక నే మహావాయుప్రసంగు మహాకాశంబులనెడి రెండువులుపన్నరించుచున్నవన్న రెండవ ప్రశ్నమునకు రెండుశ్లోకంబులచే నుత్తరము నుజెప్పుచున్నాను వినుము. కాలరూపశక్తియొక్క స్ఫురణయేదిగలదో యదికాలసత్తయు గగనరూపశక్తి స్ఫురణగగనసత్తయు వలనే స్వభావంబు గలవాయురూపశక్తి స్ఫురణాస్పందనసత్తయు చిన్మయసూక్ష్మ శుద్ధచేతనసత్తయు నీమొదలుగాఁగల చేతనాచేతనాత్మకంబులన్నియు పరమాత్మయనెడి మహావాయుప్రసంగు పూర్వావయవంబులైనవి పరిమితంబులవలె తద్రూపకంబులై. అతద్రూపకంబులయి స్వయముగానే ప్రకాశించుచున్నవి. అందు కానాళ యాకారంబుగలి ప్రకాశించుటవలనను సద్రూపంబనఁగా నావిద్యాకారంబుగా ప్రతిభాసమగుటవలనను తద్రూపత్వంబనియు వికారంబుగల్గుటయు జడమగుటయు [illegible] మొదలైనవానివలన నతద్రూపత్వంబనియు నెఱుఁగుము.

ఇంక రెండవశ్లోకంబుననున్న మూఁడవప్రశ్న మనఁగా స్వప్నమునుండి వేలకొలఁది స్వప్నాంతరంబులఁ బొందుచు విడుచుచు స్వచ్ఛమైన స్వప్రకాశరూపంబు నేదిబాయకనున్నదన్న ప్రశ్నమునకు నుత్తరము నాశ్లోకంబునే చెప్పుచున్నాను వినుము. మాయామయంబగుటవలనను నీభువనంబే మహాస్వప్నము. అందుజన్మంబులనెడి క్షుద్రస్వప్నంబుల ననుభవించుచు నాత్మయనఁగా జీవుండు బ్రహ్మానుబంధమైన నిర్వికారస్వరూపంబుచే కల్పింపఁబడిన శాంతిరూపంబును విడువఁజాలఁడు అనఁగా సంసారము కల్పింపఁబడిన దగుటవలన జీవుండాసంసారంబునొందుచున్నప్పటికి బ్రహ్మభావంబును బాయంజాలఁడని తాత్పర్యము.

ఇంక మూఁడవశ్లోకంబుననున్న నాల్గవప్రశ్నమునకు నుత్తరముం జెప్పెదవినుము. అరటిస్తంభములోపల నెంతవిప్పిచూచినను పత్రమాత్రములై యెట్లుండునో యట్లుగా నేవిచిత్రరూపంబుగాఁ బ్రవర్తించుచున్న యీవిశ్వంబంతయు లోలోపల నెంతవిచారించిచూచిన నంతయు బ్రహ్మమాత్రంబైయే యున్నదని యెఱుంగుము.

ఇంక నాల్గవశ్లోకంబుననున్న యైదవప్రశ్న మనఁగా నీబ్రహ్మాండాదులైన మహాకార్యంబులన్నియు నణుత్వంబును విడువకయున్న యేయణువునందున్న పరమాణువులైయున్న దన్న ప్రశ్నమునకు నుత్తరము సార్ధశ్లోకంబుచేఁ జెప్పెద నాకర్ణింపుము. పరమాత్మయింతటిదని చెప్పుటకశక్యంబైన సూక్ష్మస్వరూపంబగుటవలనను పొందశక్యంబుగాని దగుటవలనను పరమాణుతుల్యంబైనదు నిట్టి పరమాత్మయే యనంతంబనఁగా దేశకాలాదులచే నపరిచ్ఛిన్నమగుటవలన పరిచ్ఛిన్నంబులైన బ్రహ్మాండగగనమేర్వాదులకును పాదానకారణత్వంబు నొందినందున నాబ్రహ్మాండాదికంబులు పరమాత్మయెదుట పరమాణువులవలె ప్రకాశించుచున్నవి. అనఁగా పరమాత్మయొక్క గొప్పతనమనఁగా మహాత్మ్యాపేక్షచే నాబ్రహ్మాండాదు లతిసూక్ష్మంబులైయున్నవని తాత్పర్యము.

ఇంక నైదవశ్లోకంబుననున్న యాఱవ ప్రశ్నమనఁగా నవయవంబులులేని యేపరమాణువనెడి మహాగిరికి నీజగత్త్రయంబును శిలలోనున్న దట్టమైన సారమైయున్నదన్న ప్రశ్నకు సార్ధశ్లోకంబుచేను త్తరంబుఁజెప్పెద నాకర్ణింపుము. పరమాత్మయనెడి పురాణపురుషుండు [illegible] బుగాని వాఁడగుటవలనఁ బరమాణువైబ్రహ్మచ్యుంబైనప్పటికి పరిపూర్ణంబగుటవలన మహా

గిరిస్వరూపుండగు స్థూలప్రపంచాకారంబుగా దృశ్యమానుండగుటవలన సర్వావయవస్వరూపుం డైనసృష్టికి వాస్తవంబువలన నిరస్తావయవుండగునగును. సర్వప్రపంచమునకు నధిష్ఠానస్వరూపుం డును విజ్ఞానమాత్రస్వరూపుండగు నీపురుషునకు జగత్త్రయంబును మజ్జయును ఘనీభూతసారాంశం బేయగును. అనఁగా నెందువలన జగత్త్రయంబును విజ్ఞానమాత్రంబునకు మధ్యంబుగానుండెనో అంశమువలన మధ్యనుండుటవలన మజ్జారూపంబగుట యుక్తంబనియెఱుంగవలెను.

అని ఇట్లు రాజశేఖరుండు తనమును జెప్పనగి పల్కి విరమించియు శ్రీవసిష్ఠుండిట్లనియె. ఇటు రాజముఖనిర్గతంబైన సూక్తిజాలంబు శ్రావ్యతాళుండా వింటి శాంతిసా:విభావింపఁబడిన యాత్మ గలవాఁడగుటచే నాత్మవిచారంబువలననైన బుద్ధిచేనుపశమించిన మనస్సుగలవాఁడగుటవలన విషమమైన తృష్ణను మఱచిపోయి యోగ్యమైన యేకాంతస్థలంబునకేగి యాత్మధ్యానంబుచేసి స్వ స్థుండై యుండెను.

గద్యము. ఇతి శ్రీమదార్యాపాన్వయ సారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్త్ర
తత్పదపుత్త్ర శ్రీసుందరరామశాస్త్రిపౌత్త్ర సూర్యనారాయణనామ
యాజినామధేయ విరచితంబగు సంసారతరణి యను
రచనను మహర్షి వాల్మీకీయ వాసిష్ఠ రామాయణ
వచనకావ్యంబున నిర్వాణ ప్రకరణ
మందు భేతాళోపాఖ్యానంబను
ముప్పదియారవసర్గము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

వచన కావ్యము.

భగీరథోపాఖ్యానము.

మున్ను సౌష్ఠవజ్ఞానమునుసంపాదించుటకై వివేకమునకు ముఖ్యముగా శౌర్యప్రశ్నములు చెప్పఁబడియె. ఇప్పుడు చిత్తశాంతి ముముక్షువైనవారికి స్వప్రయత్నమువలననే లభ్యమగుచున్నదని తెలియఁజేయుటకై భగీరథకథను చెప్పనుద్యోగించి శ్రీవసిష్ఠుండిట్లనియె. శ్రీరామచంద్రా! బాహ్యవిషయములవలన చిత్తంబును మరలించి స్వాత్మనిష్ఠగలయుత్సాహకగణములోఁగూడుకొని సదాచారక్రమంబున ప్రాప్తమైన కర్మమును జేయుచు నేయిచ్ఛయు లేనివాఁడవై యుండుము.

విచారపరుఁడైన స్వచిత్తంబుచేతనే ఏమనంబున్నాకారంబునతెలియ నిర్మలమైనదానినిగాఁ జేసినదు స్వాంతము గలిగినట్టియు, శాంతము గలిగినట్టియు, సర్వ[illegible]ముగలవాఁడవై యాకాశంబునలె స్వచ్ఛమైన భావంబుగలవాఁడవై యుండుము. అట్టి యంతిమనిస్థిరబుద్ధి గలిగినట్టియు, మూర్ఖత్వరహితుఁడయినట్టియు నైవాత్మప్రాప్తమయినదాని ననుసరించుచున్న భగీరథమహారాజునకువలె నసాధ్యమైనది సిద్ధించుచున్నదని వసిష్ఠమహాముని పలుకఁగా, ఓ మహాత్మా! ఆశ్చర్యకారియైన యేచిత్తస్థితిచే భగీరథమహారాజునకు గంగానయనరూప సత్కార్యసిద్ధి యాప్రశాంతం బాసటయైనదని శ్రీరామచంద్రుండు వేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

చతుస్సముద్రపర్యంతంబైనభూమండలమునకు తిలకప్రాయుఁడైనట్టి ధార్మికుండయిన భగీరథుఁడను మహారాజుగలఁడు. పూర్వకాలంబువదనప్రసన్నుఁడయినయాభగీరథునివలన యాచకులకోర్కె నట్లు నానాశోకములను చింతామణివలె తీర్చి కీర్తిపొందినాఁడు లోకబాంధవుఁడయిన యామహారాజుచే పాతాళవాసులైనవారందరును గంగయొక్క పానమార్గముచే గురువుండైన బ్రహ్మలోకంబు గాంచినట్టి పర్యాప్తమయిన లోకయాత్రనాలోచించుచున్న యామహారాజునకు వైరాగ్యనిశ్చయముగల సూక్ష్మవిచారము మరుభూమియందు పుష్పలతలవలె యౌవనమందే హృదయంబున ఉదయించెను. పిమ్మట నామహాత్ముఁడేకాంతస్థలమందుండి విశ్వము ప్రపంచసంబంధముగా నన్యాయమున్న అజ్ఞానముదానితోఁ గూడిన యాలోకయాత్రనాలోచించి యిట్లు చింతించెను. మరల మరల పగలు మరల మరల రాత్రియు దిరుగుచున్నవి.

ఇట్టి వ్యాపారమును జేయుచున్న కర్మమునకు విరసమయినట్టిదైనవియు విషవిస్తారమునకు స్థానమయినట్టి దానాదానకర్మములు భోగకర్మములు నిరంతరము పొందఁబడుచున్నవి. ఈలోక

కంబునం జీవన్ముక్తపొందఁబడినదగుచుండఁగా పొందఁబడిన యభీష్టముకంటె హెచ్చైనదుండదో యదియే సుకృతంబని తలంచెదను. తదితరవ్యాపారమంతయు విషయాధికవంతయే గదా? మూఢుఁడయినవాఁడు వసించకర్మము నాటినాటికిఁ జేయుచు నించుకంతైనను లక్షింపఁడు. ప్రాజ్ఞుఁడయినవాఁడుబాలుడువలె నట్టికర్మము చేయుచున్నాఁడు. అనఁగా మాటిమాటికిఁ ప్రవృత్తిహేతువనఁగా జన్మాదికారణంబైన కర్మబంధహేతువగుటవలన బంధనివృత్తిహేతువనఁగా మోక్షహేతువైన కర్మమే సత్కర్మమని తాత్పర్యము.

ప్రహ్లాదుఁడు చెప్పినట్లుగా నే కర్మము బంధహేతువు కాదో అదియే కర్మమనియు యేవిద్యను ముక్తిని కలుగఁజేయుచున్నదో అదియే విద్యయనియు నదితరమయిన కర్మము ఆయాసము కొఱకగుచున్నదనియు తదితరమయిన విద్య శిల్పనైపుణ్యమాత్రమే యనియు తాత్పర్యము. అని యిట్లు చింతించి సంసృతి వలన భయంపడినవాఁడయి భగీరథుఁడు వైరాగ్యంబుఁ బొంది యొకప్పుడేకాంతస్థలమందుండి తనకు గురువైన త్రితలుని యిట్లడిగెను. ఓ భగవంతా! ఘోరంబై మోహాత్మస్వరూపమయినట్టియు భయహేతువులైన సంసారదుఃఖంబులకెట్లు అంతము కలుగుచున్నదని భగీరథుండడుగఁగా త్రితుండిట్లనియె.

రాజేంద్రా! చిరకాలము ఘనంబుగా సర్వానుగతంబైన యాకారంబుచే నుత్పన్నంబైనట్టియు, నిర్విశేషంబనఁగా భేదరాహిత్యంబుగా స్ఫురించుచున్నట్టియు, అఖండితంబైనట్టియు, అంతటవ్యాప్తమయినట్టియు, జ్ఞేయమయిన పరతత్త్వసాక్షాత్కారంబుచే సర్వదుఃఖంబులు తొలంగుచున్నవి. బంధహేతువులైన యహంకారాది గ్రంథులు భేదింపఁబడుచున్నవి. సంశయంబులనఁగా నైతజ్జ్ఞబుగలదా లేదా యనియు ఆత్మ పరమానందరూపుఁడయినవాఁడా కాఁడా యని మొదలయిన సకలసంశయంబులు శాంతించుచున్నవి. పుణ్యపాపరూపంబులైన సకలకర్మంబులు నశించుచున్నవి. జ్ఞానస్వరూపంబును శుద్ధంబును నగు పరమాత్మను జ్ఞేయంబని చెప్పుదురు. సర్వగతుఁడయినట్టియు, నిత్యుఁడయినట్టియు నాపరమాత్మ పొందఁదగిన నెవరును పొందఁడు. అనఁగా జ్ఞానస్వరూపంబును నిత్యంబును సర్వగతంబును శుద్ధంబును నాత్మయే జ్ఞేయవస్తువని తాత్పర్యము.

అనియిట్లు త్రితలుఁడు పల్కఁగా భగీరథుండిట్లనియె. ఓ మునివర! నిర్గుణంబును, పరిపూర్ణంబును, శాంతంబును, అవ్యయంబును, చిద్ఘనంబును, పరమంబును, నిర్మలంబును నగు నాకు బ్రహ్మంబే మిక్కిలి భాసిల్లుచున్నది. కానియాత్మవ్యతిరిక్తంబగు దేహాదిరూపమైన వస్తువు వాస్తవంబుగా నించుకంతైనను లేదని యెఱుంగుము. కానియీయర్థమందు నామది స్థిరత్వంబు నొందలేదు గావున నెల్లప్పుడు నిట్టివిజ్ఞానమాత్రంబునందనుసంధానముగలవాఁడనై యేప్రకారంబుగా నుండఁగలనో యాప్రకారంబు నిరూపింపవలయునని భగీరథుండు వేఁడఁగా నా త్రితలుండు యిట్లనియె. ఓ రాజేంద్రా నేను చెప్పఁబడెడి జ్ఞానసాధనంబుచే చిత్తము హృదయాకాశంబునందు జ్ఞేయస్వరూపంబునం దెప్పుడు స్థితిని పొందుచున్నదో అప్పుడు నీవుండు సర్వరూపుఁడవై యున్నట్టు భావించి తిరిగి జన్మంబు నొందవు. అనఁగా నంతర్ముఖత్వంబుచే స్వరూపనిష్ఠగల్గియుండఁగా తానే సర్వాత్మకంబైన బ్రహ్మంబై యున్నట్లు తోఁచునా తిరుగ జీవభావంబు నొందవని తాత్పర్యము.

జ్ఞానసాధనము.

చెప్పబడెకి జ్ఞానసాధనంబేదనిన, భోగంబులయందాసక్తిలేకుండుటయు, పుత్త్రదారధనాదులయందు మమత్వరాహిత్యంబును, నిత్యము ప్రియాప్రియంబులయందు హర్షవిషాదంబుల నొందకుండుటయు, నిముషంబైనను విరామంబులేకుండ నెల్లపుడు నద్వైతంబుగా నాత్మభావనయు ననఁగా బ్రహ్మమే తానని బహిర్మ్ముఖ్యానుసంధానభావనయని తాత్పర్యము. పవిత్రంబును జనసమ్మర్ద రహితంబునగు ప్రదేశంబున నుండుటయు, నధ్యాత్మజ్ఞానంబునందాసక్తిగలుగుటయు, తత్త్వజ్ఞానంబువలన నత్యంతదుఃఖోపశమనంబైన ప్రయోజనమును జూచుటయు నివియన్నియు జ్ఞానసాధనంబులగుటవలన జ్ఞానంబనఁబడుచున్నవి. వీనికన్న నితరంబులైన భోగశక్త్యాదులు సంసారహేతువులగుటవలన నజ్ఞానంబులనఁబడుచున్నవి.

అహంకారపరిత్యాగము.

ఓ రాజవర్య! దేహాదులయందహంభావన యెదిగలదో యది యాత్మజ్ఞానంబునకు ప్రతిబంధకంబగుటవలన నట్టియహంభావంబు పశమింపఁగనే రాగద్వేషంబులకు నాశ్రయంబగు నట్టియు సంసారంబనెడి రోగంబునకౌషధంబైన యాత్మస్వరూపంబు తెలియఁబడుచున్నది. అనియిట్లు త్రితలముని పల్కఁగా భగీరథుండిట్లనియె. ఓ గురువర! గిరియందు తరువువలె చిరకాలంబునుంచియు నా శరీరంబునందధిష్ఠించియున్న యహంకారం బెట్లు విడువఁబడుచున్నదో యానతీయుము. అనఁగా సంసారంబనాదియగుటవలనఁ దనన్తకాలంబైన యహంకారము ననురూపమూలంబైయున్నందున విడువశక్యంబుగానందుచే నట్టియహంకారంబెట్లు విడువఁబడుచున్నదని తాత్పర్యము. అనియిట్లు భగీరథుండడుగఁగా త్రితలముని యిట్లనియె.

ఓ రాజవర్య! వాసనాక్షయంబునకు కారణంబైన తత్త్వజ్ఞానంబుయొక్క సమాధ్యభ్యాసము మొదలైన పురుషప్రయత్నంబుచే విషయవాసనా సమూహంబును బొత్తుగా విడిచి పరిపూర్ణమైన బ్రహ్మసత్తయనఁగా బ్రహ్మంబంతట పరిపూర్ణంబైయున్న వస్తుసత్తను బొంది యహంకారంబును సంహరింపవలయును. అనఁగా దేహమే తానని భావించుచుండెడి యహంకారము అంతట నిండియున్న బ్రహ్మమే తానన్న నిరంతరభావనచే నాబ్రహ్మమందు లీనమగుచున్నదని తాత్పర్యము. లజ్జయనఁగా తగని కార్యమందైన సంకోచమును, భయమును, శంకయు, నిచ్ఛయు, జుగుప్సయు, కులంబును, శీలంబును, జాతియు, నీయునిమిత్తయు పాశంబులనఁబడుచున్నవి.

వీనిచే నిర్బంధఁబడిన ప్రజలంబున వందలు నివసించియుందురు. షట్త్రింశత్తత్త్వాలాద్యభిమానంబులచే నిర్మితమైనదీ జగము అతింభత్వమనఁగా స్వరూపముకన్న నిష్ఠురమైన వస్తుబంధకంబైనను తెలుసుట సవిస్తరముగాఁగల భావనామాత్రముచే నిశ్శేషముగా నదిఁ ఆశు

పోగొట్టఁబడనిచో అదినశింపదు అహంకారమువర్తించదు. అనఁగా నాత్మేతరమింమకంటెనవేఱ స్వభావనామాశ్రమముచే నేను ఉత్తముజాతిగలవాఁడను ఉత్తమకులమందుబుట్టితిననియు నెడియభిమాన రూపమునపంచకము నిశ్శేషంబుగా పోగొట్టఁబడువఱకు అహంకారంబు నివర్తింపదని తాత్పర్యము. బుద్ధిమేల్కొన్నాభిమానాదికమయిన సర్వంబునువిడిచిపెట్టి నిశ్చలుండై యుండెనేని అప్పుడే యహంకారము విలయమొందుచున్నది.

ఆత్మున సనేత్రసంపదంబులు యుండఁగలవు. అనఁగా నాత్మకు దేహాదులయందు నేనన్న యభిమానమే బంధంబు గావున నట్టియభిమాన రాహిత్యమే మోక్షంబని తాత్పర్యము. నేను బ్రాహ్మణుండను గృహస్థుండను ననునిట్టివిశేషణంబులన్నింటిని నిశ్శేషంబుగావిడిచి యున్నిటిని స్వాత్మగా జూచుచున్నయతని కెంకునుభయము నొందనివాఁడవై విడువఁబడిన పుత్ర మిత్ర కళత్రాదివిషయములయిన యివ్వఁగలవాఁడవై శత్రువులయందు సమగ్రమయిన సంపదనువిడిచిపెట్టి యకించనత్వంబునొంది దరిద్రశిరోమణివై శాంతించినయహంకృతిగలవాఁడవై దేహాదికల్పనా రహితుఁడవై యాశ్రితులయందే భిక్షాటనముసేయుచు గురుఁడవైన నన్నుఁగూడవిడిచినవాఁడవైతివేని అప్పుడు ఉన్నతమయినదానికంటె నత్యున్నతమైనవాఁడవగుచున్నావు. అనఁగా సర్వోత్కృష్టమైన బ్రహ్మంబే యగుదువన్నాననితాత్పర్యము. ఇట్లాత్రిశిలుండు పల్కినయానతిచ్చి పెండియు శ్రీవశిష్ఠుండిట్లనియె. అథ భగీరథుండిట్లు గురుముఖంబువలనవిని గురూపదేశ ప్రకారంబుగా నవశ్యము చేయఁదగినదని నిశ్చయించి స్వకీయమయిన రాజ్యపరిపాలనమందు తాత్పర్యము గలవాఁడాయెను.

పిమ్మట కొన్నిదివసంబులతిక్రమించఁగా నాభగీరథుండు సర్వత్యాగసిద్ధికొఱకు సర్వధనంబులను విడిచిపెట్టఁదలంచి గొప్ప యజ్ఞమొకటిగావించి దేవబ్రాహ్మణబంధు మిత్రాదులకొఱకు గుణాగుణంబులాలోచింపకుండ గోభూహిరణ్యాశ్వకాంచనాది సకలధనంబులను నిశ్శేషంబుగానిచ్చి మూఁడు దివసములలో సర్వమును పరిత్యజించి పిమ్మటనాభగీరథుండు రథతురగాది సమస్తవస్తుశూన్యుండయినట్టియు, ఖేదమందుచున్న మంత్రిపురజనాదులు గల్గినట్టియు స్వీయములయిన రాజ్యంబును తృణప్రాయంబుగా సమీపదేశనృపాలునకు చేసి యాశత్రురాజుచే తనరాజ్యగృహముల్లాక్రమింపఁబడినవగుచుండఁగా మౌనవ్రతుగలవాఁడై కట్టుబట్టతోమాత్రము తనరాజ్యమునువిడిచిపెట్టి దేశాంతరమునకేగి భిక్షాశనియయి నెవ్వరును తెలియఁబడనట్లు అట్టిగ్రామంబులయందును నరణ్యంబులయందును పురంబులయందును ధైర్యవంతుఁడయిసంచరించుచుండెను.

ఇట్లు తిరుగుచు స్వల్పకాలంబులోనే శాంతించిన సకలేచ్ఛలుగలవాఁడయి యత్యుత్కృష్టంబైన యుపశమంబుగలవాఁడయి స్వాత్మయందే సుఖంబుగా విశ్రమించుచు భూమండలమందున్న ద్వీపంబులన్నియు పరిభ్రమించి కాలవశంబున వివశుఁడయి మార్గమునకొఱకుఁగూడి శత్రురాజుచేఁ బాలింపఁబడుచున్న తనపట్టణంబును మరలఁ బ్రవేశించి యత్యద్భుతమైనముందఱయిన యాభగీరథుండు తనగమనవశంబున పౌరజనుల యొక్క యు మంత్రులయొక్కయు గృహంబులకేగి భిక్షమడుగుచుండఁగా వారలు భగీరథుండని తెలిసికొని యిట్లు పూజించుచు నమస్కరించిరి.

మానసనిష్ఠగల యారాజశ్రేష్ఠుఁడు శత్రురాజులచే మీరాజ్యము మీరుపాలింపుమని ప్రార్థింపఁబడినవాఁడయినప్పటికి భిక్షాశనంబుకన్న యన్యంబును గోరక తృణమువలె తన రాజ్యమును విడిచి కొన్నిదినంబులున్న పిమ్మట నితఁడు భగీరథుండని యెంతకష్టపడుచున్నాఁడనెడు కలజనులచేతను దుఃఖింపఁబడుచు నచ్చటినుండి మఱియొకస్థలంబునకరిగి శాంతచిత్తుఁడయి యాత్మయందు విశ్రమించుచున్న మనస్సుగలవాఁడయి యాత్మారాముఁడయి సుఖంబుగాఁ దిరుగుచు నొకప్పుడు గురుకైన త్రితలునిబోలిన స్వాగతంబడిగి యాగురువుతోఁగూడ గిరివనపురాములయందు సంచరించుచు గురుశిష్యులిద్దరు ననుదినముబోలిన స్వేచ్ఛగాఁదిరుగుచు తమ శరీరధారణమును దుఃఖకరంబుగా సంభావించి యీశరీరమును ధరించుటచే నేమిప్రయోజనము? ఇది విడువఁబడినదగుచుండఁగా నేమియగుచున్నది?

ఇటుమీఁద నేదిక్రమమో యేదియాచారమో దానినవలంబించి యుండియుండుగాకయనినిశ్చయించి ఒకవనమునందు బుతియొకవనంబునొందుచు నానందమును నిరానందంబును తదుభయమధ్యంబునునొందక నుచితమైనధనంబులు సత్వాదివైభవంబును నణిమాద్యష్టైశ్వర్యంబులును సంతుష్టులయిన సిద్ధులచే సమర్పింపఁబడినప్పటికి నవియాత్మానుసంధానంబునకు విఘ్నకరంబులని దలంచి వానిని నిరసంబులయిన శుష్కతృణంబులతో సమగాఁజూచి యంగీకరించరైరి.

ఓశ్రీరామచంద్రా! అంతట నాకదేశంబునందొకపట్టపురాజు సంతానహీనుఁడయ్యె. ఆనకముచేమాంసఖండమువలె మృత్యువుచేఁగబళింపఁబడఁగా నచ్చటిమంత్రులును బ్రజలును రాజులేని రాష్ట్రమునుజూచి ఖిన్నులయివిస్తారమయిన సద్గుణలక్ష్మితోఁగూడినరాజును వెదుకుచు మానినయై భిక్షాచరుఁడయిన భగీరథునిగాంచి శుభలక్షణంబులచేనతనిమహారాజుగానెఱిగిసకలసైన్యంబులతోడను నాయతనను దీసికొనిపెళ్ళిసకలమంగళధ్వనులు మ్రోయుచుండఁగానారాజనివాసమునసింహాసనంబున గూర్చుండఁబెట్టి పట్టాభిషేకమును జేసిరి.

అభగీరథమహారాజు వర్షాకాలమందయిన జలప్రవాహంబులచే సరస్సువలె క్షణమాత్రంబున సకలసైన్యంబులచేతను పరివేష్టింపఁబడి మదగజంబునధిష్ఠించెను. పిమ్మట జగన్నాథుఁడయిన యాభగీరథమహారాజు సర్వోత్కర్షచే వృద్ధిబొందుగాకయనే మహోత్సాహజన్యమయిన జనులజయశబ్దధ్వనులచే గిరికందరంబులు నిరంతరంబులుగా పూరింపఁబడెను.

అట్లు రాజ్యపరిపాలనముచేయుచున్న యాభగీరథమహారాజుసన్నిధికిపూర్వపురాజ్యమందున్న మంత్రిప్రభృతిజనులందఱువచ్చి మిక్కిలి యాదరణపూర్వకంబుగా నిట్లనిరి.

ఓమహారాజా! మున్నునీచే మాకొఱకునియమింపఁబడిన రాజు మత్స్యగణంబుచే హృదయమాంసఖండమువలెమృత్యువుచే మ్రింగఁబడెను. కావున నీవునీరాజ్యంబును మమ్ములను పాలించుటకనుగ్రహింపవలయును. అప్రార్థితంబుగా ప్రాప్తమయిన యర్థంబులను విడువఁదగదని ప్రార్థింపఁగా నామహారాజామంత్రిప్రభృతుల ప్రార్థననంగీకరించి సప్తసముద్రములతోఁగూడిన భూమండలమునకు రాజైనవాఁడయి సర్వసమఃస్థుడుశాంతమానసుండును, మౌనియు, రాగాదిరహితుండును,

విగతమాత్సర్యుండైనన్నై యప్రార్థితంబుగా ప్రాప్తమయినకార్యంబును గావించుచు సామ్రాజ్యసంయుక్తుండయి చిరకాలము పాలించి పిమ్మట వేయుసంవత్సరంబులు దారుణమయినతపశ్చరణాచరించి తనపితామహులయిన సగరతనయులందఱిని దరింపఁజేయుటకు సురనదిని ధరాతలంబునకుం దెచ్చెను.

అది మొదలుకొని యాగంగామహానది యాభగీరథుని కీర్తి సంచరించుటకు నేర్పఱుపఁబడిన మూఁడు రాజమార్గంబులుగా త్రిపథగ యగుచు బ్రకాశించుచుండెను.

గద్య. ఇది శ్రీదూర్వాసాన్వయపాకసమిత్ర శ్రీ వేంకటనారాయణశాస్త్రి పుత్త్రి
తత్పుత్ర శ్రీసుందరరామ శాస్త్రిచ్ఛాత్ర సూర్యనారాయణసోమ
రాజనామధేయ విరచితంబగు సంసారతరణివిస్తరణమను
వాల్మీకీయవాసిష్ఠ రామాయణ వచన కావ్యంబున
నిర్వాణప్రకరణంబునందు భగీరథోపాఖ్యా
నంబను ముప్పదియాఱవ సర్గము
సంపూర్ణము.

శ్రీ రస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

వచనకావ్యము.

శిఖిధ్వజోపాఖ్యానము.

మున్ను చిత్తవిశ్రాంతి దుర్లభంబైనను స్వప్రయత్నంబుచేతనే లభించుచున్నదని భగీరథోపాఖ్యానంబున జెప్పఁబడియె. ఇప్పుడు స్వాత్మజ్ఞానంబు ప్రతిబంధకంబైన పాపసంచయము యొక్క క్షయము లేనందుచే దుర్లభంబైనను గురువు యొక్క ప్రయత్నగౌరవంబుచే లభించుచున్నదని యెఱిఁగించుటకై యనేకోపాఖ్యానగర్భితంబగు శిఖిధ్వజోపాఖ్యానంబును జెప్పనుద్యోగించి శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! ముందుగా నీ ప్రపంచదృష్టిని ప్రపంచవాసనను బరిత్యజించి పక్షిలాగున నిటునటు దిరిగే స్వభావంబుగల మనస్సను పక్షిని బంధించి యోగస్థలంబున స్థిరంబుగాని లిప్తాంతుండవై శిఖిధ్వజుఁడవలె స్వాత్మనిష్ఠయందు నిశ్చలుండవై యుండుమని వసిష్ఠమహాముని పలుకఁగా శ్రీరామభద్రుండిట్లనియె. ఓ మహాత్మ! ఆ శిఖిధ్వజుండెవ్వఁడో పరమాత్మపదంబు నెట్లు పొందెనో యా వృత్తాంతంబంతయు మరల బోధాభివృద్ధికై యానతీయవలయునని శ్రీరామభద్రుండు వేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

సప్తమమన్వంతరంబున గడచిన ద్వాపరయుగంబునందు మాళవదేశపు రాజధానియందు శ్రీమంతుండైన శిఖిధ్వజుండను పేరు గల యొక మహారాజు గలఁడు. ధైర్యౌదార్యదయాయుక్తుఁడును, శమదమానురక్తుండును, శూరుండును, శుభాచారుండును, గుణగణాలంకారుండును, మానియునగు నా శిఖిధ్వజుండు సకలధర్మంబుల నెఱుఁగు తనతో సమానురాలయిన సౌరాష్ట్రదేశాధిపతిసుతయగు చూడాల యనెడి యొక కన్యకను బెండ్లియాడెను. పరస్పరాలోకన సంభాషణాదివ్యాపారంబులయందు మతిత్వరులగుటవలన నెల్లప్పుడు నెడబాయకుండుటచే నొకరియందొకరుంచఁబడిన మనస్సుగల వారలగు నా చూడాలా శిఖిధ్వజులకు ప్రతిక్షణంబును ప్రేమ వృద్ధిబొందుచుండెను.

మఱియు నా దంపతులిద్దరును నృత్తగీతవాద్యాది సకలవిద్యాకలాపంబులయందును చతురతగలవారై దేహంబులు రెండుగానుండినప్పటికిని నొక్కటిగా నెంచుచు నతిమిత్రభావంబు నొంది యుండిరి. ఇట్లా మిథునము విశేషమైన సకలైశ్వర్యయుక్తమయిన యౌవనవిలాసంబులచే బ్రతిదినంబును క్రీడించుచుండఁగా తిరిగే స్వభావంబుగల బహువత్సరంబులు వేగాన క్రమించెను. పిమ్మట సత్యాంతరజ్ఞానసక్తిగలయా మిథునంబు మానసంబున నిట్లు చింతించెను.

నవయౌవనము పగిలినకుండలోనున్న జలంబువలె నానాటికిక్షీణించుచున్నది. మదిమిప ద్మంబునందు మంచువలె తలంతటచే యను సరించుచున్నది. ఆయావుకరతలజలంబువలె గళితమగుచున్నది. పరిపక్వమయిన ఫలంబునకు పతనంబువలె మరణమెట్లయిన తప్పనిదగుచున్నది. వర్షాకాలంబునైన సౌరతింగవలె యాశమాత్రము మిక్కిలి వృద్ధినొందుచున్నది. పర్వతాగ్రంబునుండి పల్లంబునకు ప్రవహించుచున్న నదీప్రవాహంబువలె బహువేగంబుగా యౌవనము పరుగెత్తుచున్నది. ధనస్సువల్లవిడువఁబడిన బాణంబులువలె సుఖంబులు నశిచేగంబుగా పాఱిపోవుచున్నవి. లోకవ్యవహారంబులు నరటిస్తంభము యొక్క గర్భంబువలె నిస్సారమై వైరాగ్యంబును గలుగఁజేయుచున్నవి.

కావున నేనస్తువునుబొందిన చిత్తము మరలనర్థశనుబొందదో అట్టిశుభమైన వస్తువేదియు నీసంసారంబునందెంతవెదకినను గనఁబడదని యిట్లాలోచించినను సంసారము నిస్సారమైనదిగా నిశ్చయించి యీసంసారరోగంబునకౌషధంబేదియని చిరకాలమాలోచించి యీసంసారమహావిషవికారోగంబాత్మజ్ఞానంబనెడి మంత్రమాత్రముచేతనే శాంతించుచున్నది. కావున నధ్యాత్మశాస్త్రమే సమ్మతంబైనదని నిశ్చయించి ఆధ్యాత్మతత్పరులై యుండిరి.

ఆయాత్మయందే యెల్లప్పుడు మనస్సుగలవారయి తద్గతమైనప్రాణములు గలవారై అర్జనగాంశితప్రాణంబులకవినాభావసంబంధమువలనఁదచ్చిత్తులగుటచేఁ దద్గతప్రాణులైరని తాత్పర్యము. ఆత్మయందే నిష్ఠగలవారయితన్నిష్ఠులై ఆత్రయములుగాగలవారయి ఆత్మజల ప్రాజయందే తాత్పర్యముగలవారయి తదుచితవ్యాపారముగలవారయి యెల్లప్పుడు ప్రకాశించుచుండిరి. ఆ యాత్మజ్ఞానమందుభునాభ్యాసముగలవారయి యొకరికొకరుబోధించుకొనుచు దానియందే ప్రీతిగలవారయి తదుచితమైన యాచారముగలవారయి అంతకన్ననితర వ్యాపారములేకుండనుండిరి.

వారిద్దరిలో చూడాలనిరంతరము మిక్కిలి నేర్పుతో తరింపఁదగిన యాధ్యాత్మశాస్త్రార్థమును ఆత్మవేత్తలవలనవిని ఆయావ్యాపారముచేయుచున్నను చేయకున్నను శుద్ధమైనట్టియు వశమైనతన బుద్ధిచే నిత్రమంబుగా స్వాత్మవిచారమెల్లప్పుడు సేయుచుండెను. తనశరీరమందు నేననేదియేది? ఈమోహమెవరికివచ్చినది? ఎచ్చటనుదయించినది? ఎట్లుదయించినది? ఈదేహమే నేననుకొనుచున్నను నీదేహము చిత్తములేనందున మూఢమైనదగుటచే జడమైనదికావున నిది నేను గాననుట నిశ్చయము. వాక్పాణిపాదపాయూపస్థలనెడి కర్మేంద్రియ సమూహము నేననుకొనుదునని నదియు నీశరీరంబుకంటె వేలుగానందునను జడమయినందునను నేను గాను. త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులనెడి జ్ఞానేంద్రియగణంబును లోకంబునదండంబుచే లోష్టంబు దూలింపఁబడినట్లుగా నెందువలన మనస్సు ప్రేరేపింపఁబడుచున్నదో అందువలన నీజ్ఞానేంద్రియగణము జడంబుగానే నిశ్చయింపఁబడుచున్నందున నిదియు నేనుగాను. సంకల్పరూపమైన శక్తిగల మనస్సు దిమ్మఁదగిన యంత్రంబులచేఁ బాషాణముదిమ్మఁబడినట్లుగా బుద్ధినిశ్చయములచేఁ బ్రేరేపింపఁబడుచున్నది. కావున జడమయిన యీమనస్సును నేను గాను. నిశ్చయాత్మకయగుబుద్ధియు

లోఁతుగాఁద్రవ్వఁబడిన కాలువచే నటుప్రవహించునట్లుగా నహంకారంబుచే ప్రేరేపింపఁబడుచున్నందున జడమయినదిగానే నిశ్చయింపఁబడుచున్నది. కావున నబుద్ధియు నేనుగాను.

తానుగానిత్యసుఖ తానసకిడి విపరీతజ్ఞానస్వరూపమైనందున నిస్సారమయినట్టియు, చేష్టారహితమయినందున నిష్ఫలత్వమయినట్టియు, అసత్యమయినట్టియు, పరవశస్వభావంబుగల యహంకారంబును బాలునిచే భూతిమస్వరూపమయిన పిశాచమువలె జీవునిచేగల్పింపఁబడినందున జడమయియున్నది. కావున నట్టియహంకారంబును నేనుఁగాను.

జీవస్వరూపము.

అంతఃకరణమందు ప్రతిబింబించిన యేచైతన్యంబుగలదో యట్టిచైతన్యస్వరూప మగుటవలన హృదయమందున్నట్టియు, అందువలన నేకల్పితస్వభావంబుగల్గినట్టియు, ప్రాణమయంబగుటవలన వాయుస్వరూపమయినట్టియు, ప్రతిదినంబును సుషుప్తిదశలో నాత్మయందులీనంబగుటవలన ననిత్యమయినట్టియు, ఇట్టిజీవుఁడు తనయందు ప్రవిష్టమయినట్టియు, ప్రాణప్రదాయకంబైనట్టియు, నిట్టిదని నిర్ణయింపశక్యముగాని యొకానొకపురుషునిచేత ననుప్రాణితంబై జీవించుచున్నది.

కావున నాజీవమున్ను వాస్తవమయిన యాత్మస్వరూపముగాదు. అనఁగా నాకాశము జలాద్యుపాధులయందు ప్రతిబింబించినదై బింబమయి యెట్లున్నదో అట్టుగానే సర్వప్రాణుల హృదయంబునందు ప్రతిబింబమై బింబమై మాయోపగతుఁడయిన జీవుఁడు స్వాధీనమాయుఁడయిన యీశ్వరుఁడును ఉన్నాడు. కావున ప్రతిబింబస్వరూపుఁడయినందున జీవుఁడును వాస్తవమయిన యాత్మస్వరూపుఁడుగాఁడని తాత్పర్యము.

ఇట్లామాడాల నిశ్చయించి అట్లయితే యాజీవునకాధారంబుగాఁ బ్రకాశించుచున్న వస్తువేదియగునోయని కొంతతడవాలోచించి జ్ఞాపకమువచ్చినదని తనలోనిట్లనియె.

జీవాధారచిద్రూపప్రశంస.

ఆహాహా! ఇప్పుడు నేనెఱింగితిని మిక్కిలి యాశ్చర్యకరంబుగానున్నది. అదియేదనిన, అంతఃకరణమందు ప్రతిబింబించినందున చైతన్యోల్లేఖమనఁగా దృశ్యసంబంధము తద్రూపమైనట్టి కంటకమైనట్టియు, అనాదియైనట్టియు, అందఱికినాత్మయైనట్టియు, ఈచిద్రూపముచేతనే యాజీవమున్న జీవించుచున్నది. ఈయర్థమే సద్దృష్టాంతంబుగా జెప్పఁబడుచున్నది.

ఎట్లంటే, చైతన్యభూమియందనఁగా దృశ్యంబులయందు ప్రతిఫలించినందున వానితో తాదాత్మ్యాభిమానముగల చిద్రూపముచే జీవరూపాయాపుచే బరిమళంబువలెను నిమ్నతఁ వ

దీప్రభాహంబువలెను జేరించుచున్నది. ఆచిత్స్వరూపము సత్యమయినట్టియు జడమయినట్టియునగు చైత్యాంశములను విడువకుండ ననుసరించు హేతువవలన శుద్ధమైనదగుచు జలగర్భమయిన యగ్నివలెనే స్వరూపమును విడుచుచున్నది.

ఈచిన్మాత్రప్రకాశాంబుగా దృశ్యభావనచే తానును జడమయి తాన్యసమంబై మరల తనయందున్న చైతన్యంబుతోనే ప్రకాశింపఁబడుచున్నది. శుద్ధమైనయీచిత్తు విహీనవృత్తిమనోబుద్ధ్యాదిరూపంబుగా ప్రవర్తింపఁబడుచున్నదో అహీనవృత్తినిప్పుడు విచారించెదను అని యిట్లు కోటితపవృడంభించి యిట్లనియెను.

ఎట్టికేలకెయుంగదగిన చిద్విపర్తనిమిత్తమేదో యాటతెలియఁబడియె. జడవస్తువులయందునైతన్య ప్రతిఫలంబు చిద్విలాసంబనఁబడును. అదిపర్యంతముగాఁగల మనోబుద్ధీంద్రియాదులన్నియు వాస్తవంబుగా లేన్నిమైనను అవధానమునఁగా సత్ప్రవృత్తత ఏకాగ్రత యని తాత్పర్యము. అట్టియుక్రమవృత్తిలేనందున నుత్పన్నమైనది అనఁగా నాత్మకుస్వరూపనిష్ఠయభావరూపమైన ప్రమాదంబుచే మనోబుద్ధ్యాదులుదయించినందున నట్టిప్రమాదమునఁగా స్వరూపంబును మఱచుటయే నానారూపంబుగా వివర్తించుటకు హేతువని తాత్పర్యము.

మహాసత్త్వయును రెండవ నామమునుగల్గినట్టియు, నిష్కళంకమైనట్టియు, సర్వసమమైనట్టియు, పరిశుద్ధమైనట్టియు, అహంకారరహితమైన స్వరూపముగల్గినట్టియు, ఒక్కమాత్రయును లేక స్వల్పముగానైనను స్ఫురించునట్టియు, నిర్మలంబైనట్టియు, నిత్యోదయంబుగల్గినట్టియు, బ్రహ్మపరమాత్మాదినామంబులచేఁగీర్తింపఁదగినట్టియు, సర్వాత్మకంబైన యొకమహాచిత్తయున్నదని యిట్లు ప్రతిదినంబునందునాచూడాలస్వాత్మయందె రతిగాఁదగుటచేతను అంతర్ముఖురాలైనందునను మిక్కిలి ప్రమోదంబునొందుచు ప్రకృతిస్థితిని విచారించుచున్నదాయెను. దేనియందును రాగములేనిదై యాసక్తిలేనిదై యిష్టానిష్టములులేనిదై హేయోపాదేయములేనిదై దేనియందును ద్వేషములేనందున దేనినివిడువక యే దేనియందును రాగములేనందున దేనిని నిగ్రహింపకయుఁ బ్రకృతాచారంబునందు సంచరించుచుండెను.

అంతట పరిపూర్ణమైన పరమాత్మనొందుటయనే మహాలాభముచే బరిపూర్ణమైన యంతఃకరణముగల యాచూడాల పాటలీకుసుమంబోలె నిది చప్పశక్యముగానిదై ప్రకాశించెను. స్వవివేకవశమునమునత రాభ్యాసము వలనఁగల్గినయాత్మలాభంబుచేత నాశోభనాంగ నూతనమైనపుష్పలతవలెప్రకాశించుచుండెను. పిమ్మట నొకకాలంబున నాశిఖిధ్వజుండు యన్యనకాలంబునకన్న నధికమైన శోభగల్గినట్టియు సర్వావయవసుందరియైన యాచూడాలనాలోకించి మిక్కిలి యాశ్చర్యమునొందియిట్లనియె.

ఓసుందరీ! సిప్పుడుదల యత్యంతంబునాఁడు దివ్యమై విచిత్రమైన యాభరణంబులచే మాటిమాటికి నలంకరింపఁబడినట్టి నిర్మలమైన శరీరకాంతిచే మిక్కిలియు మనోహరంబుగా ప్రకాశించుచున్నావు. పూటపూటకు నమృతపానముచేతనంబు నిండినట్లు పొందశక్యముగానిపదంబును బొందినట్లుయును

శాంతమైన యానందంబుచే బరిపూర్ణమైనదానవుగాను బ్రకాశించుచున్నావు. ఓవరారోహిణీ! నీవు స్వల్పము భోగంబులవిషయమై దైన్యంబుఁబొందకయుండుదానవుగాను, శాంతమైనదానిగాను, సాధువైనదానిగాను, సర్వసమత్వమునొందినదానిగాను, గాంభీర్యముగలదానిగాను, నిర్మలమైనదానిగాను గాంచుచున్నానని శిఖిధ్వజుఁడు పల్కఁగా చూడాల తనయనుభవంబును వినిపింపఁ దొడంగి యిట్లు ప్రారంభించెను.

చూడాలానుభవము.

కించిత్తైనను నానాత్వంబులేదని శ్రుతిచేనిషేధింపఁబడినందున సత్తుగాక ప్రతీయమానమగుటవలన నసత్తునుగాక యిట్లునస్తనియు నసత్తనియు వ్యవహరించుటకు నయోగ్యంబైయుండుటవలన స్వల్పంబుగాక కించిత్తుగాకయున్నదనియు కల్పితాకారంబు గల్గుటవలన కించిన్మాత్రంబై యున్నదనియుఁ దృశ్యంబగు నీప్రపంచముయొక్క భావనవిధి మూలంబుగాదనియు నణువుగాదనియు శ్రుతిచేసకలవిశేషంబులయొక్క నిషేధంబువలన నన్నిటికి విలక్షణంబైనందున స్వల్పంబుగాక కించిత్తుగాకయున్నదనియు మహాసత్తాత్మకంబైన యొకానొకయాకృతిచే నుపలక్షితంబగుటవలన కించిన్మాత్రంబు గలదనియుఁ బల్కఁదగునట్టి పరబ్రహ్మంబునొందితిని గావుననట్టికాలాతీతంబదియనియుఁ బల్కఁగా కించిత్తుగాక కించిన్మాత్రంబునగు నీప్రపంచభావనవిధిని కల్పిత్తుగాక కించిత్తు అగు నాబ్రహ్మభావంబునొందితిని.

కావున నిట్టిసత్యాంతిగలదాననైతినని తాత్పర్యము. ఈసర్వంబును పరిత్యజించి తదితరమైనట్టియు సత్యము నసత్యమునగు సర్వంబును కొంచి ఎల్లప్పుడును ముకమందున్నందున నిట్టిశాంతిగలదాననైతిని. దీనియర్థమేమనిన, నీసకలజగంబును బరిత్యజించి యూహింప్యంబునకు విలక్షణమైనట్టియు, సర్వాత్మకంబైనట్టియు, ఆభాసంబగుటచే సత్యమైనట్టియు, కల్పింపఁబడినయాజగంబునం దనుప్రవిష్టంబగుటచే నసత్యమైనట్టియు బ్రహ్మంబునందుండుటవలన నాశ్రయించియున్నాను. అందువలన నిట్టిశాంతిగల్గియుంటిని. కించిత్తైనదియు కించిత్తుగానిదియునగు నేవస్తువుయొక్క పుట్టుటను ఉండుటను లయమునొందుటను నెఱుఁగుదురు. ఏవస్తువు మహాసత్తాస్వరూపంబైనందున కించిత్తనగాస్వల్పమైనదో విశ్వలక్షణవిలక్షణంబగుటవలన కించితనఁగా స్వల్పముగానిదై యున్నదో అవస్తువెట్లున్నదో ఎట్లుదయించుచున్నదో ఎట్లువిలయంబునొందుచున్నదో అది నేనెఱుంగను. అనఁగా సృష్టిస్థితిలయంబులు ప్రకారంబుగానున్నదో ఆసర్వంబును నేనెఱుంగుదననియుఁ దుఃఖానన నిట్టిశాంతిగల్గియున్నాననియు తాత్పర్యము.

అనుభవింపఁబడినట్టియు ననుభవించిమారంబుగా విడువఁబడినట్టియు భోగములనుగూడ ననుభవించినట్లుగానే సంతోషించుచు పార్శ్వక్రోశంబులఁబొందకయున్నందున నిట్టిశాంతిఁబొందితిని. దీని యర్థమేమనిన, పూర్వమనుభవింపఁబడి దూరంబుగావిడువఁబడిన భోగంబులయందు నిప్పుడనుభవింపఁబడని భోగంబులచేతను సంతోషించుచున్నాను.

రాగద్వేషములులేనందున హర్షమును కోపంబును బొందకయున్నాను. కావున నిట్టి కాంతినొందితిని. అనఁగా ననుభవించి విడిచినవానినైన్ని అనుభవింపఁబడని వానినైన ప్రకృతమందైన వియోగము సంయుక్తమై భేదము లేనందున పక్షపాతము లేదని తాత్పర్యము. మఱియొకపక్షము అనుభవించినవైనను, ననుభవించనివైనను, దూరమందున్నవైనను, సమీపంబుననున్నవైనను, భోగంబుల యెడల పక్షపాతము లేనందున దూరంబుగానున్న భోగంబులచేతఁగూడ మనుపనుభవించిన దానిచేతనువలెనే సంతోషించెదను.

రాగద్వేషాభావంబుచే శోకహర్షంబులనొందనట్టి నిట్టి కాంతిగల్గియుంటిననియు ఆకాశసంకాశమైన కేవలమైన హృదయంబును నొక్కటెను రమించుచున్నానుగాని రాజలీలలయం దెప్పుడును రమించనందున నిట్టి కాంతిగల్గియుంటిని, దీనియర్థమేమనఁగా ఆకాశమువలె పరిపూర్ణమైనట్టియు, నిర్మలమైనట్టియు, హృదయంబువలె సర్వాంతరంబైయుప్పారుస్వాత్మయందే రమించుచున్నానుగాని రాజలీలలైన నృత్యగీతవాద్యంబులయందు రతిని బొందని దాననగుటచే నిట్టి కాంతి గల్గియుంటిని. కించిత్తునుగాని రూపమెప్పేటట్టుగా జగంబులకు నేనే ప్రభువనని యంతఃకరణమందు సంతసించుచుంటిని. దానియర్థమెయ్యదనఁగా సర్వవిలక్షణంబగుటచే బ్రహ్మంబు కించిత్తనఁగా స్వల్పంబునుగాక చిన్మాత్రంబైయున్నది. అందువలన నేనును అట్లుగానే కించిత్తుగాని చిన్మాత్రరూపంబుగలదాననైనందున నేపరమాత్మ సర్వాంతరస్థుఁడై సర్వభూతంబులకు నియామకుఁడగుచున్నాఁడన్న శ్రుత్యర్థప్రకారంబుగా సర్వంబునకు నియామకురాలనగుటవలన సర్వజగంబులకును ప్రభువునని యిట్లాత్మయందెల్లప్పుడును సంతసించుచున్నాను. కావున నిట్టి కాంతిగల్గియున్నాననియు కృశించిన రాగద్వేషంబులు గల్గినట్టియు శాస్త్రదృష్టులయందుత్పన్నమైనట్టియు నగు ప్రజ్ఞలనైన చలికలలతోఁగూడ నెల్లప్పుడు రమించుచున్నాను.

కావున నిట్టి కాంతిగలదాననైతిని. చిత్తనేత్రేంద్రియములచే దేనిని జూడఁగలను. దానిం జూడకయుండియు నట్టి అతిదూరమైన దానిని నెల్లప్పుడు జూచుచుంటిని గాన నిట్టి తేజస్సు గల్గియుంటిని. దీనియర్థమేమన దూరస్థమైన యేవస్తువును నేత్రంబులచే జూచుచున్నానో, సమీపమందున్న యేవస్తువును త్వగింద్రియాదులచే నెఱుఁగుచున్నాననఁగా తెలిసికొనుచున్నానో, అతీతంబు నప్రాప్తంబు నగు నేవస్తువును చిత్తంబుచేఁ జూచుచున్నానో, అట్టి చిత్తనేత్రేంద్రియంబులచేఁ గ్రహింపఁదగినవానినన్నిటిని చూడక వానికన్న నన్యమైనట్టియు విశ్వవిలక్షణంబైన పరమాత్మవస్తువునే యెల్లప్పుడు చూచుచున్నాను. కావున నిట్టి కాంతిగలదాననైతినని యామాటలప్పట్టికై నని పల్కి వారిడియు శ్రీవసిష్ఠుం డిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! యిట్లాత్మయందె విశ్రాంతినొందుచున్న యా యంతరాంగన పలుకఁగా నాశిఖిధ్వజుఁడా వాక్యంబులయర్థంబును దెలిసికొనలేక అట్టహాసము చేసి యిట్లనియె. ఓ వరవర్ణినీ! బాలవైననీవు నేనెట్లురమించుచున్నానో నీవునట్లుగా నేరమించుచున్నావుగదా. రమించవనేమిది శ్రేయసందర్భపుమాటలేల పల్కెదవు. ఇంకనీమాటలువాని నామనస్సు రంజిల్లునట్లుగా రాజలీలలనే నివిలాలో రమించినట్లుగానే యిట్టుదని రమింపుము. మిథ్యాలాపంబులాడకుము.

కించిత్తుగాక సహించినట్టైన యీవిశ్వంబును విక్షిపించనసే మూఢుడు తరతమను తెలిసికొనుచు ప్రత్యక్షంబుగానున్న పృథివ్యాదివస్తువులను విడిచి యప్రత్యక్షంబుగానున్నవస్తువు నెఱుఁగఁగోరు చున్నాఁడో అట్టిప్రత్యక్షసద్రూపంబును విడిచినవాఁడెట్లుశోభించుచున్నాఁడు. విమూఢుఁడు అనుభవింపఁబడని భోగంబులచేతనే సంతసించుచున్నానని తలఁచి ప్రాప్తమైనభోగంబులను విడుచుచున్నాఁడో యామూఢుఁడు ప్రాప్తభోగపరిత్యాగంబుచే దరిద్రుఁడువలె నిర్భాగ్యుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము. ఒకానొకకోపనుగ్గలవాఁడు భోగ్యవస్తువులు చూడఁబడుచున్నస్ఫటికస్వకాంతసన్నిధిని నున్న స్ఫటికశిలాయుగ్మములయందు గూర్చున్నవాఁడైనస్ఫటికశిరోమణివలెం బున సిద్ధమైనదానినన్నిటిని విడిచిపెట్టి దుఃఖించుచున్నాఁడు అట్లుగా నేయని తాత్పర్యము. ఎవఁ డుత్తమురాలిం ప్రియముల చే సేవవస్తువులను కావిసికొనుచున్నాఁడో అట్టి దృశ్యవస్తువులను బాధక నియమ దృశ్యవ్యతిరిక్తమైన యితరవస్తువును బాచుచున్నానను స్త్రీమొదలైన యసందర్భప్రలా పంబులను విడువకయున్నవాఁడెట్లు శోభించుచున్నాఁడు అట్లుగావున సోసుందరీ? నీవుబాలవు ముగ్ధవు, చపలతఁగలదానవును, విలాసవంతురాలవును గావున నానావిధంబులయిన సల్లాపంబుల చేతను విలాసంబుల చేతను ఇదివఱలో క్రీడించినట్లుగానే యిటుపిమ్మట నున్న సుఖంబుగా క్రీడింపుము.

అనియట్లు శిఖిధ్వజుండు చెడనప్పుడే ప్రియురాలయిన చూడాలను హాస్యముచేసి యాచూ డాలయున్న గృహంబువెడలి మాధ్యాహ్నిక స్నానంబులకై స్నానగృహంబునకేగెను. పిమ్మట నాచూడాలయు తనప్రియుఁడాత్మయందు విశ్రాంతినొందనందున మనోహరంబులయిన యానాటా ట్యంబులభావంబు దెలిసికొన లేదాయెనని ఖిన్నురాలయి స్వవ్యాపార పరురాలాయెను.

ఆయాప్రకారంబులుగా భిన్నభావంబులుగల యాదంపతులకాయారాజలీలచే బహువర్ష ంబులుగ్రమించిన యనంతరంబున నొకప్పుడు నిత్యతృప్తురాలయినను వియుత్ప్రయత్నమైనను యాచూ డాల ఆకాశగమనాదివిద్యాపాఠంబును జేయుటకిచ్ఛయించెను. పిమ్మట నాచూడాలసకలభోగంబు లను నాదరణచేసి యాకాశగమనసిద్ధికొఱకు జనసంపర్కరహితమైన స్థలంబునకేగి యచ్చట నాచూ డాలయొక్కరుసుఖాసనంబున స్థిరంబుగానున్న శరీరముగలదై ప్రాణవాయువు నూర్ధ్వంబుగా నకర్షించుటకు చిరకాలాభ్యాసముగావించెనని మునిపుంగవుండు పలుకఁగా శ్రీరామభద్రుం డిట్లనియె.

ఆకాశగమనాదిసిద్ధి.

ఓబ్రహ్మస్వరూప! ప్రాణగతివిశేషంబును చిరకాలమభ్యసించుచు నేయభ్యాసపరుండు ఆకాశగమనాదిఫలంబు సిద్ధించుచున్నదో యానతీయవలయునని శ్రీరామమూర్తి వేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

వచనకావ్యము.

ఓ శ్రీరామచంద్రా! ప్రాప్తమైన యీ ప్రాణాదివాయువులయభ్యాస క్రియాసిద్ధిఫలంబులను జెప్పెదవినుము. చిత్తగతంబులయినట్టియు బాహ్యవస్తువులకన్న నితరవస్తువిషయంబులైన సకలవాసనలను విడిచిపెట్టి యుపాయభేదంబులచేతను, తపము ప్రాణులచేతను, గుణాదిధ్యానంబులను సంకోచపఱచుటవలనను బవిత్రంబులును హితంబులును మితంబులునగు నాహారంబులను, నిర్వికారంబుగా నాసనంబులను రక్షించుటవలనను, యోగశాస్త్రార్థంబులఁజక్కగా ననుసంధానము చేయుటవలనను, యోగానుష్ఠానంబువలనను, యోగజ్ఞులసంఘంబువలనను, సర్వకర్మంబులలోక సర్వధర్మములయొక్క త్యాగపూర్వకంబుగా సుఖంబునొందుటవలనను ప్రాణాయామంబులయొక్క ఘనాభ్యాసంబువలనను, క్రోధలోభాదులను నిశ్శేషంబుగా విడుచుటవలనను, భోగత్యాగంబువలనను, ప్రాణాదివాయువులు రేచక కుంభక పూరకంబులయందు జక్కగ స్వాధీనంబులు గాఁగలవు.

తత్త్వజ్ఞుండగు పురుషుండు నియామకుండగుటవలన ప్రాణాదివాయువులు ఖేచరత్వము వలెనుండఁగలవు. ప్రాణాదులజయంబుచే రాజ్యాది మోక్షాంతంబులగు సకలసంపదలను అణిమాద్యష్టైశ్వర్య సిద్ధియుఁ గల్గుచున్నవని యెఱుంగుము.

అంతటను మండలాకారమైన యాకృతిగల్గినట్టియు, పార్శ్వస్థానమైన నాభిక్షేత్రదేశంబునాశ్రయించినట్టియు, వీణాదండము యొక్క యగ్రభాగంబున జుట్టినట్లుగానున్న తంత్రులచుట్టలోను వీటిలోనున్న నడిలోను సమానమైనట్టియు, బ్రహ్మాదికీటాంతములైన నిఖిలజంతువులయందు నున్నట్టియు, శీతబాధచే చుట్టుచుట్టుకొని నిద్రించుచున్న సర్పముయొక్క దేహంబువలె మండలాకారముగల్గినట్టియు, నాడీశతంబుచే నావరింపఁబడినట్టియు, అంత్రవేష్టనికయని ప్రసిద్ధమైన యొకానొకనాడి వాయువుచే నెల్లప్పుడును చలింపఁబడుచుండును. అంత్రవేష్టనికానాడి యొక్క కదళీపుష్పంబువలె కోమలంబైన యభ్యంతరమునఁగా మధ్యంబున గోపింపఁబడిన సర్పంబువలె నెల్లప్పుడు నిట్టూర్పువిడుచుచుండి సకలదేహంబులను కారణంబై యూర్ధ్వముఖంబుగలదై సకలశక్తులకునుల్లాసంబును బుట్టించుచు స్పందంబులకు హేతువై పవనసంబంధమైన యుత్కృష్టమైన శక్తియున్నది.

ప్రాణశక్తి.

అట్టి ప్రాణశక్తియందు హృదయకోశంబుననున్న సకలనాడులున్ను సంబంధించియే యున్నవి. స్పందస్పర్శసంవిత్కలాక్రియలకు హేతువైనట్టియు, నిర్మలమైన యీ ప్రాణశక్తి యంతఃకుండలియని చెప్పఁబడుచున్నది. ఆశక్తియే బంధహేతువైన కలనచే కలయనియు జ్ఞానోత్పాదకంబగు చేతనంబుచే జిత్తనియు, నభ్యాసనిశ్వాసప్రవర్తకంబైన జీవంబుచే జీవమనియు, మననహేతువగుటచే మనస్సనియు, వివిధములైన సంకల్పనవలన సంకల్పంబనియు, నిశ్చయాత్మకంబైన బోధవలన బుద్ధియనియుఁ జెప్పఁబడుచున్నది.

జీవను డహంకారాత్మకతను బొందినదగుచున్నప్పుడు పుర్యష్టకంబను నామంబును బొంది ప్రకాశించుచున్నది. దేహగతంబైన కుండలియే యవ్యక్తమంబైన యాజీవశక్తియే ప్రాణాపానస్వరూపముగుటచే నూర్ధ్వాధోగమనంబు గల్గియున్నది. ఆప్రాణశక్తి ప్రాణమయంబగుట వలన నంత్యాయు నూర్ధ్వభాగంబునకుగాని, యధోభాగంబునకుగాని, వెళ్ళినట్టాయెనా అందువలన జీవుండు మృతినొందుచున్నాడు. ఆప్రాణశక్తి వాయునిరోధాభ్యాసంబు వలన నూర్ధ్వాధోగమనాగమనంబులను విడిచి సర్వప్రకారంబులచేతను దేహమందే యున్నట్టాయెనా లోపలనే వాయువు నిరోధింపబడిన హేతువువలన నాజీవునకు వ్యాధులు జరామరణంబులు నశించుచున్నవని వసిష్ఠమహాముని పల్కంగా శ్రీరామభద్రుండిట్లనియె.

ఆధివ్యాధులు.

ఓ మునీశ్వర! శరీరమునందాధివ్యాధులెందువలన బుట్టుచున్నవో, ఎందువలన నశించుచున్నవో, సవిస్తరముగా నానతీయవలయునని వేడంగా శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! శరీరసంబంధమైన దుఃఖహేతువు వ్యాధియనియు, వాసనామయమైన మానసదుఃఖహేతువు ఆధియనియుం జెప్పుదురు. ఈరెండువిధంబులైన దుఃఖంబులు తత్త్వజ్ఞానాభావమందజ్ఞానము వలనం బుట్టుచున్నవని యెఱుంగుము.

తత్త్వజ్ఞానము లేనందున నింద్రియంబులను జయింప నశక్యముగా నందువలన రాగద్వేషంబులు క్షీణింపకుండ విశేషంబుగాం బ్రవర్తించవలెను హేతువుచే గల్గిన జడతవలన నాకీనసువ్రాప్తమైనదనియు నిదిప్రాప్తముగా లేదనియు, నిబిడమైన మోహంబును గలుగంజేయు సాధులు దుర్వృత్తులను మంచుసమూహంబులవలె వృద్ధిబొందుచున్నవి. పూర్వోక్తప్రకారంబుగా నాధిరూపమైన యిచ్ఛలు మిక్కిలి స్ఫురించుటవలన మూర్ఖత్వము దట్టమగుచుండంగా దోషయుక్తంబైనయన్నమును భుజించుటవలనను, స్మశానాది దుష్టప్రదేశంబులయందు దిరుగుటవలనను, సంధ్యాదిదుష్కాలంబులయందు భోజనాదుల నాచరించుటవలనను, శవవహనాది దుష్క్రియలు సల్పుటవలనను, కుష్ఠాదిరోగంబులుగల జనులతో సాంగత్యముసేయుట వలనను, దుష్టభావంబులగు క్రోధాదుల నధికంబుగా భావించుటవలనను ప్రాణసంచారమార్గంబులైన నాడులయొక్క క్షీణత్వంబువలనను, నతిపూర్ణత్వంబువలనను, రంధ్రసంతతులయందు ప్రాణంబులు సమముగా సంచరింపకుండ వైషమ్యంబు నొందుటవలనను, శరీరంబు పటుత్వంబు నొందకుండనప్పుడు దుఃఖహేతువులగు వాతాదిదోషంబులవలనను దేహంబునందు వ్యాధులు పుట్టుచున్నవి.

వర్షాకాల గ్రీష్మకాలంబులయందు నదీప్రవాహంబువలె వృద్ధిక్షయంబుల నొందుచున్నవి. పూర్వజన్మమందైనట్టియు నీజన్మమందైనట్టియు యేశుభాశుభరూపవాసనలుగలవో వానిలో నేది ప్రబలమైనదో యదియే యావాసనకనురూపమైన శుభస్వప్నవహారమంబినను, అశుభస్వప్నవహారమంబై

నము, బ్రవర్తింపఁ జేయుచున్నది. అనఁగా నందు దుర్వాసనా వశంబున వ్యాధిహేతువైన యనాచారము జేయుచున్నాఁడని తాత్పర్యము.

ఓ శ్రీరామచంద్రా! అధులు వ్యాధులు నీపూర్వోక్త ప్రకారంబుగా భూతపంచకంబు వలన బుట్టుచున్నవి. అవియెట్లుగా నశించుచున్నవో అటిక్రమంబు నెఱుంగించెద నాకర్ణింపుము. ఆధియనఁగా మనస్సంబంధిభయము సామాన్యంబనియు సారభూతంబనియు రెండువిధంబులుగానుండు. అందు వ్యవహారమాత్రంబునకు హేతువైన యాధి జ్ఞానులకును అజ్ఞానులకును సమానమగుట వలన సామాన్యంబనఁబడుచున్నది. జన్మంబునకు హేతువైన యాధిదృఢమైనంగున సారమనిచెప్పఁబడుచున్నది. అనఁగా శుద్ధవాసనా మయమైన యాధి సామాన్యంబనియు మలినవాసనామయమైన యాధిసారమనియును తాత్పర్యము.

ఈరెంటిలోను వ్యవహారమాత్ర ప్రయోజనంబులగు నాధులు కోరినవస్తువులు లభించినంతటనే కోరికెనివర్తించుటయనునిత్యంబగుట వలన నిష్టవస్తువులభించినమాత్రంబుననే నశించుచున్నవి. ఆట్టుల నాధులు నశించుననంతటనే అధులువలన బుట్టినవ్యాధులు నశించుచున్నవి. అవిద్యామయంబైన సారభూతమైన యాధియుదిరజ్జువేగాని సర్పంబుగాదని రజ్జుస్వరూపజ్ఞానము గలుగునంతవరకును సర్పభ్రాంతి నశించనట్లుగా నాత్మజ్ఞానములభించునంతవరకును నశించదని యెఱుంగుము. ఆధి సంబంధములేక యుప్పుటునట్టి వ్యాధులు చికిత్సకాది శాస్త్రంబులయందుఁ జెప్పఁబడినకల్కకషాయాది ద్రవ్యంబుల వలన నారోగ్యహేతువులైన సారావిమంత్రంబుల వలనను దేవబ్రాహ్మణులనర్చించుటయుసంతర్పణయు మొదలుగాగల శుభక్రమంబుల వలన నశించుచున్నవని నీవెఱుంగుదువుగదా యని మునిశ్రేష్ఠుండు పల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియె.

అధులచే వ్యాధులెట్లు జన్మించుచున్నవో అవియెట్లునశించుచున్నవో యదినిర్మలోక్తిచే నానతీయవలయునని వేఁడఁగా శ్రీవసిష్ఠుఁడిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! చిత్తము వలనంబునొందునపుడు శరీరము ధాతువులు కట్టను చిత్తాయత్తంబు గాన శరీరంబు మిక్కిలి క్షోభనొందుచున్నదికావున నట్లులోనయుక్తంబైన జంతువు తనముందు భాగమునే చూచుచుండఁగా నితరమైన వస్తువిశేషంబునెట్లు చూడగలఁడు. అట్లుగావున నపుడు ముందుమార్గంబు నాలోచింపఁజాలక శరవిద్ధమైన మృగంబువలె ప్రకృతపు మార్గమునువిడిచి కుత్సితమార్గంబున బరువిడును. అందువలన చర్మంబును మాంసంబును రక్తంబును మెదడును మజ్జయు నెముకలును శుక్లంబుననెడి యీసప్తధాతుమయంబైన శరీరముయొక్క క్షోభవలన ప్రాణాదివాయువులు సమమైన గమనమునువిడిచి విషమగతిగా నడుచుచున్నంతన నాడులును విషమస్థితిని బొందుచున్నవి.

ఇట్లు ప్రాణంబులయొక్కయు నాడులయొక్కయు వైషమ్యహేతువు వలన భుక్తమైనయన్నంబులు నాడోద్రేకముగల్గునట్లుగా నజీర్ణత్వంబును అతిజీర్ణత్వంబును కుజీర్ణత్వంబును బొందగలవు. అట్టి యజీర్ణత్వాదులు నొందినయన్నంబులు పరిపాకవశంబున వ్యాధిరూపత్వంబును బొందగలవు. కావున నీపూర్వోక్తప్రకారంబుగా నాధులవలన వ్యాధులుద్భవించుచున్నవి. అట్టి యాధులు నశించుచుండఁగా వ్యాధులును నశించుచున్నవి. ఆరోగ్యహేతువులైన మంత్రంబులచే నెట్లు వ్యాధులు నశించుచున్నవో యాకింబుఁ జెప్పెద నాకర్ణింపుము.

హరీతకీ ఫలంబులెట్లు స్వభావంబుచే విరేచనంబు సేయుచున్నవో అట్లుగా సేయఁదలఁచిన యుక్తమంత్రవర్ణంబులు నారోగ్యంబునకు తగిన ధ్యానవశంబున రోగనివృత్తిరూపమైన కార్యంబు సేయుచున్నవి. ఇట్టియాధినాశనంబు వలన నాధిజన్యమైన వ్యాధియు నెట్లు నశించుచున్నదనిన వినుము. పవిత్రమైన శివపూజాదిపుణ్యకర్మచేతను సాధుజనుల శుశ్రూషచేతను పాపక్షయంబు ద్వారా సంఘర్షచే సువర్ణము వలెను మనస్సు తత్వశుద్ధిచే నిర్మలత్వంబు నొందుచుండఁగా పూర్ణచంద్రుఁడుదయించినప్పుడు భువనంబునందు నిర్మల ప్రకాశము గల్గినట్లు సత్త్వవృద్ధివలన దేహంబునందానందసుఖము వృద్ధిఁబొందుచున్నది.

ఇట్టి సత్త్వశుద్ధిచేఁ జిత్తనైర్మల్యంబు గలుగఁగా ప్రాణవాయువులు క్రమంబుగా సంచరించుచున్నవి. అట్టి ప్రాణవాయువులయొక్క సమగతిచేఁ భుజింపఁబడిన యన్నంబులు జీర్ణమగుచున్నవి. అందువలన వ్యాధులెల్ల నశించుచున్నవి. ఆధివ్యాధులయొక్క నాశోత్పత్తులిట్లు నాచేఁ జెప్పఁబడియె.

ఇంకఁ బ్రకృతమైన కుండలినీవిషయంబైన యోగంబును జెప్పెద నాకర్ణింపుము. పూర్వోక్తమైన యంతఃకుండలినీవిషయంబైన యోగంబును జెప్పెదవినుము. పూర్వోక్తమైన యచ్యుతుఁడ విద్యుద్వ్యాప్తకంబనే నామాంతరంబుగల జీవునకు పంజరంబునకు పుష్పమంజరివలె ప్రాణమైన దానినిగా నుత్తలంగుము. అనఁగా పుష్పములకు తీయఁదనంబు పరిమళంబెట్లున్నదో అట్లుగానే కుండలినీశక్తియుండఁగా జీవమున్నదని తాత్పర్యము.

నిరంతరము పూరకాభ్యాసవశంబున నెప్పుడా కుండలిని పూరించి నిరాకారంబుగా నుండుచున్నదో అప్పుడు మేరుతుల్యంబైన స్థైర్యంబనఁగా సుస్థిరత్వంబు శరీరంబునకు స్థూలత్వాదులను బొందుచున్నది. ఆకుండలిని పూరకక్రమంబుచే పూర్ణమైనట్టియు నంతరాయ్యము ఁగా దీర్ఘమైనట్టియు ప్రాణవాయువు గల్గునట్లుగా నెప్పుడు పూర్ణ్వగతిభావనచే నూర్ధ్వంబుగానున్న యాకాశప్రదేశంబును బొందింపఁబడుచున్నదో చెట్టుచేతనలిసియున్న యొకానొక పురుషునిచే యొకానొకనిచేను విశ్రమించి ఘర్మత్రమును బోగొట్టుకొనుటకు తనశరీరము సీతలమైన ఛాయాదోరభాగంబు నెట్లుపొందింపఁబడుచున్నదో అట్లుగా సేయుని తాత్పర్యము.

అప్పుడా కుండలిని సర్పమువలెనే దండాకారంబును బొందినదై దేహబద్ధమైన సకలనాడులను లతలనువలె తీసికొని త్వరగలదై యూర్ధ్వంబుగాఁ బోవుచున్నది. మఱియు నెప్పుడు రంధ్రము లేకుండ వాయువుచే పూరింపఁబడిన చర్మభస్త్రిక యనఁగా తిత్తి జలముపై నరుని యెట్లుగాఁ దేల్చుచున్నదో అట్లుగానే యీసమస్తదేహంబును తేల్చుచున్నది. అనఁగా నాకాశమునందు త్రిప్పుచున్నదని తాత్పర్యము. అట్టియభ్యాసవిశేషముగల యోగముచే యోగులు దరిద్రులింక్రపడవినివలె నాకాశగామిత్వంబు నొందుచున్నారు. కుండలినీరూపమైన ప్రాణశక్తి సుషుమ్నాఖ్య నాడియందు సంచరించుటచే బ్రహ్మరంధ్రముపైని శిరస్సునందు ద్వాదశాంగుళపరిమితంబైన యాకసంబున సర్వనాడీనిరోధకంబైన రేచకాభ్యాసరూపమైన ప్రకృష్టయోగంబుచే నెప్పుడు ముహూర్తకాలమాత్రము స్థితిని బొందుచున్నదో అప్పుడు సిద్ధవిద్యాధరాది ఖేచరుల [illegible] చున్నది.

ఎట్లనిన, స్వరూపచైతన్యమునకు సమీపమునందున్నందుననే చైతన్యప్రాప్తిచేఁ బ్రకాశించుచున్న బుద్ధియనే నేత్రంబుచే నాకాశంబునందున్న ఖేచరులు స్వప్నదశయందువలెఁ జూడఁబడుచున్నారు. అట్లుచూడఁబడుటమాత్రమేకాదు, తనచేతనపేక్షింపఁబడిన యణిమాదిసిద్ధులనుగూడ నాసిద్ధులొసఁగుచున్నారు.

పరకాయప్రవేశము.

ఓ శ్రీరామచంద్రా! ఇంకపరకాయప్రవేశ ప్రకారమును జెప్పెద నాకర్ణింపుము. వక్త్రంబునకు వెలుపల ద్వాదశాంగుళపరిమితంబైన యాకాశప్రదేశంబున రేచకాభ్యాస రూపమైన యోగవిశేషంబుచే చిరకాలము ప్రాణవాయువుస్థితిని బొందింపఁబడినట్లాయెనా పరకాయప్రవేశసిద్ధిని బొందుచున్నాఁడు అనియిట్లు వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామచంద్రుండిట్లనియె.

ఓభగవంత! సూక్ష్మమైన పాతాళరంధ్రాదులయందు ప్రవేశించుటకును ఆకాశంబునందు వ్యాపించుటకును ఈశరీరంబు సూక్ష్మత్వంబును స్థూలత్వంబును ఎట్లుపొందఁబడుచున్నది. అనఁగా నొక్కశరీరము ప్రమాణభేదంబు నెట్లుపొందుచున్నదని పలుకఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓశ్రీరామచంద్రా! శుద్ధంబును సౌమ్యంబును సూక్ష్మంబునకన్న నతిసూక్ష్మంబును శీతలంబును శాంతంబునగు నొక్కచిన్మాత్రంబే యీరీతిగా నున్నదిగాని జీవంబును జగంబును జగంబునందున్న పదార్థంబులెంతమాత్రము లేవు.

చిన్మాత్రము జీవుఁడగుట.

అట్టి చిన్మాత్రము సంకల్పంబునకున్ముఖంబైనదగుచు నెప్పుడు తన్నుదానుపచితంబనఁగా గొప్పగావృద్ధిబొందినదిగాఁ జేయుచున్నాదో అప్పుడు కలుషత్వంబునొందినదగుచు జీవుఁడనఁబడుచున్నది.

శరీరము.

అట్టి మూఢాత్ముఁడగు జీవుఁడు తనసంకల్ప భ్రమచే బాలుఁడు యక్షుఁడువలె నసత్యమయిన యీశరీరంబును జూచుచున్నాఁడు. తెలియఁబడిన యాత్మతత్త్వముగలపురుషులు ఏవస్తువును దేనిగా భావించుచున్నారో దృఢభావనచే నావస్తువు నట్లుగాఁ భావింపఁబడిన వస్తువునుగా జూచుచున్నారు. ఆత్మజ్ఞానరహితులును నిరంతర దృఢభావనా బలమువలన విషమునమృతంబుగాను

అమృతత్వమును విషముగాను జేయఁగలదు. అనఁగా విపరీతమయిన దుఃఖములఁ జేయఁదగిన నిషిద్ధ కర్మములు సుఖహేతువగుటను అమృతంబనఁగా సత్కర్మములు నిహితకర్మంబులు దుఃఖహేతువగుటను బొందించుచున్నారని తాత్పర్యము.

ఇట్లు కర్తృత్వచేష్టయైనను అజ్ఞులచేత నైననుప్రతి మేల్తగ్గుదృఢముగా భావింపఁబడుచున్నదో అట్టిది తీట్లుగానే యనుభవింపఁబడుచున్నది. అయుతమనేకములు విరాజింపఁబడినవి. సంకేతమాత్రమనియూహింపఁబడినట్లాయెనా నిజముగా దేహమ్మయగుచున్నది. అసత్యంబైనదని యూహింపఁబడినట్లాయెనా నిర్మలమయిన బ్రహ్మత్వంబునే పొందుచున్నది.

శాస్త్రయుక్తియుక్తంబైన దృఢతరనిశ్చయముగల బుద్ధిగలవారలకు సకలమునుపదప్రాప్తి స్థిరమయ్యెనంతటి యుక్తిభావనాయుక్తియే సులభమయినది. అనఁగా శుద్ధత్వభావనవలన సత్యత్వంబును మహత్వభావనవలన మహిమనుసాధించెయు శ్రేష్ఠలభ్యముగా లభింపఁబడుచున్నదని తాత్పర్యము.

శిఖిధ్వజుని భార్యయైన యాచూడాలయుక్తిమనోభ్యాసంబు వలన సకలమహదైశ్వర్యంబులుగలదాయెను. పిమ్మట నాచూడాల ఆకాశమార్గంబున సంచరించుచు, సముద్రంబులోఁ జొచ్చుచు, భూమండలమునందంతటను బహువేగంబుగా సంచరించుచు, నిర్మలమయినట్టియు శీతలమయిన గంగవలె సకలజగంబులయందును స్వేచ్ఛగా సంచరించుచు, క్షణమాత్రములో సెనిమిట్టినవశంబును కల్పించుకొని బహువిధాకృతులంధరించుచు, పరకాయప్రవేశమును జేయుచు, మరలమైకి వెడలుచు, పెనిమిటిని బోధించుటకుఁ దలఁచుచు, బోధించునుపాయములన్నింటిని జూచుచు, నిట్టిమహాశ్చర్యైశ్వర్యంబులును బొందినంతనే భరితయగుచు స్వేచ్ఛాప్రకారముగా నన్నిదిక్కులను తిరుగుచుండి పెనిమిటికి బహుప్రకారంబులుగా తంత్రికేసనుకనివలె బహుప్రయత్నంబున నాత్మజ్ఞానామృతమును బోధించి కప్పటికిని నునుపైనముఖ్యంబుపై ముత్యంబునకనలేనమమునను నంట్రదాయెను. అనఁగా నతనిమనం బాత్మయందు నిముసమయిన నిలుపఁ జాలెనని తాత్పర్యము.

అశిఖిధ్వజుండతిరతుకున్న బాలుండువిద్యనువలె నాచూడాలనిత్యజ్ఞానాది గుణంబులు గలదానిగా గుర్తించఁగలేదాయెను. ఆచూడాలయునాత్మయందు విశ్రాంతిఁజెందినందువలన తనపతికి తనయమహైశ్వర్య సిద్ధిసంపదను శూన్యకనికిముఖశ్రీయమువలె కనఁబఱచదాయెను. అనియిట్లువసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామభద్రుండువిని మహాత్మురాలయినట్టియు సిద్ధయోగినియైనట్టియు నాచూడాల బహుప్రయత్నంబుచేఁ జేసిన బోధ నాశిఖిధ్వజుఁడు తెలిసికొనఁజాలఁడాయెను గదా? ఇతరులు చేసిన బోధనెవఁడు తెలిసికొనఁగలండని పలుకఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! గురూపదేశమనే యుపాయము జ్ఞానశాస్త్రమందు చెప్పఁబడిన మర్యాదమాత్రమేగాని యాత్మసాక్షాత్కారమునకు శిష్యునిప్రజ్ఞయే కారణంబుగాని యుపదేశము కారణంబుగాదు. అనివసిష్ఠమునీంద్రుండు పల్కఁగా శ్రీరామచంద్రుండువిని జ్ఞానమును గ

శిష్యుని ప్రజ్ఞయే కారణం బైనట్లైతే లోకవ్యవహారమందు గురూపదేశక్రమమే జ్ఞానకారణం బని యెందువలన ప్రసిద్ధం బైనదో యూహనీయమని యనిన వేఁడగా శ్రీవసిష్ఠుం డిట్లనియె. నీవడిగిన ప్రశ్నమునకు సదృష్టాంతంబుగా నుత్తరమును జెప్పెద నాకర్ణింపుము.

కిరాటోపాఖ్యానము.

కిరాటుండనఁగా ధనలాభంబుకొఱకు ద్విగుణత్రిగుణాది రూపంబులయిన ధనంబులను బొందినప్పటికి మఱిమఱికిని యత్నించు స్వభావంబుగలవాఁడు కిరాటుఁ డనఁబడుచున్నాఁడు. వీఁడు వైశ్యుఁడు గాని కిరాతుఁడు గాఁడు. మిక్కిలి కృపణాగ్రేసరుఁ డైనట్టియు, బహుధనధాన్యవంతుఁ డైనట్టియు, నా కిరాటుఁడు వింధ్యాటవియందు బ్రాహ్మణాదులవలె బహుకుటుంబము గలవాఁ డై యుండెను.

ఒకప్పుఁ డా కిరాటుఁడు వింధ్య ప్రాంతమునందు విస్తారమయిన తృణజాలంబుచే వ్యాప్తమయిన జాంగలమనఁగా స్వల్పమయిన జలంబును వృక్షంబులును గల ప్రదేశంబునందు సంచరించుచుండఁగా నొక గవ్వ యచ్చట పడిపోయెను. అతఁ డా గవ్వయందుఁ గల లోభాతిశయంబుచే తృణాదివ్యాప్తమయిన యా జాంగలంబునందు మూఁడు దినములు వెదకఁగా పిమ్మట నా యరణ్యంబునందు పూర్ణచంద్రునితో సమానమయిన గొప్ప చింతామణి ప్రాప్తమాయెను. కావున నా కిరాటుఁడు గవ్వను వెదకుచుండఁగా జగత్తునందలి యమూల్యంబుగాఁ గల చింతామణి యెట్లు పొందఁబడినదో అట్లుగానే గురూపదేశంబును బొందిన శిష్యునిచే స్వాత్మజ్ఞానము పొందఁబడుచున్నది.

ఎందువలననంటె గురూపదిష్టమయిన యుపాయమునే హేతువచే నా కటికానుకుచుండఁగా వెదుకఁబడినదే శ్రుతియుక్తిచేఁ బొందఁబడుచున్నది. విలువలేని యాత్మతత్త్వజ్ఞానంబునకు గురూపదేశము సాక్షాత్కారణముగానప్పటికిని చింతామణికి గవ్వవలె పరంపరగా కారణంబగుచున్నదని యెఱుంగుము. పిమ్మట నా శిఖిధ్వజుఁడు తత్త్వజ్ఞానము వినాగా దున్నంతవ చీఁకటిచే కారణమయి నయుండత్వంబునువలె మిక్కుటమయిన మోహాంబును బొందెను. దుఃఖాగ్నిచే మండుచున్న మనస్సుగలవాఁడై యుధిష్ఠిరపలితంబులు గలమహాదుర్గాములయందును నగ్నిశిఖలయందువలె నాశ కేక బొందదెను. విస్తారమయిన దానములు చేసియు, తీర్థమయిన క్షేత్రంబులు సలిపియు, తీర్థయాత్రలకొఱకు సకలదిక్కులు సంచరించియు, నెంతకును దుఃఖవాహిత్యంబు బొందక చింతాపరవశుఁడై శీనదగుచు రాజ్యంబును విషంబుగాఁ జూచెను.

పిమ్మట నా శిఖిధ్వజుం డొకప్పు డేకాంతస్థలమందున్న తనతోడను గూడుకొని గూడుమంచియున్న ప్రియురాలైన చూడాలతో మృదుమధురవాక్యంబులచే నిట్లనియె. ఓ తన్వంగీ! చిరకాలము రాజ్యమనుభవింపఁబడెను, సకలవైభవంబులును బొందఁబడెను. ఇప్పుడన్నిఁటియందును వైరాగ్యము గలిగియున్నది కావున వనంబునకేగెదను. వనవాసియగు వానిని సుఖదుఃఖంబులు నాపత్సంపదలు

ను స్వాయత్తము చేసికొనఁజాలవు. వనవాసికి దేశభంగముచేతనైన హెచ్చులేదు. వలనఁగల్గిన ఐశ్వర్యమునుండదు కావున మనము రాజ్యమునంఁదుండుటకన్న వనమునందుండుటనధిక సుఖంబుగల్గును మన్నదని తలంచెదను.

విరక్తుఁడగు పురుషుఁడేకాంతస్థలంబునందెట్టిసుఖము గలవాఁడగుచున్నాఁడో చంద్రబింబమునందున్నవాని నింద్రబృహస్పత్యాదిలోకంబులయందైన నట్టి సుఖంబునొందఁజాలఁడు. అందువలన వనమునకే గుట మంచిది కావున ఓ మానినీమణీ! నాకిష్టమయిన యీవనవాసకార్యమునందు నీవు విఘ్నము సేయఁదగదు. కులస్త్రీలు పెనిమిటియిష్టమునకు స్వప్నమందైనను విఘటనము జేయరు. అని యిట్లు శిఖిధ్వజుఁడు ప్రసన్నుఁడై చూడాల మిక్కిలి జాలినొందినదయంబుతో నిట్లనియె.

ఓ ప్రాణేశ్వరా! వసంతకాలంబున పుష్పంబులును శరత్కాలంబున ఫలంబులును శోభించినట్లుగా సముచితకాలంబునందు సల్పినకార్యంబు శోభించుచున్నదిగాని యనుచితకాలంబున సల్పినకార్యంబు శోభించదు. కావున వార్ధకదశయందు వనవాసమువయుక్తమగుచున్నదిగానిమీ వంటియువ్వనవంతులకుచితంబుగాదు. కావున నీవిప్పుడు వనవాసము నాకిష్టముగాదని చూడాలనివారించఁగా శిఖిధ్వజుఁడిట్లనియె. ఓ యిందీవరాక్షీ! యీవనవాసము నాకిష్టమయినందున నీవదానికి నేకొంతమాత్రము విఘ్నము సేయకుము. జనసమ్మర్దరహితమగు దూరమయిన యరణ్యంబునకిప్పట నుండి నేనిప్పుడే వెళ్ళినవానిగా గుర్తెఱుంగుము.

ఓ యనవద్యాంగీ! నీవు మృదువైన దేహముగలదానవును బాలవును గావున నాతోఁగూడ రాజాలవు. అవనవాసము పురుషులకైనను సహింపశక్యము గాదుగదా నీవెట్లు సహించెదవు. కావున నీవు రాజ్యపరిపాలనముసేయుచు నిచ్చట నేయుండవలయును. పెనిమిటి దూరదేశంబునకేగినపుడు కుటుంబభారమును వహించుటయే స్త్రీలకు వ్రతము గావున నీవుసుఖంబుగా రాజ్యపరిపాలనచేయుచు గృహంబునందేయుండుమని ప్రియురాలైన చూడాలను గుఱించిపల్కి మజ్జనభోజనాది దివసకృత్యంబులనుదీర్చుకొని రవిఁ విడువఁబడిన ప్రజావ్యాపారముగలవాఁడై యర్ధరాత్రి కరుగఁగా పన్నముకుళంబులే వక్షోజంబులుగాఁగల యామినీకాంత యవ్వనసంపదనొందఁగా సంతటనా శిఖిధ్వజుఁడు సంధ్యాది కృత్యములుదీర్చుకొని ప్రియురాలైన చూడాలతోఁగూడ మయినాక పర్వతము వలె శయనస్థలమందుశయనించి పిమ్మట నర్ధరాత్రిసమయమున దేశము నిశ్శబ్దముగానుండు నప్పుడు నిద్రించుచున్న భార్యనువిడిచి బయలువెడలి కూడవచ్చేపరివారంబును నేనొంటరిగా వీర చర్యకొఱకేగవలయునుగాన మీరచ్చటికి రావలదని నివారించి బద్ధురాలైన ఓలక్ష్మీ! నీకుమ్రొక్కెద నింకనన్ను విడువుమని వేఁడుకొని తనపట్టణమును బాసి దేశమతిక్రమించెను.

శిఖిధ్వజుఁడువనమున కేగుట.

నదీహా సముద్రంబును బొందినవిధంబుగా నాక్షత్రుండును బహుదేశంబులగానుల్లంఘించి మయినమహారణ్యంబును బొంది పాత్రః కాలమందు మహియొక్క యరణ్యంబును బొందెను.

వచన కావ్యము.

ఇట్లు పండ్రెండు దినములకు దేశంబులు, గిరులు, నదులు, నతిక్రమించి మిక్కిలి ప్రాశస్త్యమయిన పురగ్రామాదులు గల్గినట్టియు, ధ్వనిచేయుచున్న ప్రవాహజలంబులు గల్గినట్టియు, అట్టహాస్యములతో [illegible] ఫలపుష్పమూలంబులుగల వృక్షంబులు గల్గినట్టియు, శిథిలమయిన వేదికలు పర్ణశాలలు మొదలయినవానిచే తెలిసికొనబడిన పూర్వాశ్రమస్థితిని గల్గినట్టియు, మందరగిరిసమీపమందున్న వనమును బొంది యచ్చట సమస్థలంబునందు పర్ణశాల నిర్మించుకొని తాపసచర్యకు దగిన సకల సామగ్రిని తక్షణంబు సంపాదించుకొనెను. నునుపైన వేణుదండమును, ఫలభక్షణమునకు దగిన పాత్రయు, అగ్నిపాత్రము, పుష్పములబుట్టయు, జపమాలయు, కమండలము, శీతబాధను పోగొట్టదగిన బొంతయు, కూర్చుండుటకు దగిన వ్యాఘ్రచర్మము మొదలయిన సామగ్రిని పర్ణశాలయందుంచుకొని పిమ్మట ప్రతిదినమంతయు ప్రథమయామంబున స్నానసంధ్యాజపంబులును, ద్వితీయయామంబున ఫలపుష్పాది సంగ్రహంబును, తృతీయయామంబున దేవతార్చనంబును, చతుర్థయామంబున [illegible] ఫలాదిభక్షణము సల్పుచు సాయంసంధ్యాజపాదికంబును స్తోత్రపాఠంబును సల్పుచు [illegible] పర్ణశాలయందుండి దినములు గడుపుచుండెను.

ఇక పిమ్మట తరువాతయగు చాముండాలయమేలాగున నున్నదో చెప్పెదవినుము. తనతో గూడ శయనించియున్న పెనిమిటి యర్ధరాత్రిసమయమున తన్నొదలిపోయి దూరముగా బోగా నాచాముండాల తనపాలిటి వల్లభుడు తన్నొప్పుడు వదలిపెట్టి చనునో యన్న భీతిచే గ్రామమంతయు వెదకుచు నిదురించుచుండెను [illegible] పతిరహితమైయున్న శయ్యను జూచి ఖిన్నమానసురాలై [illegible] ఖేదమందుచు [illegible] యుండెను. ఆహా [illegible] నానాథుడు పృథివీరాజ్యమును విడిచి యరణ్యంబునకేగెను [illegible] నాకేమి [illegible] యున్నది.

[illegible] న్యాయమైన గతి యని [illegible] చేసెనునాథ [illegible] మునకు [illegible] పెనిమిటి ననుసరించి [illegible] మార్గమున కేగక తనముఖచంద్రుని చే [illegible] చంద్రుడుదయించెనన్న [illegible] జేయుచు ఖడ్గము ధరించి సింహాసనము [illegible] నగర్యంబునకు [illegible] యంతఃపురమున [illegible] లోపల [illegible] జరగవలసినపనినంతయు [illegible] యంతరిక్షమును [illegible] యంత్రశిల్పమున ప్రవేశించి తగిన సమయము వచ్చినప్పుడు [illegible] ఆయా కార్యంబులు చేసి [illegible] గగనస్థలంబున [illegible] శయనతలంబున శయనించి [illegible] లంబున [illegible] మంత్రి [illegible] భూపతియొక్క కారణంబుచే నాక [illegible] భర్త యాజ్ఞా ప్రకారంబుగ నాచాముండాలయు సమబుద్ధిచేసకల సత్కార్యంబులను వృద్ధిబొందించుచు రాజ్యపరిపాలనమును జేయుచుండగా కొన్నిదినంబులు మాసంబులు సంవత్సరంబులు గడచెను. అన్నగా [illegible] సంవత్సరములకు [illegible] నాచాముండాల గృహమందు నుండినని తాత్పర్యము.

పిమ్మట నాచూడాల తనపెనిమిటి సన్నిధి కేగుటకు తనమనమునందు విప్పుడు తటస్థించినదని యాలోచించి మందరగిరి దరికేగుట కర్ధరాత్రిసమయంబున బయలుదేరి గగనమార్గంబున వాయువేగంబుచే నామందరకందరంబును బొందిపెనిమిటి నివృత్తులై యాసనమును ప్రవేశించి [illegible] కుండలాద్యలంకారవర్జితుండైనట్టియు, కృశించినట్టియు, మసివలెనల్లనైన శరీరకాంతిగలిగినట్టియుం, జీర్ణపర్ణంబువలె జరాజర్ఝరితాంగుండై దేహాంతరంబును బొందినట్లున్న పెనిమిటినిజూచి యాసతీమణి యామహద్విషాదంబునొంది తనమనంబున నిట్లు చింతించెను.

తత్త్వంబు నెఱుంగనందున నీతనికి భోగములయొక్క మహాభీతి బహువిధంబులుగా నున్నది. కావున మనస్సు నిర్మలంబుగా నుండనందున నిప్పటికి దుఃఖములు సంభవించినవి. నేనిప్పు[illegible] నాహృదిని [illegible] ఐశ్వర్యసమృద్ధిగలవానిగాను [illegible] భోగ[illegible]సంపదల నొందునట్లుగను చేసెదను కాని యిప్పుడీ యాపమును బరిత్యజించి దూరప్రాంతంబుచే బోధించుటకీ యాసమయంబున కేగెదను. ఈరూపంబుచే బోధించిన చేని ఋషిపుత్రుఁడని నేను చెప్పినట్లు చేయును కావున మునిరూపమున క్షణమాత్రంబులోన తనుస్వమైన యాత్మతత్త్వమును బోధించెదను.

ఇప్పుడు కషాయములనగా రాగాదులయొక్క పరిపాకమనగా నిషిద్ధములను వర్జించుటయు విహితమందు ప్రవృత్తియు మొదలయిన పరిపాకదశచే నిర్మలమైన మనస్సుగలవారుగాన నీసమయంబున నిర్మలమైన యితనిచిత్తంబున స్వాత్మతత్త్వంబు ప్రకాశించుచున్నది. కావున నిప్పుడే సమయంబని యాలోచించి యాచూడాలనిమిషమాత్రము ధ్యానించుచుండెను.

చూడాల మునిరూపమున పెనిమిటి దరికేగుట.

అంతటనన్యభావంబునొంది యొకమునికుమారుడగుచు పెనిమిటియెదుటనిల్చెను. పిమ్మటనా శిఖిధ్వజుండు బంగారువన్నెవలె పచ్చని శరీరకాంతిగల్గినట్టియు, ముత్యములహారముచే నలంకరింపబడినట్టియు, తెల్లనియజ్ఞోపవీతంబులును వస్త్రంబులును ధరించినట్టియు, భూమిని స్పృశించకుండ మూరెడెత్తుగానున్న పాదంబులుగల్గి తనయెదుటనిల్చియున్న మునిపుత్త్రునిగాంచి యా[illegible] దేవపుత్త్రుఁడనుగాని మనుష్యమాత్రుండుగాఁడని నిశ్చయించి శీఘ్రముగాలేచి పాదుకలు విడిచి యెదురుగానేగి ఓదేవపుత్త్ర నీకునమస్కారము ఈయాసనంబున గూర్చుండుమని తనచేతితో [illegible] నిచ్చి [illegible]చెను.

పిమ్మట నాసిద్ధుడు ఓ రాజర్షీ నీకు నమస్కారమని శిఖిధ్వజునకు నమస్కరించి యా శిఖిధ్వజునితో [illegible] పుష్పహారము [illegible] కాలము ప్రవేశించి సుఖంబుగా గూర్చున్న

యనంతరంబున శిఖిధ్వజుండిట్లనియె. ఓ దేవపుత్త్రీ! మహాభాగ! ఎప్పటినుండి రాఘవము ఇప్పుడుమీదర్శనలాభము నెందువల్ల బొందితినో యందువల్ల నీదినమే సుదినమని దలంచెదనని పల్కి యర్ఘ్యపాద్యంబులు పుష్పమాలికలు పుష్పాంజలులు మొదలయినపూజను ఆ దేవతాసంతుష్టికొఱకు యథాక్రమంబుగా సమర్పింపఁగా పిమ్మట నాచూడాలయంతసెలవి ఓ యోగీ! నీయోగ్యతచేత సుసంతుష్టుఁడనగు యీ యాత్మవినయసంపదచేతను నిశ్చయంబుగా నీకీర్తియత్యంతము చిరజీవికాగలదనితలంచెదనని పల్కి మరల నిట్లనియె.

ఓ సాధువర్యా! దూరముగావిడువఁబడిన ఖేదకల్పనగల్గునట్లుగా శాంతమైన మనస్సుచేతాశౌఖ్యములయ్యె విస్తారమైన తపస్సుజేయుచున్నావుగదా? విస్తారమైన రాజ్యమును వదిలిపెట్టి యీవనమునందుండుట యేదిగలదో యది శాంతమైన యసిధారావ్రతముతో సమమైయున్నదిగదా? ఆసిధారావ్రతమనఁగా చిన్నవయస్సు గలవాఁడు చిన్నవయస్సుగల స్త్రీతోఁగూడ కలసియున్నప్పటికి సంతస్సునమ పరస్పరము సంగమేచ్ఛ లేకుండ విడువఁబడిన భార్యాభర్తలుగలవారువలె సంచరించుట యసిధారావ్రతమనఁబడుచున్నది.

విస్తారమైనరాజ్యలక్ష్మియున్నప్పటికి యీ రాజ్యభోగంబులననుభవించుటకు సామర్థ్యమున్నప్పటికి యాభోగేచ్ఛలేకుండ నిజముగానున్నావుగదాయని తాత్పర్యము. అనియిట్లు చూడాలపలుకఁగా శిఖిధ్వజుండిట్లనియె.

ఓ మహాత్మా! దేవతలకు చిహ్నమైనట్టియు, లోకాతీతమైన తేజస్సుచేతనే నీవు దేవతలక్షవని తెలియబడుచున్నావు. కావున భగవంతుఁడవైన నీవు మనోనిశ్చయంబు జెలుంగుదువు కావున సంశయింపవలదు. ఓ యింద్రనిభాస్య! నీవెవరవో ఎవరిపుత్త్రుఁడవో నాయందైన యనుగ్రహంబుచే నిచ్చటికేల వేంచేసితివో సంశయంబు ఖేదింపుమని యాచూడాలను శిఖిధ్వజుండడుగఁగా నామె యిట్లనియె.

ఓ రాజవర్యా! యిట్లువినయపూర్వకంబుగా నడుగుచున్న వానికెవఁడు దాచుచున్నాఁడు కావున నావృత్తాంతంబంతయు సాకల్యంబుగాఁ జెప్పెద నాకర్ణింపుము. ఈజగంబునందు శాంతికరణముగల నారదుండనే మునినాయకుండు గలఁడు కాంచనే బున్యాలక్ష్మీముఖమందున్న కస్తూరితిలకమువంటి దేవమహాత్ముడైన యానారదుండొకకాలంబున దివ్యమైన మేరుగిరి గుహయందు చిరకాలము ధ్యానాయత్తచిత్తుఁడైయుండెను. పిమ్మట బహిర్ముఖుఁడగుచు కనువిచ్చి చూచుచుండఁగా నాగిరివరముయొక్క హైమతటప్రాంతమందు ప్రవహించుచున్న గంగాతరంగంబులుగలవియద్గంగాతీరంబున కంకణధ్వనులతోఁ గూడినట్టియు, విలాసార్థకాముగానున్న స్త్రీలధ్వని వినఁబడెను.

కుంభవృత్తాంతము.

శిఖిధ్వజుఁడు నామునియిదియేమియనిచూచెపదములతోఁ గూడి విలాసముగా చూచుచుండెఁ గావప్పరోగ్గణము చూచెఁబడెను. వస్త్రవిసర్జనము చేసి యాంగంగలో జలక్రీడసల్పుచున్నట్టియు, విశ్వరూపమువలె నంతట చూడఁబడుచున్న సకలావయవంబులుగల్గినట్టియు, వర్ణింపఁబడతెనున్న కరస్పరశక్తిసంబులయందు ప్రతిఫలించుచున్న సర్వాంగంబులు గల్గినట్టియు, అతిమనోహరమైన రంభ తిలోత్తమ మేనక మొదలయిన యాస్త్రీసంఘంబును జూడఁగనే యామునీంద్రుని మనస్సువివేకాంశంబునువాసి యానంద సాంద్రంబై స్ఫురించుచుండెను.

చిత్తమట్లానంద సాంద్రంబగుటచేఁ బ్రాణవాయువు క్షోభమునొందినందువలన సంతుష్టాంతరంగుండైన యామునిపుంగవుని మనంబు స్ఖలితంబాయెను. అనిచూడాలపలుకఁగా శిఖిధ్వజుఁ డాశ్చర్యంబునొంది యిట్లనియె. ఓ దేవపుత్రా! ఆనారదముని బహుజ్ఞానియైనప్పటికిని, జీవన్ముక్తుఁడైనప్పటికిని, నట్టికామవశంబునెట్లు పొందెను? యానతీయవలయునని వేఁడఁగా చూడాలయిట్లనియె. ఓ భూవల్లభ! జగంబనే మాలిన్యము లేనట్టియు, నిత్యమైనయాత్మస్వరూపమునిమిషమాత్రమైనను మఱవఁబడినట్టాయెనా యాజగత్ప్రపంచమయిన యుల్లాసము వర్షాకాలంబునందు మేఘబాలమువలెఁ బ్రత్యక్షమగుచున్నది.

చిన్మాత్రమనఁగా జ్ఞానమాత్రస్వభావముగల స్వరూపమునిరంతరముతానుగా ననుసంధానముచేయుటవలన నిమిషమాత్రమయినను మఱవఁబడనిదగుచుండఁగా నీదృశ్యరూపమయిన ప్రపంచముస్ఫురించదు. జీవునికిసుఖదుఃఖ లేశంబులయొక్క స్ఫురణమెదిగలదో అదియే బంధమనియు, నట్టిసుఖదుఃఖస్ఫురణము లేకపోవుటయే మోక్షమనియు నిట్లు రెండువిధంబులుగా బంధమోక్షములనిమ్ముదాయని ఎఱుంగుము.

స్వాత్మజ్ఞానమయాత్మకంబనఁగా జ్ఞానముచేసకలము తెలియఁబడుచున్నదో అట్టి స్వరూపజ్ఞానముకన్న యభిన్నమయినట్టియు, నిర్మలంబైనట్టియు, బోధ్యబోధయనఁగా తెలియఁదగినఅర్థమునుదెలిసికొనుట స్వరూపంబుకన్న పరబ్రహ్మంబు వేఱుగాదన్న యనుభవజ్ఞానంబందునే సుఖదుఃఖాదికములేదని తెలియఁబడినట్లాయెనా యట్టి జ్ఞానిజీవన్ముక్తుఁడనఁబడును బోలుచున్నాఁడు.

ఈజగంబంతయు, చిదాకాశస్వరూపమైన బ్రహ్మంబేగాని యన్యంబుగాదను ఘనమయిన నిశ్చయము స్థిరినిబొందినట్లాయెనా జీవభావముతైల రహితదీపమువలె తనంతనే శాంతించుచున్నది. బ్రహ్మభావంబు నొందుచున్నదనుట ఈజగంబంతయు నాత్మస్వరూపమంను స్వభావవశంబునబుట్టినవాసనచే స్థితినిబొంది ధర్మాధర్మరూపమయిన కర్మముయొక్కవశమంబున్నది. కావునసంతతకరణమునందు వాసనలనుబరిమింపఁ జేసిధర్మాధర్మరూపమయిన కర్మంబులచే నెప్పుడుగ్రహింపఁబడకుండునున్నాఁడో అప్పుడుకర్మబంధాభావంబునవలన జన్మపునర్జన్మంబుఁ గాండను, ఇదేమాసిద్ధాంతంబని చూడాలపల్కఁగా శిఖిధ్వజుండిట్లనియె.

వచనకావ్యము.

ఓ దేవపుత్త్రా! నీవిట్లు గూఢంబుగాను ప్రౌఢంబుగాను రూఢమయిన యనుభవంబు గల్గిన ట్లుగాను గాంభీర్యంబుగాను విస్తారమయిన యర్థము గల్గినట్లుగాను పరమార్థయుక్తంబుగాను పల్కుచున్నావు. ఇట్టి నీ వాక్యవైభవమును వినఁగా నిప్పుడమృతపానము చేసినట్లుగనే యంతఃకరణమునందు చల్లదనమును బొందితిని. కావున నట్టి శీతలతను బొందించేనీయుత్కృష్టక్రమము యథావత్తు నాకుఁ బోకానతీయవలయును. అనంతరమున జ్ఞానగర్భంబగు నీ వాక్యసందర్భంబును ప్రయత్నంబుచేయుచున్నాను.

పద్మజపుత్త్రుఁడు నార్యుఁడునైన యామునివర్యునిచే సాహిత్యమెచ్చటనుంచఁ బడినదో యథాస్థితిగాఁ దెల్పవలయునని శిష్యుఁడు పలుకఁగా మునిచూడాలయిట్లనియె. ఓ రాజోత్తమా! ఆమునిసత్తముఁడు స్థలితమయిన యనంతరంబున తనచిత్తమునందు మత్తగజంబును విశేషంబగుదైన బంధన స్తంభంబున బుద్ధిబుద్ధిచేనైన దృఢతరజ్జువుచే ధైర్యంబుగా గట్టివేసితన వీర్యంబును పార్శ్వసమయిన స్ఫటికమయకుంభంబు నందుంచబడిన ఘనసంకల్పమువల్ల గల్గినశరీరంబుచే నాకుంభము పూరింపఁబడియె. ఆమ్మట్టి సాహిత్యము మానసమాత్రమున వృద్ధిఁబొందిపూర్ణమయిన సర్వావయవంబులు గల్గి రాజిల్లిన బాల్యచంద్రుఁడుంబోలె నాకుంభగర్భమునుండి యొకయప్సరకన్య యావిర్భవించెను.

ఆమ్మట్టి నాయుర్భవునకు సకలసంస్కారంబులు గావించి కుంభములో నున్న కన్యను మఱియొక కుంభములోఁ బోసినట్లుగా సకలవిద్యార్థసరంబులు నాసంగి బ్రహ్మపుత్త్రుఁడైన యాయాత్మపుత్త్రిని పునస్స్మరించుకొని బ్రహ్మసన్నిధికేగఁగా భగవంతుండయిన బ్రహ్మయు నాపౌత్త్రిని పూర్ణంబుగా జ్ఞానపూర్ణనిగావించెను. నేనామునిసుతుండను కుంభంబు వలన నుద్భవించుటచే నగస్త్యుఁడనుంబడుదు. నాల్గువేదంబులు మహావిలాసములుగల నాస్తిక్యములు, సరస్వతి బ్రాహ్మి, గాయత్రి సావిత్రి, సకలజగంబులయందును యథేచ్ఛముగా సంచరించెదను. అనియిట్లు కుంభరూపమును ధరించిన యాచూడాల కల్యాణిగా శిఖిధ్వజునకు దెల్పెను.

ఓ సాధువర్యా! యమృతమొల్కుచున్న పల్కులుగల నీతోనిప్పుడు కలిసియున్నందున ధన్యములైన కన్యలలో శ్రేష్ఠుఁడనైతిని. సాధుసజ్జనసమాగమము నామనస్సును చల్లదనము నొందించి సత్రిరాజ్యలాభాది సకలభావంబులున్నట్టి శీతలతనొందింపఁజాలదు. అనిరాజవల్కఁగా కుంభ రూపిణియగు రాజమహిషి యిట్లనియె. నావృత్తాంతంబునెల్ల నీకంతయు యథాస్థితిగాఁ జెప్పఁబడినది గదా. ఇంక నీప్రసంగమిట్లుండనిమ్ము నీవెవ్వఁడవో యీపర్వతప్రాంతమందేమి సేయుచుంటివో నీవృత్తాంతంబంతయుఁ దెల్పుమనఁగా శిఖిధ్వజుండిట్లనియె.

నీవు దేవపుత్త్రివు కావున సర్వంబును గుర్తెఱుంగుదువు అట్లయినను నావృత్తాంతమును జెప్పెద నాకర్ణింపుము. శిఖిధ్వజుండను రాజను సంసారభయహేతువు వలన రాజ్యభారమువదలి యీవనాంతరంబున నివసించియున్నాను. సంసారమునందు మరల జన్మము సంభవించునన్న భీతివలన మిక్కిలి భయపడుచు నిష్ఫలమైన యాక్రియాకలాపమును సంపాదించుకొని యున్నప్పటికి దుఃఖమువల్ల మరల దుఃఖసముదాయమునే పొందుచున్నందున సమ్యక్సుఖము లేకుండుచున్నానని శిఖిధ్వజుండు స్పష్టముగా కుంభునకిట్లనియెను.

ఓ క్షితిపాలతిలకా! గురూపదేశంబువలన ప్రాప్తమయిన జ్ఞానము మిక్కిలి శ్రేయస్కరంబగుచున్నది. కానితపస్స్వాధ్యాయాది రూపమైన క్రియాకలాపము కాక్షేపార్హమయిన విశ్రాంతి చేయుచున్నది.

ఓ రాజోత్తమా! యాత్మకే తెలుగాని వారలకు కర్మక్షేపకమగ్గతియగుచున్నది. కర్మంబు లశేషమయిన సంకల్పంబులకాశ్రయంబులగుట వలన నట్టిసంకల్పంబులుగల యజ్ఞానికే ఫలంబు లపేక్షంబగుచున్నవిగాని యట్టిఫలంబులయందపేక్షలేని జ్ఞానికెంతమాత్రముపచరింపవు. అనగా జ్ఞానికి చేయుచున్నయుకేనందున నీకర్మంబులన్ను సఫలంబులు గావని తాత్పర్యము.

పూర్వపు ఋతువునంతైన ఫలపుష్పాదికము బానియనంతరమందున్న మాఘిరయో ఋతువు నాదెట్లు నశించుచున్నదో యట్లుగానే సకలమయిన యిచ్ఛలును నశించనతత్త్వజ్ఞానము కర్మఫలమును నూడ్చి నశించుచున్నది. కర్మఫలంబులకు నిచ్ఛయే కారణంబగుట వలననని తాత్పర్యము. శరల త్యాగంబు గావించినట్లుగా స్వభావంబుచేత నే ఫలించకుండక కుసుమమాత్రమే యంతంబుగాగలవగుచున్నదో అట్లుగానే యేవిధమయిన యిచ్ఛయు లేకుండ జేసిన కర్మము శుభాశుభంబులను ఫలింపదు. అనగా కర్మఫలము వాసనయే హేతువుగాఁగలదగుట వలననని తాత్పర్యము.

ఈసకలము బ్రహ్మంబెయన్న భావనచే నానావిధమాహాత్మ్యము నశించుచున్నదో అట్టిజ్ఞానికి హరిజ్ఞానికి మరుభూమియందు జలబుద్ధియునయుంచనట్లుగా వాసనయుదయించదు. అట్టివాసనా మాత్రసంత్యాగంబువలన జరామరణవర్జితంబును పునర్జన్మరహితంబునగుపదంబు జీవునకు గలుగఁగలదు. వాసనతోఁగూడిన మనంబే యజ్ఞానంబు, వాసనారహితమైన మనంబే జ్ఞానంబును గావున నట్టిజ్ఞానంబుచే జ్ఞేయండగు పరతత్త్వంబును తానుగాఁబొందిన జీవుండు మరల జన్మంబునొందఁడు. కావున జ్ఞానంబె శ్రేయంబని మహాత్ములగు బ్రహ్మర్షులు గూడ పలికిరి.

కావున రాజర్షిసత్తమ! నీవెంతకష్టానిత్యయున్నావు, నేనెవ్వఁడను, ఈజగంబెటుగల్గినది, ఎట్లునశించుచున్నది, అదెడి విచారంబు నొందువల్లనశించవు, అజ్ఞానిత్తకే సంసారకరుండవు, బంధమెట్లుగల్గినది, మోక్షమెట్లుసిద్ధించుచున్నది అనెడి ప్రశ్నములు సల్పుచు నీసంసారసాగరంబున కాదియునంతంబును బ్రహ్మంబె గావున నట్టిబ్రహ్మవేత్తల యొక్క పాదంబుల నొందుటు సేవించవు, దేనిచే మోక్షంబుసిద్ధించుచున్నదో అట్టియుత్తముల సాధువులును సముచితములుగువారల నడుగుటచేతను, సేవించుటచేతను, సహవాసముచేతను, లభించుచున్నది. అట్టి దేవరూపమును దాల్చినట్టి తన కాంతియైన యూనుహాలదేవులు బోధించుటవినవారైరి యూకిధర్మవాదులకన్నిట్లచే వ్యాప్తమైన ముఖముగేలవాడగుచు నట్లురిరి.

ఓ దేవసుత! చిరకాలంబునకు విచేబోధింపఁబడితిని. అహాహా! ఎంతయాశ్చర్యము. మాహాత్మ్యము పలికి నామ్యులసాంగత్యమువదలిపెట్టి యూవనంబునందు నివసించితిని. ఎందువల్ల నీపృదేవపరంబునుండి నన్నుబోధించుచుంటివో అందువల్లనాపాపమంతయు నిప్పుడు తొలఁగినదని తలంచెదను. నీవేనాగురుండవు, నీవేనాతండ్రివి, మిత్రుండవు, క్షేమసంరక్షకుండవు, భ...

నీపాదంబులకు నమస్కరించుచున్నాను, నాయందనుగ్రహముంచుము, ఏదిసర్వోత్కృష్టంబనిసిద్ధిని బలంబెట్టవో యేది తెలియఁబడినదగుచుండఁగా జంతువు దుఃఖించదో దేనిచేనత్యంతసుఖంబు నొందెదవో దానిని శీఘ్రంబుగా నాకుపదేశించుమని శిఖిధ్వజుఁడు వేఁడఁగా కుంభుం డిట్లనియె.

ఓ రాజర్షీ! తప్పకుండ నీచే గ్రహింపఁదగిన వాక్యముగలవాఁడ నైతినట్లాయెనా యావాక్యమును జెప్పుచున్నాను. కానియట్లు కాకున్న ననేకప్రకారంబులుగాఁ జెప్పినప్పటికి నావాక్యము విఫలంబగుచున్నది. అనాదరణచే విలాసముగా నడుగఁబడినట్టియు ప్రమాణబుద్ధిచే గ్రహింపఁబడని వాక్యములుగలవక్తచే బల్కఁబడిన వాక్యంబులు గాఢతమస్సునందు నేత్రేంద్రియవృత్తులవలె విఫలంబులగుచున్నవి. అనికుంభుఁడు పల్కఁగా శిఖిధ్వజుండిట్లనియె.

ఓ దేవపుత్ర! నీవేవాక్యము పల్కుచున్నావో యదిశ్రుతిచే విధింపఁబడినవాక్యంబువలె విచారించకుండనే నాచేఁజేయఁబడుచున్నది. ఇది నాచేసత్యంబుగా నే పల్కఁబడినదని రాజు పల్కఁగా మరలకుంభుండిట్లనియె. బాలుఁడు పితృవాక్యమును హేతువు చెప్పనక్కరలేకుండనే యెట్లు గ్రహించుచున్నాఁడో అట్లుగానే నీవును నావాక్యంబును గ్రహింపవలయును. అనఁగా నేనేయుసందర్భముగాఁ జెప్పినప్పటికి ప్రమాణబుద్ధిచే గ్రహింపఁవలయునని తాత్పర్యము. ముందుగానన్యోక్తియైన యొకవృత్తాంతమును జెప్పెద నాకర్ణింపుము. పిమ్మట ప్రకృతమైన వాక్యమును జెప్పుచున్నాను అన్య[illegible].

చింతామణ్యుపాఖ్యానము.

సకలసద్గుణములకు స్థానమైనట్టియును, శ్రీమంతుండైనట్టియు సకలశాస్త్రార్థవిశారదుఁడైనట్టియు, తత్త్వముమాత్రమెఱుఁగనట్టి యొకపురుషుండుగలఁడు. అతండధికయత్నంబుచే సాధింపందగిన చింతామణిని సాగరము నందుకు బహుభాగ్యసమృద్ధంబును శోధింపఁజేయుటకువలె యత్నంబు చేయఁదొడఁగెను. ఇటువంటి యత్నంబుచే నప్పుడుచిరకాలము యత్నించుచుండఁగా చింతామణి సిద్ధించెను. అతిప్రియమైనదియు యత్నంబుచే నేదిసిద్ధింపదు? అన్నియు సిద్ధించుచున్నవని తాత్పర్యము.

ఆపురుషుఁడు మేరుగిరియొక్క పూర్వశిఖరమునందున్న వాఁడై యుదయించుచున్న చంద్రుని వలెనున్నట్టియు, తనయెదుట ప్రాప్తమైనహస్తమునకుఁ బొందఁదగియున్న చింతామణిని దిక్కులను దీప్తిగలదైన మణిని చూచినను నారథప్రకాశముగా హస్తప్రాప్తమైన రాజ్యమువలెనా మణిరాజమందు ఇదిగో చింతామణియన్న నిశ్చయంబును బొందఁడాయెను. ప్రాప్తమైనదాని నుపేక్షించుటచే విస్తారమైన మనఃఖిన్నత్వములచే వ్యాప్తమైనట్టియు, కించిల్లి యాశ్చర్యయుక్తమైన మనస్సుగలవాఁడై యితఁడిట్లు చింతించెను.

ఈ నాయెదుట గనుపించుచున్నది మణి కాదు. ఇదెప్పుడు మణియైనప్పటికి చింతామణి కాదు. సందేహముగానున్నయెడల నేనిట్టిదానిఁ బడయుచున్నప్పటికి దీనిని స్వీకరించను. ఒకప్పుడు స్వీకరించినప్పటికి పుణ్యసాధనంబులైన కల్పాదిశాస్త్రంబులచే జీవితాంతమువఱకు చేయఁబడిన యత్నవిశేషంబుచే సాధింపఁదగినదని చెప్పఁబడుచుండఁగా నింతసూక్ష్మకాలంబులో నామ కిట్లు ప్రాప్తమగుచున్నది. దీనుఁడనైననేను వంచింపఁబడిన దృష్టిచేఁ జక్రాకారంబుగా గ్రహింపఁబడుచున్న యలాతచక్రమనఁగా కొరకంచుయొక్క జ్వాలామాలికతో సమానమైన మణికాంతిని భ్రమచే ద్విచంద్రాదికములవలె జూచుచున్నానుకాని యెంతయో విస్తారమైన సంపదల నొసంగెడి మణిం దీనుఁడనిప్పుడే పొందెదనా. అట్టిగొప్పభాగ్యము నాకెట్లు సంభవించుచున్నది. స్వల్పకాలంబులో స్వేచ్ఛగా నభీష్టసంపదలెవరికి ప్రాప్తమగుచున్నవో అట్టిమహాభాగ్యవంతులైన మహాత్ములు కొందఱుందురు. సాధువులచే శోకింపఁదగిన స్వల్పుఁడనుగదా అట్టిసద్భాగ్యహీనుఁడను కాస్పదమైననన్ను అట్టిసిద్ధులెట్లు పొందుచున్నవి.

అనియిట్లు సంకల్పవికల్పములచే చిరకాలము విమర్శించుచున్నవాఁడై యతఁడు మూఢత్వంబుచే మోహితుఁడై యాచింతామణిని గ్రహించుటయందు యత్నించకుండనుండఁగా నంతలో నామణి రాశిక్రమము అంతరితమై మీదికెగసిపోయెను. కావున నీలోకమంద్ర వింటిననా నీవలన చిన్నంబు లైనబాణంబులు ఆనాటివలెసిద్ధులును అనాదరణముచేసిన మనుజుని విడిచిపెట్టుచున్నవి. పిమ్మట నాపురుషుండు తిరిగి చింతామణికొఱకే యత్నించెను. ఇష్టార్థంబులనొందుటయందుద్యోగముగలవారు అందుల ప్రయత్నంబులయందు విరక్తినొందరుగదా.

పిమ్మట సతనివంచించుకొఱకు హాస్యము చేయుచున్న సిద్ధులు కొందరు వీనిలచేతనిపించకుండ పూర్వకాగమంచఁబడినట్టియు, స్ఫురద్వాదిక ముగ్గినట్టియు, నఖండితమైన కాచఖండంబును అపురమందుంచిరి. పిమ్మటనామూఢుండు కాచమణియందు మోహముగలవాఁడై అజ్ఞుఁడు వస్తుని వృత్తికను ముపత్తమని గ్రహించినట్లుగా నిదే చింతామణియన్న నిశ్చయమునొందినవాఁడాయెను.

కో. పిమ్మట నాకాచమణిని గ్రహించి సర్వసంపదలనిచ్చు చింతామణియొసంగుచున్నదిగదా. ఈ ధనాదులచే నేమికార్యమని మునపటిసంపదలను గూడవిడిచిపెట్టి ఈ దేశము బహుకష్టమైనదనియు, సుఖరహితమైనదనియు, పాపాత్ములచే నావరింపఁబడినదనియు, కావున నీదేశము నువిడిచిపెట్టి దూరముగాఁ బోయి యచ్చటియత్యంతసుఖముగా శాశ్వతముగానుండవలయునని నిశ్చయించి యామణినిఁబట్టి నానావ్యర్థకార్యంబులకుఁబోయి యచ్చట నకాచమణివలన నష్టమైన యాపదనొందెను.

—.

గజోపాఖ్యానము.

ఓ మహారాజా! యిదియట్లుండనిమ్ము. బహురత్నమయమైనట్టియు, [illegible] మిక్కిలి శోభాయమానమైనట్టియు, సింహాసనారూఢమైన [illegible] వృత్తాంతమును జెప్పెదనాకర్ణింపుము. గజయూథములకధిపతియైన యొక మహాగజము గలదు. గజేంద్రమను నదు [illegible] గలదు. [illegible] సంకెళ్ళచే దృఢముగా బంధింపబడెను. అట్టి క్రూరమైన శృంఖలములవలన బంధింపబడుటచే మిక్కిలి పీడింపబడినదై [illegible] యాతనల [illegible] తాప్రయత్నము [illegible] తిరుగ [illegible] యోగజేంద్రము యొక్క శిరస్సు [illegible] ధూళలంబునబడెను.

అట్లు [illegible] యోగజము [illegible]. [illegible] సాధుజంతువులు [illegible] యాతనల [illegible] [illegible] గజము [illegible] కొన్ని దినంబులకా గజేంద్రము [illegible] సంచరించుచు [illegible] పర్వతము వలె [illegible].

[illegible] దృఢంబుగా బంధింపగా [illegible] బహుకష్టముతో నిస్పటికి [illegible]. ఓ రాజేంద్ర, యోగజేంద్రము [illegible] యోగ [illegible] పొందకపోవునుగదా? కాబట్టి [illegible] వర్తమానమైన క్రియాక్రమంబుల [illegible] చేసిరపాయంబుగా [illegible] వింధ్యగజమువలె దుఃఖమనొందుచున్నాడు.

ఇట్లు [illegible] ఓ దేవపుత్రా! [illegible] వింధ్యగజబంధంబువలనను సూచన చేయబడిన [illegible] తిరుగ [illegible] [illegible].

ఓ [illegible]! [illegible] శాస్త్రజ్ఞానము [illegible], తత్త్వజ్ఞానంబునందు [illegible] రత్నంబును [illegible] రత్నము యొక్క తత్త్వనిశ్చయంబనగా [illegible] నిశ్చయములేనందున రత్నసాధకుండని [illegible] చెప్పబడిన పురుషుండేవ్వఁడు. ఎందువలనననంటె శాస్త్రార్థ తత్త్వజ్ఞుఁడవైనప్పటికి నీహృదయమందు తత్త్వనిష్ఠ లేనందున [illegible] యెఱుంగుము. అట్లైతే [illegible] వినుము.